అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 26-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 145 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar www.navatelangana.com 12 పేజీలు వెల : 6.50





కేంద్రం దిగిరాకపోతే..

నాలుగు రాష్ట్రాల్లోనూ కర్నాటక గతే..

మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ | కొనసాగిన రెజ్లర్ల ఆందోళన

వివరాలు 5లో



న్యాయస్థానాల తీర్పులు అమలుకావట్లేదు..

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆవేదన

- ఈ విషయంలో కేంద్రం, కోర్టులు చొరవ తీసుకోవాలి
- జార్ఖండ్ హైకోర్టు కొత్త భవనం ప్రారంభం

రాంచీ: న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు కొన్ని సందర్భాల్లో అమలు కాకపోవడంపై భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ముర్ము.. 165 ఎకరాల్లో నిర్మించిన జార్ఖండ్ కొత్త హైకోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."అనుకూలంగా తీర్పు వచ్చినా కొన్ని సందర్భాల్లో ఆ సంతోషం ప్రజల్లో ఎక్కువ సేపు ఉండటం లేదు. ఇందుకు కారణం కోర్టు ఉత్తర్వులు అమలు కాకపోవడమేనని చెప్పారు. ఇక్కడ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి మేఘ్వాల్, సీనియర్ జడ్జీలు ఉన్నారు. వారందరికీ నా విన్నపం ఒకటే.. నిజమైన అర్థంలో న్యాయం ...5లో



పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం

కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం ముర్ము చేతులు మీదుగా జరగాలి

- తగిన ఆదేశాలు ఇవ్వండి : సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవంపై ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో తాజాగా ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. మే 28న పార్లమెంట్ కొత్త భవన ప్రారంభం రాష్ట్రపతి చేతుల మీదుగా జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. గురువారం సుప్రీంకోర్టులో న్యాయవాది సిఆర్ జయ సుకిన్ పిటిషన్ దాఖలు చేశారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని మే 18న లోక్‌సభ సెక్రెటరీ జనరల్ విడుదల చేశారని, రాష్ట్రపతిని ...5లో

తెలంగాణ ఘనకీర్తి చాటిచెబుదాం..

దశాబ్ది ఉత్సవాలకు రూ.105 కోట్లు..

- కలెక్టర్ల సమావేశంలో సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.105 కోట్లను కేటాయించింది. సంబంధిత నిధులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆర్థికశాఖను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం అధ్యక్షతన కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్‌తోపాటు మంత్రులు, ఉన్నతాధికారులు, 33 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల కార్యాచరణ, ఏర్పాట్లపై ఈ సందర్భంగా కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

పోరాటాలు, త్యాగాలతో, ప్రజాస్వామ్య పంథాలో సాధించుకున్న స్వరాష్ట్రంలో పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన కలెక్టర్లకు సూచించారు. హరితహారం సాధించిన విజయాలను వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరి నాట్లను ఇప్పుడు అనుసరిస్తున్న ధోరణిలో కాకుండా ముందస్తుగా సకాలంలో వేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ గురించి ప్రకటన చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న పరిస్థితులను, ఇప్పటి గుణాత్మక అభివృద్ధితో పోల్చి ఆయన వివరించారు. మూడు వారాల పాటు నిర్వహించే ...5లో

ఏకమవుతున్న విపక్షం

- దిగజారుతున్న బీజేపీ గ్రాఫ్
- మత ఉన్మాద చర్యల్ని వ్యతిరేకిస్తున్న ప్రజలు

మోడీ నిర్ణయాలను నిరసిస్తూ ఐక్యతా రాగం



ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా దేశంలోని ప్రతిపక్షాలు ఏకం అవుతున్నాయి. కర్నాటక ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం తర్వాత విపక్షాల ఐక్యత మరింత దృఢంగా మారుతున్నది. దీనికి నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవ కార్యక్రమం వివాదాస్పదమై, విపక్షాలను మరోసారి ఏకతాటిపైకి తెస్తున్నది. ప్రజల్లోనూ క్రమేణా 'మార్పు' కనిపిస్తున్నది. బీజేపీ మత ఉన్మాద చర్యల్ని ప్రజలు తిరస్కరిస్తున్నారు. విపక్షాల ఐక్యత 2024 వరకు ఇలాగే కొనసాగితే దేశంలో బీజేపీ పాలనకు చరమగీతం తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి బీజేపీ ప్రజల నాడిని పక్కతోవ పట్టించే దుందుడుకు చర్యలకు పాల్పడబోదనే భరోసా ఏమీ లేదనీ, అలాంటి చర్యల పట్ల విపక్షాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని విశ్లేషిస్తున్నారు.



ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలను నిరసిస్తూ ప్రతిపక్షాలు ఏకతాటి పైకి రావడం ఇది మొదటిసారి కాదు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ఇలాంటి సందర్భాలు అనేకం వచ్చాయి. అయితే కొన్ని సందర్భాలలో మాత్రమే ఇలా అత్యధిక పార్టీలు ఏకమై సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశాయి.

న్యూఢిల్లీ : ఈ నెల 28న జరిగే పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కాకూడదని దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు నిర్ణయిం చాయి. కాంగ్రెస్, వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆప్ సహా పలు పార్టీలు ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సంవత్సరం తర్వాత తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చింది. భూసేకరణ సవరణ బిల్లును నిరసిస్తూ ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యాయి. పారి శ్రామిక అవసరాల కోసం వ్యవసాయ భూముల సేకరణకు కంపెనీలను అనుమతించే ప్రక్రియను సరళతరం చేయడానికి ఈ బిల్లును ఉద్దేశించారు. దీనిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలో 14 పార్టీల ప్రతినిధులు 2015 మార్చిలో పార్లమెంట్ నుండి రాష్ట్రపతి భవనానికి ర్యాలీగా వెళ్లారు. అయితే చివరికి ఈ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు పలు సందర్భాలలో ఒకే వేదికను పంచుకొన్నప్పటికీ వాటి మధ్య ఐక్యత కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత 2020 డిసెంబర్‌లో పార్లమెంట్ నూతన భవనానికి ప్రధాని శంకుస్థాపన చేసినప్పుడు ఆ కార్యక్రమాన్ని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే సహా పలు ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించాయి. అయితే అప్పుడు సంయుక్త ప్రకటన ఏదీ విడుదల చేయలేదు.

2020లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రతిపక్షాలు తమ మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టి రైతుల ఆందోళనపై గళం విప్పాయి. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవ సాయ చట్టాలకు వ్యతిరేకంగా ఐక్యతా రాగం ...6లో

ఎంసెట్‌లో అమ్మాయిలదే ఆధిక్యం



ఎంసెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత

ర్యాంకర్లలో అబ్బాయిలు టాప్

- ఆంధ్ర విద్యార్థుల హవా
- ఇంజినీరింగ్‌లో అనిరుధ్, అగ్రికల్చర్‌లో జశ్వంత్ ప్రథమం
- ఇంజినీరింగ్‌లో 80 శాతం,అగ్రికల్చర్‌లో 86 శాతం అర్హత
- 2,3 రోజుల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల షెడ్యూల్

వివరాలు 8లో

పవార్‌తో కేజ్రీవాల్



కేంద్రం 'ఢిల్లీ ఆర్డినెన్స్'పై చర్చ

- ఆర్డినెన్సును వ్యతిరేకిస్తూ మద్దతు తెలిపిన ఎన్సీపీ

ముంబయి : ఢిల్లీలో సర్వీసులను (అధికారుల పోస్టింగులు, బదిలీలు) తన నియంత్రణలో ఉంచుకునే విధంగా మోడీ సర్కారు తీసుకొచ్చిన వివాదాస్పద ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఆప్ కన్వీనర్, ఢిల్లీ ...5లో



(ఫైల్)

ఎంసెట్‌లో ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

ఓయూలో ఘటన

నవతెలంగాణ-ఓయూ

ఎంసెట్‌లో అర్హత సాధించలేదని పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన హైదరాబాద్ ఓయూలో గురువారం జరిగింది. సీఐ జుట్టు భాస్కర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ న్యూనల్లకుంటకు చెందిన శ్రీకృష్ణ చైతన్య(18) డీడీ కాలనీలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపీసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ఎంసెట్ ఫలితాల్లో అతను అర్హత సాధించకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. సైకిల్ తీసుకుని ఓయూ క్యాంపస్‌కు ...5లో

ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేస్తే ఊరుకోం..

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయం..

- పేదోళ్ల హక్కుకు ఎసరు పెడుతూ అమృతోత్సవాలా?
- నిర్వీర్యం చేసేందుకే నిధుల కోత..
- ఉపాధి హామీతో ఆత్మగౌరవం పెరిగింది
- దాన్ని దెబ్బతీస్తే ఉద్యమమే..
- జూన్ 5 న కలెక్టరేట్ల ముట్టడి : రాష్ట్ర సదస్సులో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. తక్షణం మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు ఆపాలి. లేదంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించటం ఖాయం' అని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న కష్టజీవుల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ అమృతోత్సవాలు ఎలా జరుపుతారని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలనీ, పట్టణ పేదలకు కూడా ఉపాధి హామీ పనిని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏఐఏడబ్ల్యూయూ, బీకేఎంయూ, డీబీఎఫ్, పీఎంసీ, డీబీఎస్‌యూ, టీవీవీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ...6లో

కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

బలిదానాలు చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు

- ఆ పార్టీకి పూర్వ వైభవం : హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్
- జడ్చర్లలో కాంగ్రెస్ బహిరంగ సభ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమైక్య భారతదేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని, బలిదానాలను చూసి తెలంగాణ ...5లో



మూడింట ఒక వంతుకే పట్టాలా..!

ఎన్ని ఎకరాలకు పోడు పట్టాలిస్తారనేదానిపై అయోమయం

- రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల ఎకరాల వరకు దరఖాస్తులు
- నాలుగు లక్షల ఎకరాలకు పైగా పట్టాలిస్తారని ప్రచారం
- శాటిలైట్ సర్వే ప్రామాణికంగా తీసుకోవడంపై అభ్యంతరాలు
- 11 లక్షల ఎకరాలకు పైగా పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్
- వచ్చేనెల 24 నుంచి పోడుపట్టాల పంపిణీ

'ఏండ్లుగా పోడుభూముల్లో పంటలేసుకుంటున్న రైతులకు పట్టాలిస్తం. వీటిని 2022 ఫిబ్రవరిలోనే అందిస్తం. సాగుదారులకు హక్కు కల్పిస్తం. ఇక నుంచి పోడుదారులకు ఫారెస్టు సిబ్బందికి తగువులుండవ్..' అంటూ సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించారు. ఏడాదికి పైగా ఆలస్యమైనా, ఈ ఏడాది జూన్ 24వ తేదీ నుంచి పోడుపట్టాల పంపిణీకి శ్రీకారం చుడతామని తాజాగా చేసిన ప్రకటన పోడుదారుల్లో సంతోషాన్ని నింపింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల వరకు దరఖాస్తులు రాగా వీటిలో ఎన్ని ఎకరాలకు పట్టాలిస్తారనే అంశంపై సందేహాలు నెలకొన్నాయి.



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పోడు పట్టాలపై ప్రభుత్వ నిర్ణయం సంతోషం కలిగించినా, అవి అందరికా..కొందరికా అన్న అయోమయం కొనసాగుతోంది.శాటిలైట్ సర్వే ఆధారంగా పోడుభూములను నిర్ధారించడంతో నాలుగు లక్షల ఎకరాల్లోపు భూములకు మాత్రమే పట్టాలు వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతుండటంతో గిరిజనుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. మొత్తం 15 రకాల ఆధారాలను ప్రామాణికంగా తీసుకోవాల్సి ఉన్నా అశాస్త్రీయమైన శాటిలైట్ సర్వే ఆధారంగా పట్టాలను నిర్ధారణ చేయడం సరికాదని గిరిజన సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. వేలల్లో, లక్షల్లో దరఖాస్తులు వస్తే పదివేల ఎకరాలకే పట్టాలు సిద్ధమైనట్టు సమాచారం. వివిధ జిల్లాల్లో అందిన దరఖాస్తులు, సిద్ధమైన పట్టాలను పరిశీలిస్తే ఇదే నిజమనిపిస్తోంది. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోంది.

దరఖాస్తులు, పట్టాలకు పొంతన లేదు..

వివిధ జిల్లాల్లో వచ్చిన దరఖాస్తులు, పంపిణీ చేయనున్న భూములకు పొంతనే లేదని గణాంకాలు ...5లో

సర్కారు బడుల్లో

ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి : విద్యామంత్రి సబితకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

విద్యార్థుల నమోదును పెంచాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యకు సంబంధించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి ఆయన గురువారం లేఖ రాశారు. పాఠశాలల పున:ప్రారంభం నుంచే ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరాన్ని సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. జూన్ రెండు నుంచి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడాలని సూచించారు. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా విద్యార్థుల నమోదు పెంపుదలకు ప్రత్యేకంగా తల్లిదండ్రులను కలిసి పిల్లలను చేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు సహకరించేలా పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ శాఖల నుంచి తగు సూచనలివ్వాలని తెలిపారు. సంబంధిత శాఖల మంత్రులు ప్రకటనలిస్తే మంచి దని వివరించారు. సర్దుబాటు చేసినా 2022-23 విద్యాసంవత్సరంలో 20 శాతానికిపైగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని పేర్కొన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోగా కొత్త నియామకాలు చేసే అవకాశం లేనందున ఐదు వేల మంది తాత్కాలిక ఉపాధ్యాయుల నియామ కానికి వచ్చే నెల 12లోగా అనుమతి తీసుకోవా లని కోరారు. అదనపు ఉపాధ్యాయుల సర్దుబాటు వచ్చేనెల 12లోగా చేయాలని సూచించారు.

పాఠశాలల ప్రారంభం తర్వాత ఏదైనా స్కూళ్లో విద్యార్థుల సంఖ్య పెరిగితే సర్దుబాటు ద్వారా వేరే బడికి పంపిన టీచర్‌ను తిరిగి పంపించాలని పేర్కొ న్నారు. అవసరమైన చోట తాత్కాలిక టీచర్‌ను నియమించాలని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కనుగుణం గా టీచర్లుండేలా ఏర్పాటు చేయాలని వివరించా రు. పాఠశాల నిర్వహణ గ్రాంటు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటే బడుల్లో సరిపోవడం లేదని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. పాఠశాల నిర్వహణ గ్రాంటు అదనంగా విడుదల చేయాలని కోరారు.

రూ.200 కోట్లతో పారిశుధ్యం సమస్య పరిష్కారం

పాఠశాలల్లో 90 శాతం ఆఫీసు సబార్డినేటు పోస్టుల్లేవని నర్సిరెడ్డి తెలిపారు. పాఠశాలల్లో పారిశుధ్యం గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ద్వారా చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని పేర్కొన్నారు. 15 శాతం బడుల్లోనే ప్రత్యేకంగా ఒక సర్వీసు పర్సన్ ఇచ్చారని వివరించారు. దీంతో పారిశుధ్యం, ఇతర పనులు, పాఠశాలలకు తాళం వేయటం, తీయటం వంటివి సజావుగా జరుగుతున్నాయని తెలిపారు. 85 శాతం బడుల్లో అరకొరగానే జరుగుతున్నాయని పేర్కొన్నారు. 50 శాతానికి పైగా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, టీచర్లు కొంత మొత్తం వేసుకుని సర్వీసు పర్సన్లను పెట్టుకున్నారని వివరించారు. దీనికోసం రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తే ఒక్కో సర్వీస్ పర్సన్‌కు నెలకు రూ.ఆరు వేల చొప్పున 26 వేల పాఠశాలల్లో పారిశుధ్యం, ఇతర పనుల సమస్య పరిష్కారమవుతుందని సూచించారు. మోడల్ స్కూళ్లలో తాత్కాలిక ఉపాధ్యాయులను జూన్ 12 నుంచే నియమించాలని కోరారు. కొన్ని బడుల్లో విద్యార్థుల నమోదు తగ్గిందని తెలిపారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ స్కూళ్లలో ఇంటర్ విద్యార్థుల నమోదు తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ ఇంచార్జీ బాధ్యతల నుంచి కేజీబీవీ ప్రత్యేక అధికారులను తప్పించాలని సూచించారు. కేజీబీవీల్లో ఉపాధ్యాయులపై పనిభారాన్ని తగ్గించేందుకు కేర్‌టేకర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ తరగతులు నిర్వహించే కేజీబీవీల్లో వంటకు, ఇతర పనుల కోసం అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు.

ర్యాంకుల దాహానికి విద్యార్థి బలి

- కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంసెట్ ఫలితాల వల్ల శ్రీచైతన్య డీడీ కాలనీ బ్రాంచ్‌లో చదువుతున్న ఓ విద్యార్థి ర్యాంకు తక్కువగా రావడంతో మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని చనిపోయారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అతని మరణానికి కార్పొరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని విమర్శించారు. తక్కువ ర్యాంకులు, మార్కులు రావడంతో ఆత్మన్యూనత భావం వల్ల జీవితం వృధా అనే భ్రమలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దు చేయకుంటే విద్యావ్యవస్థ మరింత సంక్షోభంలోకి వెళ్తుందని తెలిపారు. విద్యార్థులకు మార్కులు, ర్యాంకులే జీవితం కాదని, ఎవరు అధైర్య పడకుండా జీవితాన్ని మధ్యలో నష్టపోకుండా ఉండాలని కోరారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

ఇంజినీరింగ్ కాలేజీల డొనేషన్ల దోపిడీని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల డొనేషన్ల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని ఇంజనీరింగ్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంజినీరింగ్ కళాశాలలు డొనేషన్ల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో జేఎన్టీయూహెచ్, ఉస్మానియా పరిధిలోని ఇంజినీరింగ్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు రాకముందే రూ.10 లక్షల వరకు డొనేషన్ తీసుకుని యాజమాన్య కోటా సీట్లను అమ్ముకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు నిబంధనలు పాటించడం లేదని, విద్యా ప్రమాణాలు పాటించడం లేదని విమర్శించారు. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి, టీఏఎఫ్ఆర్సీ పర్యవేక్షణ లోపంతో ఆ కళాశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. డొనేషన్ల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్న ఆయా ప్రయివేట్ ఇంజినీరింగ్ కళాశాలలపై దాడులు చేస్తామని వారు హెచ్చరించారు.

నేడు పాలిసెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ రాతపరీక్ష ఫలితాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ విడుదల చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి డాక్టర్ సి శ్రీనాథ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 296 పరీక్షా కేంద్రాల్లో పాలిసెట్ రాతపరీక్షను ఈనెల 17న నిర్వహించిన విషయం తెలిసిందే. పాలిసెట్‌కు 1,05,656 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, వారిలో 98,273 (92.94 శాతం) మంది హాజరయ్యారు.

ఎంసెట్ ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల విజయఢంకా

- 26 మంది విద్యార్థులకు పదివేల లోపు ర్యాంకులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎంసెట్ 2023 ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయఢంకా మోగించారనీ వీరికి మంత్రి గంగుల కమలాకర్,ముఖ్యకార్యదర్శి బుర్రావెంకటేశం, కార్యదర్శి మల్లయ్య భట్టు అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ పరీక్షలో అగ్రికల్చర్ విభాగంలో అత్యధిక మంది విద్యార్థులు ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. 26 మంది విద్యార్థులు పది వేలలోపు ర్యాంకులు సాధించి ఎంసెట్ ఫలితాల్లో తమ సత్తా చాటారని పేర్కొన్నారు. 2106 మంది విద్యార్థులు ఎంసెట్‌లో అర్హత సాధించారని తెలిపారు. ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో అందిస్తున్న గురుకుల విద్య విధానం ఫలితంగా వారు ఈ ర్యాంక్ లు సాధించారని తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను, బీసీ గురుకుల బోధనా సిబ్బందిని మంత్రి అభినందించారు.

ఎంసెట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల రికార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంసెట్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు రికార్డు సృష్టించారని ఆ సంస్థ ప్రకటించింది. ఇంజినీరింగ్ విభాగంలో ప్రథమ ర్యాంకుతోపాటు టాప్ 10లోపు ఆరు ర్యాంకులను సాధించిందని వెల్లడించింది. అగ్రికల్చర్ విభాగంలో టాప్ 10లో ఎనిమిది ర్యాంకులను పొందామని వివరించింది. ఈ మేరకు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్‌లో ఎస్ అనిరుధ్ ప్రథమ ర్యాంకు పొందారని తెలిపారు. ఇంజినీరింగ్‌లో వందలోపు 60 ర్యాంకులు, అగ్రికల్చర్ విభాగంలో వందలోపు 70 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించి సత్తా చాటారని పేర్కొన్నారు. వారిలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే 67 శాతం మంది ఉన్నారని వివరించారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ రెండు విభాగాల్లోనూ 19 ఏండ్లుగా అత్యధిక టాప్ ర్యాంక్‌లు, మార్కులు సాధించిన ఏకైక విద్యా సంస్థగా శ్రీచైతన్య నిలిచిందని తెలిపారు. రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్‌లో కూడా తమ విజయ పరంపర కొనసాగిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య అధినేత డాక్టర్ బిఎస్ రావు అభినందించారు.

ఐజీసీఎస్ఈ ఫలితాల్లో డీపీఎస్ విద్యార్థుల విజయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఐజీసీఎస్ఈ-2023 ఫలితాల్లో తమ విద్యార్థులు విజయం సాధించారని నాచారం డీపీఎస్ కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ యాజమాన్యం గురువారం ప్రకటించింది.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆ సంస్థ చైర్మెన్ మల్కా కొమరయ్య, డైరెక్టర్ పల్లవి, సీవోవో మల్కా యశస్వి, సీనియర్ ప్రిన్సిపాల్ సునీతా రావు, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రిన్సిపాల్ ఎంఎఫ్ శాంతి ఆంథోనీ అభినందించారు. ఆరు సబ్జెక్టుల్లో శ్రీరామ్, శ్రీగిరి స్టార్ సాధించారని వెల్లడించారు.

కొత్తగా 42 వేల మందికి ఉద్యోగావకాశాలు

ఇంగ్లాండ్, అమెరికాలో ముగిసిన మంత్రి కేటీఆర్ పర్యటన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమెరికా, ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పలు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు, ప్రకటనల వల్ల రాష్ట్రానికి కొత్తగా 42 వేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. మంత్రి పర్యటన గురువారం విజయవంతంగా ముగిసింది. రెండు వారాల ఈ పర్యటనలో పలు కంపెనీలతో 80కి పైగా సమావేశాలు, ఐదు రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు రెండు కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో వినోద రంగంలో అగ్రగామి సంస్థ అయిన వార్నర్ బ్రదర్స్- డిస్కవరీ, హెల్త్ కేర్ టెక్నాలజీలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెడ్ ట్రానిక్, ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడుల సంస్థ స్టేట్ స్ట్రీట్, బైన్, క్యాపిటల్‌కు చెందిన వీఎక్స్ ఐ గ్లోబల్ సొల్యూషన్స్ తో పాటు లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ కంపెనీలు తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చాయి. 12న లండన్‌లో జరిగిన 'ఐడియాస్ ఫర్ ఇండియా' సదస్సుకు హాజరైన కేటీఆర్, తెలంగాణ అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు.

ఇండియా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలంగాణ మోడల్‌ను అనుసరించా లన్నారు. ఈనెల 22 న అమెరికా నెవాడాలోని హెండర్సన్‌లో అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ నిర్వహి ంచిన ప్రపంచ పర్యావరణ, జల వనరుల కాంగ్రెస్‌లో మంత్రి కేటీఆర్ కీలకోపన్యాసం చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల విజయ గాథను అమెరికన్ ఇంజినీర్లకు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అమెరికన్ సివిల్ ఇంజనీర్ల సంఘం ప్రకటించిన 'ఎండ్యూరింగ్ సింబల్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రోగ్రెస్ అండ్ పార్టనర్‌షిప్' అవార్డును అందుకున్నారు. తెలంగాణలోని టైర్-2 నగరాల్లో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకువచ్చాయి. 30కి పైగా కంపెనీల సీఈఓలతో కేటీఆర్ సమావేశమై టైర్-2 నగరాల్లో ఐటీ కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించేలా ఒప్పించారు. నల్లగొండ ఐటీ టవర్‌లో 200 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ సొనాటా నిర్ణయించుకుంది. కరీంనగర్‌లో ఆపరేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తామని 3ఎమ్ ఈసీఎల్ఏటీని ప్రకటించింది. తమ కార్యకలాపాలను వరంగల్‌కు విస్తరించేందుకు రైట్ సాఫ్ట్‌వేర్ రెడీ అయింది. ఈ పర్యటనలో మంత్రితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి ఇ.విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు దిలీప్ కొణతం, శక్తి ఎం నాగప్పన్, ప్రవీణ్, అమర్నాథ్ రెడ్డి ఆత్మకూరి, వెంకట శేఖర్ ఉన్నారు.

కౌలుదార్ల సమస్యలను పరిష్కరించాలి

అకాల వర్షాలకు పంట నష్టపరిహారం అందించాలి : సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కౌలుదార్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు పాడైపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు గురువారం ఆయన లేఖ రాశారు. ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడిని అరికట్టాలని తెలిపారు. వర్షంలో దెబ్బతిన్న ధాన్యంలో తాలు, నూకల పేరుతో క్వింటాల్ వరి ధాన్యానికి 10 నుండి 15 కిలోలు మిల్లర్లు కోత పెడుతున్నారని వివరించారు. దానిపైన ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరారు. మార్చిలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఎకరాకు రూ.10 వేలు ఇస్తామంటూ ప్రకటించారని గుర్తు చేశారు. అందులో కౌలు రైతులకు కూడా ఇచ్చేందుకు డబ్బులు విడుదల చేశారని, కానీ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో అవి జమ కాలేదని తెలిపారు. ఏప్రిల్, మేలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పంటల సర్వే ప్రక్రియ ఇప్పటికీ మొదలు కాలేదని పేర్కొన్నారు. వెంటనే ఆ ప్రక్రియను పూర్తిచేసి నష్టపోయిన పంటలకు గతంలో ప్రకటించిన విధంగా పరిహారం అందించాలని కోరారు. మార్క్‌ఫెడ్‌కు కౌలుదార్లు అమ్మిన మక్కజొన్నల డబ్బులు పట్టేదారు పేరు మీద వేస్తున్నారని, కౌలుదార్లు, రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని చూసే యంత్రాలను, మిల్లర్లు ఉపయోగించే తేమ యంత్రాలతో సహా అన్నింటినీ విజిలెన్స్ అధికారులతో పరిశీలించాలని సూచించారు.

ఆ అభ్యర్థులకు మూడు మార్కులు

- ఎంసెట్ కన్వీనర్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగంలో ఈనెల 14న నిర్వహించిన ఐదు, ఆరు విడతలకు హాజరైన అభ్యర్థులకు అధికారులు మూడు మార్కుల చొప్పున కలిపారు. ఈ మేరకు ఎంసెట్ కన్వీనర్ బి డీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆ రెండు విడతల్లో మ్యాథ్స్ ప్రశ్నాపత్రంలో మూడు ప్రశ్నలు తప్పుగా రావడంతో ఆ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు మూడు మార్కుల చొప్పున కలిపినట్టు వివరించారు. అయితే ఈనెల 12,13 తేదీల్లో ఒకటి, రెండు, మూడు, నాలుగు విడతలకు హాజరైన అభ్యర్థులకు ఎలాంటి మార్కులు కలపలేదని స్పష్టం చేశారు.



ఏడాదికి సరిపడా ఎనర్జీ వస్తుంది..

- సమ్మర్ క్యాంప్ తో పిల్లల్లో మానసికోల్లాసం
- జవహర్ బాలభవన్ డైరెక్టర్ రమణకుమార్
- బాలల పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో గల జవహర్ బాలభవన్ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో ఆట, పాటల వల్ల పిల్లల్లో మానసిక ఉల్లాసంతో పాటు సృజనాత్మకత పెరుగుతున్నదని ఆ సంస్థ డైరెక్టర్ రమణకుమార్ తెలిపారు. గురువారం జవహర్ బాలభవన్‌లో క్రియేటివ్ ఆర్ట్ సెక్షన్ ఉపాధ్యాయులు కప్పారి కిషన్ ఆధ్వర్యంలో ఆ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న చిన్నారులు ఏడాదికి సరిపడా శక్తిని కూడగట్టుకుంటున్నారని తెలిపారు. పెయింటింగ్ విద్యార్థులు బయట ఒక దృశ్యాన్ని చూస్తే వెంటనే ఒక ఐడియాతో ముందుకెళ్లేలా నైపుణ్యం సంపాదించుకుంటున్నారని తెలిపారు. పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఎక్కువ మంది పిల్లలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆకట్టుకున్న పెయింటింగ్ ప్రదర్శన

ఒకటో తరగతి నుంచి పైతరగతులు చదువుతున్న విద్యార్థులు సమ్మర్ క్యాంపులో వేసిన పెయింటింగ్స్ ఆకట్టుకున్నాయి. ప్రకృతి, మానవ సంబంధాలు, మనుషుల అవసరాలకు వాడే పరికరాలు, సమాజంలో కనిపించే అనేక దృశ్యాలు, కుటుంబ జీవనం తదితర అంశాలను ఇతివృత్తంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను ఆహుతులు తిలకించారు. ఆయిల్ పేస్టిల్స్, కలర్ పెన్సిళ్లు, అక్రిలిక్స్, పెన్సిల్ షేడింగ్, మిక్స్ మీడియాతో తమదైన శైలిలో వేసిన పెయింటింగ్స్ అందర్నీ అబ్బురపరిచాయి. డైరెక్టర్‌తో పాటు బాలభవన్ బోధనా సిబ్బంది, తల్లిదండ్రులకు పిల్లలు వేసిన పెయింటింగ్స్ వాటి కాన్సెప్ట్, నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల ఉపాధ్యాయులతో పాటు పలువురు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలి

- గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి
- 30న ఇందిరాపార్కు వద్ద సామూహిక నిరాహారదీక్ష : కె.రాజిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలనీ, సంస్థలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. ఇవే డిమాండ్లపై ఈ నెల 30న ఇందిరాపార్కు వద్ద ఈయూ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2019 అసెంబ్లీ, జీహెచ్ఎంసీ ఎన్నికల సమయాల్లో వేతన సవరణలు చేస్తామని రాష్ట్ర సర్కారు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెంచడానికి మునుగోడు ఉప ఎన్నిక కోడ్ అడ్డుగా ఉందనీ, కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈసీకి రాష్ట్ర సర్కారు లెటర్ రాసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ సమయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా వేతన సవరణ చేస్తామని కార్మికులకు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు హామీనిచ్చారని తెలిపారు. ప్రభుత్వమిచ్చిన హామీల విస్మరణపై హైకోర్టులో తాము పిటిషన్ వేయగా..సంస్థలో 3 నెలల్లోగా గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. 2017,2021 వేతన సవరణ పేస్కేల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలని కోరారు. సీసీఎస్‌కు డబ్బులు చెల్లించాలనీ, బడ్జెట్‌లో ఆర్టీసీకి 2 శాతం నిధులు కేటాయించాలని కోరారు. 2013 వేతన సవరణకు సంబంధించిన ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ఉన్నతాధికారులు వేధింపులకు అడ్డుకట్ట వేయాలని కోరారు. 30న జరిగే సామూహిక నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నిబంధనల మేరకే ఐఆర్బీకి ఓఆర్ఆర్ లీజు


- ఆ గ్రామాలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్, బీజేపీలకుందా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి.సుధీర్ రెడ్డి, కె.పి.వివేకానంద

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిబంధనల మేరకే ఐఆర్బీ సంస్థ ఓఆర్ఆర్ లీజుకిచ్చినట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యే డి.సుధీర్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెండర్ల తర్వాతే లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ ఇచ్చారనీ, పది శాతం డబ్బు ముందే చెల్లించాలన్న నిబంధనేది లేదని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి శుద్ధ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డితో పాటు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అసత్యాలను ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఓఆర్ఆర్ పై ప్రజలను తప్పుదోవ పట్టించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద మాట్లాడుతూ కేటీఆర్ విదేశీ పర్యటనలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెట్టుబడుల రాక, అనేక మందికి ఉపాధి దక్కడం రేవంత్ కు మింగుడుపడటం లేదని విమర్శించారు. జీవో 111 పై రాద్ధాంతం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ జీవో రద్దు చేయాలని తీర్మానించిన 84 గ్రామాలకు వెళ్లే ధైర్యముందా? అని ప్రశ్నించారు.

భారీగా మంచినీళ్ల పండుగ సన్నాహాల్లో 'భగీరథ' అధికారులు

నవతెలంగాణ-హైదరాబాద్



రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ ఇంజినీరింగ్ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 'మంచినీళ్ల' పండుగను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అద్భుతాన్ని మరోసారి ప్రజలకు తెలియజేయాలని భావిస్తున్నది. రాష్ట్ర ప్రజల తాగునీటి అవసరాలు, ప్రభుత్వం చేపట్టిన చర్యలు జనంలోకి తీసికెళ్లనున్నారు. ఈమేరకు మిషన్ భగీరథ కార్యదర్శి స్మితా సభర్వాల్ వచ్చే సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఆ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి కృపాకర్‌రెడ్డి మంచినీళ్ల పండుగకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఎలా నిర్వహించాలో రాష్ట్ర అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. ఆ మేరకు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజల తాగునీటి అవసరాలు తీర్చిన వైనాన్ని మంచినీళ్ల పండుగ ద్వారా వివరించనున్నారు. భారీ పైపు లైన్లు, ట్యాంకులు, వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు(డబ్ల్యూటీపీ), జీఎల్‌బీఆర్లు తదితర నిర్మాణాలను ప్రజలకు, మీడియాకు చూపించాలని భావిస్తున్నారు. అలాగే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో చెప్పినట్టుగా రూ.42 వేల కోట్లు కాకుండా, కేవలం రూ. 36 వేల కోట్లతోనే ప్రాజెక్టును పూర్తి చేసినట్టు అధికారులు చెబుతున్నారు. అవతరణ ఉత్సవాల్లో మిషన్ భగీరథ విశిష్టతను రాష్ట్ర ప్రజానికానికి వివరిస్తామని ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి తెలిపారు. మంచినీళ్ల పండుగ షెడ్యూల్‌ను వచ్చే సోమవారం ప్రకటిస్తామని వివరించారు.

ZR INFRA LIMITED

Registered Office: Office No.11, 2nd Floor, Alcazar Plaza and Towers, 6-3-249/6, Road No.1, Banjara Hills, Hyderabad, TG-500034, CIN: L72200AP1997PLC027375

31.03.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	31-12-2022 ఆడిట్‌చేసినవి	31-03-2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి	31-03-2022 ఆడిట్‌చేసినవి
I	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	0.37	8.22	159.83	161.58	466.01
II	ఇతర ఆదాయం	0.82	0.00	0.42	0.87	0.82
III	పూర్తి రెవెన్యూ (1+2)	**1.19**	**8.22**	**160.25**	**162.45**	**466.83**
IV	వ్యయాలు:					
	నిర్మాణపు ఖర్చులు	30.94	-	68.00	85.65	322.50
	స్టాక్ ఇన్‌ట్రేడ్ కొనుగోలు		0.00	0.00		-
	ఫినిష్డ్ గూడ్స్, వర్క్ ఇన్ ప్రోగ్రెస్ మరియు స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క ఇన్వెంటరీలో మార్పులు	(61.20)	0.00	66.22	27.93	98.96
	పవర్ అండ్ ఫ్యూయల్	0.00	0.00	0.00		-
	ఎక్సైజ్ డ్యూటీ	0.00	0.00	0.00		-
	ఎంప్లాయి బెనిఫిట్ వ్యయాలు	4.53	1.06	2.83	8.02	8.01
	ఫైనాన్స్ ఖర్చులు	0.00	0.00	0.00		-
	తరుగుదల మరియు విమోచన వ్యయాలు	0.60	0.06	0.06	0.78	1.20
	ఇతర వ్యయాలు	21.88	7.10	9.87	35.63	22.89
	మొత్తం వ్యయాలు	-3.25	8.22	146.98	158.01	453.56
V	మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం (3-4)	4.44	0.00	13.27	4.44	13.27
VI	మినహాయింపుగల ఐటంలు	0.00	0.00	0.00	0.00	0.00
VII	అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం (5-6)	4.44	0.00	13.27	4.44	13.27
VIII	అసాధారణ ఐటంలు	0.00	0.00	0.00	0.00	0.00
IX	పన్నుకు ముందు లాభం (7-8)	4.44	0.00	13.27	4.44	13.27
X	పన్ను వ్యయాలు:					
	1) ప్రస్తుత పన్ను	1.00	0.00	3.50	1.00	3.50
	2) వ్యత్యాస పన్ను	0.00	0.00	0.00	0.00	0.00
XI	కాలవ్యవధి కొరకు నికర లాభం (9-10)	3.44	0.00	9.77	3.44	9.77
XII	ఇతర సమగ్ర ఆదాయం (నికర పన్ను)	0.00	0.00	0.00	0.00	0.00
	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (నికర పన్ను) (10+12) కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం	3.44	0.00	9.77	3.44	9.77
XIII	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ.10.00 చొప్పున)	1,159.10	1,159.10	1,159.10	1,159.10	1,159.10
XIV	గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి రిజర్వులు	(385.30)	(388.74)	(398.51)	(388.74)	(388.74)
XV	వాటా ఒక్కింటికి రాబడి-రూ.లో (వార్షికం కానిది)					
	(1) బేసిక్	0.03	0.00	0.08	0.03	0.08
	(2) డైల్యూటెడ్	0.03	0.00	0.08	0.03	0.08

కంపెనీ ప్రధానంగా ఒక సెగ్మెంట్ అనగా కన్‌స్ట్రక్షన్ మరియు ఇతర సంబంధిత ఆక్టివిటీస్‌లను నిర్వహిస్తున్నది.

గమనికలు: 1. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24.05.2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి & రికార్డుపై తీసుకోబడినవి. 2. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 మరియు ఇతర వర్తించు అకౌంటింగ్ పాలసీలు & ప్రాక్టీసుల ప్రకారం కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)తోఅనుసరించి 31.03.2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి. దాని ప్రకారం 31.03.2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి అంకెలను 31.03.2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి పోల్చుటకు వీలుగా ఐఎన్‌డి ఏఎస్ ప్రకారం రిస్టేట్ చేయబడినవి. 3. సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం ఆర్థిక ఫలితాల పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు నిర్వహించారు. గత సంవత్సరపు అంకెలకు సంబంధించి ఐఎన్‌డి ఏఎస్ కంప్లైంట్ సమీక్షకు లోబడి లేవు. అయితే, కంపెనీస్ మేనేజ్‌మెంట్ సదరు ఆర్థిక ఫలితాల నిజమైన & న్యాయమైన వ్యూను కల్పించుటకు జాగ్రత్తలు తీసుకుంటున్నది. 4. గత కాలవ్యవధి అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీఅరెంజ్ చేయబడినవి. 5. సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్చేంజిలతో పై పేర్కొన్న ఫలితాలు దాఖలు చేయబడినవి.

బోర్డు తరపున మరియు కొరకు
ZR INFRA LIMITED
జుల్ఫీ వర్దీ
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 01572417)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 25-05-2023

సవరణ

25 మే 2023 న నవతెలంగాణ తెలుగు న్యూస్ పేపర్‌లో ఫారంనెం.సిఎవి-2 రూపంలో ఇచ్చిన మా ప్రకటనకు సంబంధించి, మీటింగ్ **తేదీ 25.06.2023** కు బదులుగా **26.06.2023** గా ప్రచురించబడిందని మేము మీకు తెలియ జేస్తున్నాము, కాబట్టి దయచేసి సమావేశ తేదీని **25.06.2023** గా చదవాలి అని మనవి.అదే విధంగా సమావేశ సమయం ఉదయం10 నుండి 11.00 గంటల వరకు అని ప్రచురించబడింది, దయచేసి సమావేశ సమయం ఉదయం 10.00 గంటలు మరియు 11.00 గంటలు అని చదవగలరని మా మనవి.

తేది: 25-మే-2023, స్థలం: హైదరాబాద్

సం/- మానవ్ జెసిల్ థామస్, న్యాయవాది	సం/- రామ్ మూర్తి కొమ్మెర, న్యాయవాది
ఫోన్: 9618574425	ఫోన్ : 9866500627
email:manavgecilthomas@gmail.com	email:rammurhyadvocate@gmail.com
ట్రాన్స్‌ఫరీ కంపెనీ యొక్క సెక్యూర్డు క్రెడిటార్ల సమావేశాల కొరకు నియమించబడిన చైర్‌పర్సన్	ట్రాన్స్‌ఫరీ కంపెనీ యొక్క అన్‌సెక్యూర్డు క్రెడిటార్ల సమావేశాల కొరకు నియమించబడిన చైర్‌పర్సన్

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద మెసర్స్ ఫోర్సీ ఇంటీరియర్స్ ఎల్ఎల్‌పి వారు కంపెనీ యొక్క వాటాల సమోదు కోసం రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్ వారికి దరఖాస్తు చేశారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు :"ఇంటీరియర్ డిజైనర్స్, ఇంటీరియర్ కాంట్రాక్టర్లు, సివిల్ కాంట్రాక్టర్లు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్, ఆర్కిటెక్చురల్ డిజైనర్స్"

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను రిజిస్టర్డ్ కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: **1బి, శ్రీ టవర్స్, రోడ్ నెం.13, కావూరి హిల్స్, ఫేజ్-2 అర్‌డి, డాక్టర్స్ కాలనీ, మాధాపూర్, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500081.**

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, రెండో అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068, తెలంగాణ, ఇండియా (ఆర్‌ఓసి- హైదరాబాద్) చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

దరఖాస్తుదారుల పేర్లు
సం/-
1) సాయిచరణ్ ఐచ్ఛనబోయిన
2) సుప్రియ ఐచ్ఛనబోయిన
3) సుస్మిత ఐచ్ఛనబోయిన
4) లక్ష్మమ్మ ఐచ్ఛనబోయిన

తేది:26,మే, 2023

PHAARMASIA LIMITED

CIN L24239TG1981PLC002915
Regd. Office: Plot No.16,Phase III, I.D.A. Jeedimetla, Hyderabad-500055
Website: phaarmasia.in, e-mail: phaarmasia@gmail.com, Phone : 040-23095002

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)1

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	31-12-2022 ఆడిట్‌చేయనివి	31-03-2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన 9 నెలలు 31-03-2023 ఆడిట్‌చేసినవి	31-03-2022 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	764.34	805.67	431.77	2,800.57	1,768.55
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(27.15)	(59.46)	(15.32)	(143.20)	(156.22)
3	పన్నుకు ముందు నికరలాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(27.15)	(59.46)	(15.32)	(143.20)	(156.22)
4	పన్ను తరువాత నికరలాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(9.32)	(59.13)	(14.97)	(125.92)	(154.72)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(6.84)	(59.13)	(19.61)	(123.44)	(159.36)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	682.70	682.70	682.70	682.70	682.70
7	ముగిసిన గత సంవత్సరం బ్యాలెన్స్ షీట్ చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				398.28	523.22
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)					
	ఎ) బేసిక్	(0.14)	(0.87)	(0.22)	(1.84)	(2.27)
	బి) డైల్యూటెడ్	(0.14)	(0.87)	(0.22)	(1.84)	(2.27)

పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి, 25.05.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసికానికి ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: phaarmasia.in పై మరియు స్టాక్ ఎక్చేంజ్ యొక్కవెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

for **PHAARMASIA LIMITED**
సం/-
వై.ఎస్.భాస్కర్ రావు
పూర్తి-కాలపు డైరెక్టర్
DIN: 00019052

ప్రదేశం: హైదరాబాద్
తేది: 25-05-2023

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్స్, బొమ్మహళ్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగుళూరు-560068.

ఏదైతే, క్రింది సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలను, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ విధంగా మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దిగువ పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనం తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	బ్రాంచి పేరు
1.	గబ్బుల రమ్య కృష్ణ/ ఆర్యం ప్రణిత సిద్ధేశ్వర్ గబ్బుల & LBHYD00005390380	ఆస్తి షెడ్యూలు: మేడిపల్లి గ్రామం, ఎస్ఆర్ఓ. నారపల్లి పరిధిలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పిటిన్ నం. 1198013892 వద్దగల సర్వే నం.లు44.45 & 46లో ప్లాట్ నం.లు 192 ఉత్తర భాగం మరియు పడమర భాగం పై నిర్మించిన పూర్తి విస్తీర్ణం 428.17చ.గ.లు లేదా 357.95చ.మీ.లకుగాను, 26చ.గ.లు లేదా 21.73చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు, 60చ.అ.ల కార్ పార్కింగ్ మరియు (ఉమ్మడి ఏరియాలతోసహా) 945చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న "హాప్పీ హెవెన్స్" యొక్క మున్సిపల్ నం.12-192/జి3, గ్రౌండ్ ఫ్లోర్‌లో పోర్షన్ నం.జి3 యొక్క ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం.232, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.193, పడమర: పొరుగువారి స్థలము, **గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.జి3కి సరిహద్దులు:** ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు& కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనం తేది: 20.05.2023.	27.12.2022 Rs. 27,16,851.00/-	హైదరాబాద్
2.	కుంచల మాధవ రావు/ కుంచల నారాయణమ్మ/ LBHYD00005508814	(లోన్ పత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి హాయత్‌నగర్ సర్కిల్ పరిధిలో, నాగోల్, జైపూరి కాలనీ వద్దగల 116.66చ.గ.లు లేదా 97.52చ.మీ.ల విస్తీర్ణంతో "నర్సింహా స్వామి కాలనీ"గా పేరుగల సర్వే నం.81 లో ప్లాట్ నం.26 తూర్పు భాగం& 27 పార్ట్ పై నిర్మించిన ఇల్లు మొత్తం కవరుచేయబడినది. మరియు సరిహద్దులు: (116.66చ.గ.లు లేదా 97.52 చ.మీ.ల విస్తీర్ణం) ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.27 పార్ట్, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.26 పడమర భాగం& ప్లాట్ నం.27 పార్ట్/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 20.05.2023.	07.01.2023 Rs. 39,80,638.00/-	హైదరాబాద్
3.	రూపక్ సర్కార్/ సర్బాని సెన్/ LBHYD00005620545/ LBHYD00005651246	ఆస్తి యొక్క షెడ్యూలు: జతపరచిన ప్లానులో ఎరుపు రంగులో పేర్కొన్నట్లుగా, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, బాగ్ హయత్‌నగర్ గ్రామం వద్దగల సర్వే నం.183(పి), 203(పి)లోగల 'పారడైజ్' సెల్లార్ ఫ్లోర్‌లో 121చ.అ.ల విస్తీర్ణంతో గ్యారేజ్/కవర్డ్ పార్కింగ్ నం.డి14తోపాటు బ్లాక్ డి("భవనము")లోని మూడవ అంతస్తు పై 42.69చ.గ.లు విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్ మరియు 1334చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా (సరాసరి ఉమ్మడి ఏరియాలతోసహా) మరియు 1042చ.అ.ల నిర్మాణ ఏరియా పూర్తిగా కలిగియున్న 96చ.అ.ల బయటి గోడల ఏరియా, ఎక్స్‌క్లూసివ్ వరండాలు, బాల్కనీలు, 946చ.అ.ల కార్పెట్ ఏరియా కలిగియున్న ఇక అపార్టుమెంట్ నం.313 నిర్మాణ భాగం మొత్తం. సరిహద్దులు: పూర్తి ల్యాండ్ కొరకు సరిహద్దులు: (ఎక.4-00గుంటలు) ఉత్తరం: సర్వే నం.183(పి)& 203(పి)లోని ల్యాండ్, దక్షిణం: సర్వే నం.లు204(పి) మరియు 205(పి)లోని ల్యాండ్, తూర్పు: రోడ్డు మరియు పొరుగువారి ల్యాండ్, పడమర: సర్వే నం.183(పి)లోని ల్యాండ్, అపార్టుమెంట్ కొరకు సరిహద్దులు: మూడవ అంతస్తులోని ఫ్లాట్ నం.313కి సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: కారిడార్/ లాంఛనప్రాయ స్వాధీనం తేది: 20.05.2023.	11.01.2023 Rs. 27,24,203.00/-	హైదరాబాద్
4.	తోట అశోక్/ తోట రాజుకుమార్/ LBWNL00005171281/ LBWNL00005179658	పూర్తి ఆస్తి యొక్క షెడ్యూలు-"ఏ": గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని "సుపద టవర్స్" (సుపద బిల్డర్స్) పేరు& స్టైల్‌లో నివాసిత అపార్టుమెంట్ యొక్క స్టిల్ట్, గ్రౌండ్ + మూడు అంతస్తు నిర్మాణ పరిధిలో వరంగల్ సిటీ& అర్బన్ జిల్లా, హన్మకొండ, వడ్డెపల్లి, పరిమల కాలనీ వద్దగల వడ్డెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.34 నకుగాను 400.00చ.గ.లు లేదా 334.40చ.మీ.ల విస్తీర్ణంతో పూర్తి ఒపెన్ ప్లాట్ నం.390/3 మొత్తం ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.390/1, రాఘవేంద్ర స్వామి, పడమర: ప్లాట్ నం.390/4 మరియు ఇతరుల ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నం.390/2, దక్షిణం: 50'-0" వెడల్పు రోడ్డు (ఇ.నం.31/3/762 దగ్గర). షెడ్యూలు-"బి": జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఆర్.ఓ.వరంగల్ (అర్బన్) మరియు .జిడబ్ల్యుఎంసి, వరంగల్ పరిధిలో మరియు వరంగల్ అర్బన్ జిల్లా, హన్మకొండ, వడ్డెపల్లి, పరిమల కాలనీ వద్దగల వడ్డెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.34లో ప్లాట్ నం.390/3లో నిర్మించిన "సుపద టవర్స్" పేరు& స్టైల్ గల అపార్టుమెంట్‌లో 400చ.గ.లకుగాను 45.87చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు 1000.00చ.అ.లు (ఉమ్మడి ఏరియాతోసహా) విస్తీర్ణంతో మూడవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నం.402 మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం.401, దక్షిణం: ఒపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 20.05.2023.	26.12.2022 Rs. 27,75,654.00/-	వరంగల్

పై పేర్కొనబడిన రుణగ్రహీతలు/ హామీదారులను బకాయి పడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా 30 రోజుల నోటీసు ఇవ్వ కోరబడుచున్నది, లేని పిమ్మట తాకట్టు పెట్టబడిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన వెంటనే విక్రయించబడుతాయి.

తేది: మే 26, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **28.12.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. శ్రీ మహ్మద్ వసీం అక్రం, 2. శ్రీమతి అఫ్రఫున్నీసా బేగం** అనువారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **27.12.2022 నాటికి రూ.28,30,362.57 పైసలు (రూపాయలు ఇరువై ఎనిమిది లక్షల ముప్పై వేల మూడు వందల అరవై రెండు మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **22 మే, 2023** న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు **27.12.2022 నాటికి రూ.28,30,362.57 పైసలు (రూపాయలు ఇరువై ఎనిమిది లక్షల ముప్పై వేల మూడు వందల అరవై రెండు మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)**ను చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్లను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ప్లాను అనుబంధంలో మరింత విపులంగా వివరించిన, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500020 వద్దగల 732చ.గ.లకుగాను 17.29చ.గ.ల విడదీయలేని స్థలభాగంతో ఉమ్మడి ఏరియాతోసహా 453.60చ.అ. సూపర్ ప్లింత్ ఏరియాతో పాత మున్సిపల్ నం.1-45-751, కొత్త మున్సిపల్ నం.1-4-751/2 గల క్యాంపస్ క్యాపిటల్ అపార్టుమెంట్ గా పేరుగల ఆవరణల్లోని గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.2 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: మెయిన్ రోడ్, పడమర: లిఫ్టు& పార్కింగ్ ప్లేస్, ఉత్తరం: దారి, దక్షిణం: షాపు నం.1.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

తేది: 22 మే, 2023
ప్రదేశం: హైదరాబాద్
రుణ ఖాతా నం. 28338312 & 33752110

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home

CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కి నియమాలను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం (3) ప్రకారం దిగువ నిర్దిష్ట ఆస్తులను కాలం (2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్‌చేయబడినది, ఇందు దిగువ వివరించిన దానిబకాయి ఫస్ట్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు ఇందు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన సదరు ఆస్తులను ద్వారా 'ఆన్‌లైన్' ద్వారా వేలం నిర్వహించి బకాయిలను రాబట్టెదరు. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్** కంపెనీ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి కాలం (1) ప్రకారం రుణగ్రహీత/ మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిని రాబట్టుటకు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద క్రింది సంతకందారు అధికారాలను వినియోగిస్తారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు) మరియు సహ- రుణగ్రహీత(ల) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ధరావత్తు మొత్తం	వేలం తేది & సమయం	ఇఎండి & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	బోసశెట్టి అంజన్ కుమార్, బోసశెట్టి సంగీత	ఫ్లాట్ నెం.23, ప్లాట్‌నెం.23 (నార్తన్ పార్ట్) యొక్క వెస్ట్‌పార్ట్, సర్వేనెం.253, వార్డు నెం.4, బ్లాక్ నెం.11, అన్మగల్ హయాత్‌నగర్ గ్రామం, హయాత్‌నగర్ రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి హయాత్‌నగర్ సర్కిల్-3 క్రింద, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500070.	05-01-2023	14,52,918	13-03-2023	22,00,000	2,20,000	12-06-2023 (11 am -2 pm)	10-06-2023 (upto 5 pm)	7043288889

నియమాలు & నిబంధనలు:

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్, హెల్ప్‌లైన్ నెం: 079-35022160/149/182 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ-8000023297, ఇ-మెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net మరియు: support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్-యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం- రూ.10,000/-. వెబ్‌పోర్టల్ (https://sarfaesi.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు & నిబంధనలతో కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటాయి. అధీకృత అధికారికి తెలిసినంత మరియు సమాచారం ఉన్న మేరకు ఆస్తిపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలం కొరకు పెట్టు ఆస్తుల టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/ హక్కులు/బకాయిలను సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన అనునది హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు లేదా కాన్స్టిట్యూట్ ఏదేని కామిట్‌మెంట్‌గా భావించబడదు. హోమ్ ఫస్ట్ వారికి తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/బకాయిల బాధ్యత తీసుకోదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన.

రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు అనిషంగిక వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, మిగిలిన బకాయిలు ఏదేనిఉంటే వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుట కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 26-05-2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్


సంపాదకీయం

అప్పుల అమెరికా !

జూన్ ఒకటవ తేదీ దగ్గర పడే కొద్దీ తమ మీద ఎక్కడ పిడుగు ఎలా పడుతుందో అని అమెరికా కార్మికవర్గం, మధ్య తరగతిలో గుబులు పెరుగుతోంది. ఉరిమి ఉరిమి ఓటి మంగలం మీద పడినట్లు దేశ రుణ పరిమితి గురించి అధికార డెమోక్రటిక్, ప్రతిపక్షల రిపబ్లికన్ల మధ్య వాద ప్రతివాదనల లాలూచీ తతంగం తమ మీద భారం ఎంత మోపుతుందనేదే వారి ఆందోళన. ప్రభుత్వ రుణ పరిమితి పెంపుదలపై ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీగా ఉన్న రిపబ్లికన్లు అంగీకరించకపోతే జనం మీద భారం పడుతుంది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో అంతా మీరే చేశారు, దీనంతటికీ మీరే కారణం అని డెమోక్రాట్ల మీద రాజకీయదాడి చేసేందుకు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ పెంపుదలకు నిరాకరిస్తుందా లేక చివరి వరకు మొరాయించి ఓట్లకోసం అంగీకరిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. రుణ పరిమితి ఎంత పెరిగితే అంతగా జనం మీద భారాలు పెరగటం లేదా ఉన్న సౌకర్యాలకు కోత పడుతుంది.

> పేద దేశాలు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏకైక ధనికదేశమైన అమెరికాకు సత్తా ఉండి కూడా ఎందుకు రుణాలు చేస్తున్నది అనే ప్రశ్న తలెత్తటం సహజం. కార్పొరేట్లకు దేశ సంపదలను కట్టబెట్టటంతో పాటు ప్రపంచం మీద ఎదురులేని పెత్తనం కోసం మిలిటరీ బడ్జెట్‌ను విపరీతంగా పెంచటం, మార్కెట్లు, వనరులను ఆక్రమించుకొనేందుకు చేస్తున్న దురాక్రమణలు, యుద్ధాలకు వెచ్చిస్తున్న ఖర్చు వంటి ప్రజావ్యతిరేక పనులే ప్రధాన కారణం అని గమనించాలి.

ప్రపంచంలో అనేక దేశాలు రుణ ఊబిలో కూరుకుపోతున్నాయి. గత పాతిక సంవత్సరాల్లో ప్రత్యేకించి గడచిన పదేండ్లలో, కరోనాతో కొనసాగుతున్న ఉక్రెయిన్ సంక్షోభంతో ఆదాయం తక్కువగా ఉండే దేశాల రుణాలు పెరిగాయి. డెబ్బయి మూడు దేశాలు అధిక రుణభారంతో ఉండగా వాటికి ఉపశమనం కలిగించేందుకు జీ20 కూటమి చొరవ తీసుకొన్నది. వడ్డీ, అసలు చెల్లింపులను వాయిదా వేయించేందుకు అప్పులిచ్చిన వారితో చర్చలకు 2020-21లోనే తెరతీసింది. నలభై ఒక్క దేశాలు ఇవాళా రేపా అన్నట్లుగా తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మన ఇరుగుపొరుగున ఉన్న శ్రీలంక, పాకిస్థాన్ పరిస్థితి తెలిసిందే. ఐఎంఎఫ్ గుమ్మం తొక్కితే అప్పు తీర్చే శక్తిని సమకూర్చుకొనే పేరుతో అది విధిస్తున్న షరతులతో జనం మీద మరిన్ని భారాలు మోపాల్సి ఉంటుంది. అమెరికాలోనూ జరిగేది అదే.



పేద దేశాలు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏకైక ధనికదేశమైన అమెరికాకు సత్తా ఉండి కూడా ఎందుకు రుణాలు చేస్తున్నది అనే ప్రశ్న తలెత్తటం సహజం. కార్పొరేట్లకు దేశ సంపదలను కట్టబెట్టటంతో పాటు ప్రపంచం మీద ఎదురులేని పెత్తనం కోసం మిలిటరీ బడ్జెట్‌ను విపరీతంగా పెంచటం, మార్కెట్లు, వనరులను ఆక్రమించుకొనేందుకు చేస్తున్న దురాక్రమణలు, యుద్ధాలకు వెచ్చిస్తున్న ఖర్చు వంటి ప్రజావ్యతిరేక పనులే ప్రధాన కారణం అని గమనించాలి. ప్రపంచ రుణభారం 2023 తొలి మూడు నెలల్లో పెరిగిన 8.3లక్షల కోట్ల డాలర్లతో మొత్తం 305లక్షల కోట్ల డాలర్లకు చేరింది. దీనిలో అమెరికా ప్రభుత్వ అప్పు 31.4లక్షల కోట్ల డాలర్లు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో గత రెండు దశాబ్దాల్లో అది నాలుగు నుంచి ఆరులక్షల కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. కీలుబొమ్మ ఉక్రెయిన్‌కు 375 బిలియన్ డాలర్ల మేర సాయం అందించనున్నట్లు హిరోషిమా జీ7 సమావేశాలలో జో బైడెన్ ప్రకటించాడు. ఇది గత సంవత్సరం ఇచ్చిన 113 బి.డాలర్లకు అదనం. కార్పొరేట్లకు జార్జి డబ్ల్యు బుష్ రెండు సార్లు తాత్కాలికంగా పన్నులు తగ్గించాడు. తరువాత అధికారానికి వచ్చిన ఒబామా వాటిని శాశ్వతం చేయటంతో పదేండ్లలో నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర ఖజానాకు గండిపడి ఆ మేరకు రుణం పెరిగింది. ఇదిగాక డోనాల్డ్ ట్రంప్ పన్ను రేటును అధికారికంగా తగ్గించి రెండు లక్షల కోట్ల డాలర్లను కట్టబెట్టాడు. ట్రంప్ బూట్లలో కాళ్లు దూర్చిన జో బైడెన్ అదే నడక సాగిస్తున్నాడు. దీంతో ఇంతింతై వటుడింతై అన్నట్లు అనకొండలా అప్పు పెరుగుతోంది. గత సంవత్సరం 55 కార్పొరేషన్లు అసలు పన్ను చెల్లించలేదని, అధికారికంగా 21శాతం పన్ను చెల్లించాల్సి ఉన్నప్పటికీ సగటున చెల్లిస్తున్నది ఎనిమిదిశాతానికి మించి లేదని హిరోషిమాలో బైడెన్ గర్వంగా చెప్పుకున్నాడు.

ఇలాంటి మినహాయింపులు ఇవ్వటానికి కార్పొరేట్స్ దివాలా తీశాయా అంటే అదేమీ లేదు. 2014-2020 కాలంలో ఏటా 20శాతం చొప్పున లాభాలు పెంచుకోగా వాటి నుంచి ఖజానాకు రావాల్సిన మొత్తాలు 60శాతం తగ్గాయి. ఓఇసిడి దేశాల జీడీపీలో కార్పొరేట్ పన్ను భాగం సగటున మూడు శాతం కాగా అదే అమెరికాలో 1.1శాతమే ఉంది. దాని తరువాత చివరన ఒక శాతంతో లాత్వియా ఉంది. ఇక పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రతి పదేండ్లకు ఒకసారి వస్తున్న సంక్షోభాలలో దివాలా తీస్తున్న కార్పొరేట్ కంపెనీలను ఆదుకొనేందుకూ అప్పులే మార్గం. అది వారికి వరం జనానికి శాపం. 2008లో ఒబామా రెండులక్షల కోట్ల డాలర్లను కార్పొరేట్లకు సమర్పించుకున్నాడు. ప్రతి సంక్షోభమూ ప్రతి చోటా గతంలో కార్మికవర్గ సంపాదించుకున్న హక్కులు, సామాజిక రక్షణలనూ హరిస్తున్నది. తప్పనిసరై కరోనా కాలంలో ఇచ్చిన మెడికల్ బీమా రాయితీలను సమీక్షించాలని రాష్ట్రాలను బైడెన్ ఆదేశించాడు. వాటిని గనుక రద్దు చేస్తే 53 నుంచి 142లక్షల మంది వరకు వీధిన పడతారు. అందువలన ఇది ఒక్క అమెరికా సమస్యేకాదు. పెద్దన్న అడుగుజాడల్లో నడిచే ప్రతి చోటా అప్పుల అనకొండలు కార్మికవర్గం మీద దాడులకు దిగుతాయి.

దేవనూరు మహదేవ: దేశంలో ఒక సంచలనం!

'కన్నడ దళిత బందయ' ఉద్యమానికి ఊపిరులూదిన ప్రఖ్యాత కన్నడ రచయిత దేవనూరు మహదేవ, ఇప్పుడు కర్నాటక రాష్ట్రానికి, కన్నడ భాషకూ పరిమితమైన రచయిత కాదు. ఆయన రచనలకు వెంట వెంటనే వచ్చిన అనువాదాల వల్ల ఆయన ఇప్పుడు భారతీయ రచయితల జాబితాలో చేరిపోయారు. పద్మశ్రీ, కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు స్వీకరించడం వల్ల కూడా ఆయన గురించి ఇతర రాష్ట్రాలలో తెలిసింది. అంతకంటే ముఖ్యంగా 2010లో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'నృపతుంగ అవార్డు'ను తిరస్కరించడం వల్ల కూడా ఈ రచయిత పేరు భారతీయ సాహిత్య జగత్తులో మారుమ్రోగింది. 'ఒడలాల' 'కుసుమ బాలె' 'ఇడగ బిడ్డ అక్షర' వంటివి ఈయన ప్రసిద్ధరచనలు. మైసూరు జిల్లా, నంజన్‌గుడ్ తాలూకా దేవనూరు గ్రామంలో 10 జూన్ 1948న జన్మించిన దేవనూరు మహదేవ, వృత్తిరీత్యా కన్నడ ఉపాధ్యాయుడు. సాదాసీదా జీవితం గడుపుతున్న దశలో నృపతుంగ అవార్డు ద్వారా లభించే ఐదులక్షల ఒక వెయ్యి నగదును వదులుకోవడం గొప్ప విషయమే! అందుకు ఆయన చెప్పిన బలమైన కారణం ఏమిటంటే... కర్నాటకలో కన్నడం అధికార భాష అయినా, అక్కడి పాఠశాలల్లో ఆ మాధ్యమంలో బోధన జరగక పోవడం! దాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆ అవార్డును తిరస్కరించారు. పిల్లలకు మాతృభాషలో బోధించడం అత్యవసరమని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళాశాల స్థాయి వరకు కన్నడ మాధ్యమంలో బోధన చేపట్టాలనీ కోరారు. ప్రభుత్వం రాజ్యసభ సభ్యత్వం ఇస్తామన్నా కూడా ఆయన సమ్మతించలేదు.



డాక్టర్ దేవరాజు మహారాజు

కొన్ని విలువలకు కట్టుబడి సాహిత్యోద్యమకారుడిగా ఎప్పుడూ ముందుండే దేవనూరు మహదేవ ఇటీవలి కాలంలో కూడా మరిన్ని సంచలనాలకు కారణమయ్యారు. "ఆర్ఎస్ఎస్ - దాని మూలం, దాని శ్వాస (ఆర్ఎస్ఎస్ ఆలమట్టు అగల) శీర్షికతో 64పేజీల ఒక చిన్న పుస్తకం ప్రకటించారు. అది దేశంలోని అధికార పార్టీ బీజేపీకి మూల గురువైన ఆరెస్సెస్ నిజ స్వరూపాన్ని, ఉద్దేశాలను చాలా లోతుగా పరిశీలించి, వాటిని ఈ దేశ ప్రజల ముందుకు తెచ్చింది. మన జానపద కథ, 'బాల నాగమ్మ' కథలో 'మాయల ఫకీరు ప్రాణం చిలకలో ఉన్నదీ' - అన్నట్లు... ఇక్కడ పరిపాలన సాగిస్తున్న అధికార పార్టీ ప్రాణం ఆరెస్సెస్ అరచేతిలో ఉందని ఈ దేశ ప్రజలకు తెలుసు. అందుకే ఈ రచయిత నేరుగా ఆరెస్సెస్ విధానాలు, ఆలోచనా ధోరణి ఎలాంటిదో విశ్లేషిస్తూ ఆ పుస్తకం రాశారు. ఆరెస్సెస్ ఈ దేశాన్ని ఎటు ఈడ్చుకు వెళ్ళాలని చూస్తూ ఉందో అందులో విడమరిచి చెప్పారు. సంఘ్ పరివార్ గురించి ప్రచారంలో ఉన్న అభిప్రాయాలేమిటి? వాస్తవానికి దాని అసలు రంగేమిటి? అనే విషయం స్పష్టంగా ప్రజల ముందుకు తెచ్చారు రచయిత.

> కర్నాటకలో ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా పనిచేసి, అధికార బీజేపీని ఓడించినట్టుగా మనకు అనిపిస్తుంది (మే 2023) కానీ, అక్కడ క్షేత్రస్థాయిలో అనేక ప్రజా సంఘాలు - మతతత్వ పార్టీని మట్టుబెట్టాలన్న నినాదంతో ఇల్లిల్లూ, వీధి వీధి తిరిగి ప్రచారం చేశాయి. ఇప్పుడు ఫలితాలు మన కళ్ళముందే ఉన్నాయి. దీన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలలో కూడా జనాన్ని ఆలోచింపజేసే కార్యక్రమాలు బాధ్యత గల పౌరులు, సమూహాలు, సంఘాలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే సామాన్యులు వివేకవంతులు కాక తప్పదు.

ఈ చిన్న కన్నడ పుస్తకం మార్కెట్లోకి రాగానే లక్ష కాపీలు అమ్ముడయ్యాయి. ఆ డిమాండ్‌ను తట్టుకునే విధంగా మరో డెబ్బయివేల కాపీలు ముద్రిస్తున్నారు. అంతే కాదు, తెలుగు, తమిళం, మళయాళం, హిందీ, ఇంగ్లీషు వంటి ఇతర భారతీయ భాషల్లో కూడా అనువాదాలు అచ్చవుతున్నాయి. "ఆర్ఎస్ఎస్- లోతుపాతులు" శీర్షికతో తెలుగులో కూడా వచ్చింది. అజయ్‌వర్మ వల్లూరి అనే యువ రచయిత దీన్ని తెలుగులోకి అనువదించాడు. ఈయన ఇటీవలి కాలంలో మన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి యం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. అసలైతే, ఈయన కూడా కర్నాటక వాడే! రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రచురణ సంస్థలన్నీ ఈ తెలుగు అనువాదాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చాయి.

తెలుగు అనువాదం మొదటిసారి సెప్టెంబర్ 2022లో అచ్చయ్యింది. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకం చదివి విషయం వివరంగా తెలుసుకోవాల్సిందే. ఆరెస్సెస్ కున్న నిగూఢమైన ఎజెండా ఏమిటో? అది ఈ దేశాన్ని ఎంత ప్రమాదకర స్థితిలోకి నెట్టివేస్తోందో ప్రతి భారతీయుడు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఎక్కడికక్కడ తిప్పికొట్టడానికి సిద్ధపడాలి.

రచయిత దేవనూరు మహదేవ తన పుస్తకంలో చెప్పిన అంశాలు టూకీగా చెప్పుకోవాలంటే... అవి ఇలా ఉంటాయి...

1. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని నెలకొల్పాలని ఆరెస్సెస్ ఆరాటపడుతూ ఉంది.

2. కుల మతాల ప్రసక్తి పక్కన పెట్టి మనుషులంతా ఒక్కటే అనే అభిప్రాయం దేశ పౌరుల్లో కలగకుండా చేయాలని ప్రయత్నిస్తోంది. నిచ్చెన మెట్ల కుల సంస్కృతిని పునరుద్ధరించాలని ఆరాటపడుతూ ఉంది.

3. స్త్రీలను దళితుల జాబితాలో చేర్చి, వారి హక్కుల్ని కాలరాయాలని చూస్తోంది.

4. అభివృద్ధి నిరోధకంగా, ఆధునిక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని, భూత వైద్యాన్ని, క్షుద్ర పూజల్ని వాస్తు, జ్యోతిష్యం, పునర్జన్మల్ని, పాపపుణ్యాల్ని సజావుగా పెంచి పోషించాలని ఆరెస్సెస్, దాని ఉప సంస్థలు, సంఘాలు కలలు కంటున్నాయి. ఆరెస్సెస్ సంతానాలు సుమారు యాభై దాకా ఉన్నాయి. నలభై సంస్థల వివరాలు ప్రజలకు అందుబాటులో కొచ్చాయి. అందులో బీజేపీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి), హిందూ జాగరణ్ మంచ్, విశ్వ హిందూ పరిషత్, సంస్కార భారతి, భజరంగ్ దళ్, శ్రీరామసేన, ధర్మ సంసద్ - ఇలా అనేకం! ఇవన్నీ పాతికేళ్ళకు ముందే ఏర్పడ్డ ఆరెస్సెస్ పిల్ల సంస్థలు. ఇప్పటికి వీటి సంఖ్య ఎన్ని రెట్లు పెరిగాయో లెక్కతేలలేదు.

5. వీటితో ఈ దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రచయిత దేవనూరు మహదేవ హెచ్చరించారు. ఎందుకంటే ఈ సంస్థల సభ్యులందరూ ఆరెస్సెస్ చేతిలో కీలుబొమ్మల్లా ప్రవర్తిస్తారు తప్ప, స్వంత మెదడు ఉపయోగించరు. "తమ సభ్యులకు అసలు వివేచనా శక్తే అక్కరలేదు" అని గోల్వాల్కర్ 16 మార్చి 1954న వార్ధాలో చేసిన ప్రసంగంలో అన్నారు.

6. సెక్యులర్, ఫెడరల్ అనే పదాలే వీరికి రుచించవు. వాటిని నాశనం చేయడమే ఆరెస్సెస్ వారి జీవిత ధ్యేయం!

7. ముస్లిం, క్రైస్తవ మైనార్టీలు వారి ఉనికిని వారు కాపాడుకోకుండా అడ్డుపడాలి. వారిని నాశనం చేయాలి. లొంగిపోయి హిందుత్వను స్వీకరించి, బానిసల్లా పడి ఉండటానికి సిద్ధపడితే.. సరే. ఉండొచ్చు.

8. జర్మన్ నియంత హిట్లర్ పోకడల్ని తు.చ. తప్పకుండా పాటించాలని, తమ హిందుత్వ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని, ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని వారి కోరిక!

9. మొదట హిందీని దేశమంతా పులిమి, తర్వాత సంస్కృతాన్ని తీసుకురావాలని వారి ఆరాటం! గాయత్రీ మంత్రాన్ని పార్లమెంట్‌లో ప్రార్థనాగీతం చేయాలి. వాస్తు, జ్యోతిష్యంతో పాటు భూత వైద్యాన్ని, క్షుద్రపూజల్ని కూడా విశ్వవిద్యాలయాల్లో కోర్సులుగా చేయాలి. పౌరోహిత్యం, కర్మకాండ కూడా అధ్యయన అంశాలుగా మార్చాలన్నది ఆరెస్సెస్ నిర్ణయం.

10. సావర్కర్‌ను దేశభక్తుడిగా చేయాలి. విషం కక్కే అతని ఉపన్యాసాల్ని విద్యార్థులకు పాఠ్యాంశాలుగా పెట్టాలి. గాంధీ హత్యకు కారకుడైన గాడ్సేను పరమదేశ భక్తుడిగా గౌరవించుకోవాలి!



> ఓటర్లను డబ్బుతో కట్టిపడేయాలని, ఇతర పార్టీలవారిని డబ్బు - పదవుల ఆశతో లొంగదీసుకోవాలని ఆరెస్సెస్ తీవ్రంగా కృషి చేస్తోంది. దేశంలోని ఎన్నో రాష్ట్రాలలో, సజావుగా నడిచే ప్రభుత్వాల్ని కూలగొట్టి అధికారం చేజిక్కించుకున్న వైనం మనం గత 7,8 ఏండ్లుగా చూస్తూనే ఉన్నాం. దేశంలోని వివిధ రాష్ట్రాలలో మూడు రకాల పార్టీలు అధికారంలో ఉన్నాయి. 1. ఒకే వ్యక్తి నియంత్రించే పార్టీలు, 2. ఒకే కుటుంబం నియంత్రించే పార్టీలు 3. రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన సంఘాలతో ఏర్పడ్డ పార్టీలు. వీటిలో అత్యంత ప్రమాదకరమైంది ఈ మూడోరకం.

ఓటర్లను డబ్బుతో కట్టిపడేయాలని, ఇతర పార్టీలవారిని డబ్బు - పదవుల ఆశతో లొంగదీసుకోవాలని ఆరెస్సెస్ తీవ్రంగా కృషి చేస్తోంది. దేశంలోని ఎన్నో రాష్ట్రాలలో, సజావుగా నడిచే ప్రభుత్వాల్ని కూలగొట్టి అధికారం చేజిక్కించుకున్న వైనం మనం గత 7,8 ఏండ్లుగా చూస్తూనే ఉన్నాం. దేశంలోని వివిధ రాష్ట్రాలలో మూడు రకాల పార్టీలు అధికారంలో ఉన్నాయి. 1. ఒకే వ్యక్తి నియంత్రించే పార్టీలు, 2. ఒకే కుటుంబం నియంత్రించే పార్టీలు 3. రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన సంఘాలతో ఏర్పడ్డ పార్టీలు. వీటిలో అత్యంత ప్రమాదకరమైంది ఈ మూడోరకం. రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) చేతిలో కీలుబొమ్మ బీజేపీ. ఆ పార్టీకి గానీ, ఆ నాయకులకు గానీ స్వయం ప్రతిపత్తి ఉండదు.

ఆరెస్సెస్ ఆదేశానుసారం బీజేపీ నాయకులు నడుచుకుంటూ ఉంటారు. ప్రజా సంక్షేమం పట్టించుకోరు. అందుకే ప్రజలు తిరగబడి కర్నాటకలో బీజేపీకి బుద్ధిచెప్పారు. భారతదేశంలో ద్రవిడ, ఆర్య, ఇస్లాం, క్రైస్తవ రక్తాలన్నీ వేరు చేయలేనంతగా కలిసిపోయాయి. అలాంటప్పుడు ఇంకా ఆర్య ఔన్నత్య సిద్ధాంతాన్ని పట్టుకుని రోగగ్రస్తమైన ఆరెస్సెస్‌కు - తగిన చికిత్స చేయడం తప్పనిసరి అని రచయిత దేవనూరు మహదేవ చెపుతున్నారు. ఈ దేశంలోనే పుట్టి, దేశ దేశాలకు విస్తరించిన బౌద్ధ, జైన, సిక్కు, లింగాయత జీవన విధానాల్ని బలవంతంగా చాతుర్వర్ణాలలో కలిపి, తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని ఆరెస్సెస్ అహర్నిశలు శ్రమిస్తోంది. చారిత్రక కట్టడాల, నగరాల పేర్లు మార్చడం, పాఠ్యాంశాల్లోంచి చరిత్ర, సైన్సు అంశాల్ని తొలగించడం ఒక బుద్ధితక్కువ పని అయితే, ఆదివాసుల, మూలవాసుల పేరు కూడా మార్చి - వారికి 'వనవాసి' అని నామకరణం చేసింది. సింధూనాగరిక పేరు మార్చి 'సరస్వతి నాగరికత'గా వ్యవహరిస్తోంది. దీని ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే సామాన్య పౌరులు వివేకవంతులు కావాలి. వైజ్ఞానిక అవగాహనతో నిర్ణయాలు తీసుకోవాలి!

కర్నాటకలో ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా పనిచేసి, అధికార బీజేపీని ఓడించినట్టుగా మనకు అనిపిస్తుంది (మే 2023) కానీ, అక్కడ క్షేత్రస్థాయిలో అనేక ప్రజా సంఘాలు - మతతత్వ పార్టీని మట్టుబెట్టాలన్న నినాదంతో ఇల్లిల్లూ, వీధి వీధి తిరిగి ప్రచారం చేశాయి. ఇప్పుడు ఫలితాలు మన కళ్ళముందే ఉన్నాయి. దీన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలలో కూడా జనాన్ని ఆలోచింపజేసే కార్యక్రమాలు బాధ్యత గల పౌరులు, సమూహాలు, సంఘాలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే సామాన్యులు వివేకవంతులు కాక తప్పదు. ప్రతి ఒక్కరూ యదార్థాల్ని గ్రహించే శక్తిని పెంచుకోకతప్పదు. మరో మతం, మరో ఆలోచనా ధోరణీ లేకుండా భారతీయులందరినీ 'హిందుత్వ' గొడుగులోకి లాక్కోవాలని ఆరెస్సెస్ పన్నిన కుట్రను భగ్నం చేయాల్సి ఉంది. ఆరెస్సెస్ - బీజేపీల ఆలోచనా ధోరణి ఈ దేశ సమగ్రతకు ప్రమాదమని హెచ్చరించారు రచయిత దేవనూరు మహదేవ.

విచ్ఛిన్నతే దెయ్యం! ఐక్యతే దైవం!!

అన్న సూక్తిని జీర్ణించుకుని, వ్యక్తులు, సమూహాలు, ఎన్‌జీఓలు, స్త్రీలు, పురుషులు ఇతర రాజకీయ పార్టీలు అన్నీ సంఘటితమై ఆరెస్సెస్ దుర్మార్గాల్ని అడ్డుకోవాల్సి ఉంది. అంతకన్నా మరో మార్గం లేదు. ప్రజాస్వామ్య బద్ధంగానే బీజేపీకి అధికార పీఠం అందించిన ఈ దేశ ప్రజలు, మళ్ళీ ప్రజాస్వామ్య బద్ధంగానే దాన్ని గద్దె దించాల్సిన అవసరం వచ్చింది. అందుకు ఈ దేశ ప్రజలు సమాయత్త మవుతున్నారు.

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



కర్నాటకలో పారని మోడీ 'విద్వేష' మంత్రం

కర్నాటక ఎన్నికల ఫలితాలు వచ్చి పదిహేను రోజులు అవుతున్నా దేశంలో చర్చ మాత్రం తగ్గడం లేదు. దానికి ప్రధాన కారణం బీజేపీ ఓడటం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం. ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీ, అమిత్ షాల నాయ కత్వంలోని బీజేపీని గద్దెదించి ప్రతిపక్ష కాంగ్రెస్‌కు పట్టం కట్టడం శుభపరిణామం. ప్రధాని మోడీ సహా కమలం పార్టీ అగ్రనాయకులు అందరూ కర్నాటకలో ఊరూరా కలియదిరిగి వందలాది రోడ్ షోలు నిర్వహించినా ప్రజలు ఓటుతోనే బుద్ధిచెప్పారు. సమగ్రాభివృద్ధి జరగాలంటే డబుల్‌ఇంజన్ సర్కారుకు ఓటేయాలని కోరినా ప్రజలు తిరస్కరించారు. కమలం పార్టీకి కేవలం 66సీట్లు అనుగ్రహించి కాంగ్రెస్‌కు 135 స్థానాలు కట్టబెట్టారు. ఇది ప్రజల లౌకికతత్వానికి నిదర్శనం. బీజేపీ ఏలుబడిలో అవినీతి పరాకాష్టకు చేరి పేదలు, రైతులు, మధ్యతరగతి బతుకులు భారమ య్యనడంలో ఎలాంటి సందేహం లేదు. '40శాతం కమీషన్ల అవినీతి ప్రభుత్వంగా బొమ్మై పాలన' ఖ్యాతి గడిం చింది. మంత్రులు శాసనసభ్యులు అధికారులు ప్రతి పనికీం కమీషన్లు గుంజుతున్నారని కాంట్రాక్టర్ల సంఘం ప్రధాని మోడీకి కేంద్ర రాష్ట్ర నేతలకు ఫిర్యాదు చేసినా అవినీతి ఆగలేదు. కమీషన్ల ఒత్తిడులకు తాళలేక ఓ ప్రముఖ కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకావడంతో అందుకు బాధ్యుడు అయిన ప్రజా పనుల శాఖా మంత్రి ఈశ్వరప్ప రాజీనామా చేయక తప్పలేదు. 'నేను తినను... తిననివ్వను' అని గంభీర ప్రకటనలు చేసిన మోడీ గానీ, బీజేపీ అగ్ర నాయకులు గానీ కర్నాటకలో అవినీతి అవధులు దాటుతున్నా నిరోధించే ప్రయత్నాలు చేయలేదు. పైగా ప్రధాని మోడీ ఈశ్వరప్పకు స్వయంగా ఫోన్ చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని బుజ్జగించడం ప్రజలకు నచ్చలేదు. ప్రముఖ లింగాయత నేత యడ్యూరప్పను 75ఏండ్లు నిండాయనే సాకుతో సీఎం పదవినుండి తప్పించడం కూడా తక్కువ సీట్లు రావడానికి ఓ కారణంగానే చెప్పొచ్చు. మాజీ ముఖ్య మంత్రి జగదీష్ శెట్టర్, ఉపముఖ్యమంత్రి లక్ష్మన్ సవదిలకు కమలం టిక్కెట్లు నిరాకరించడం లింగాయతులలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. వారిరువురూ కాంగ్రెస్‌లో చేరడం హస్తం పార్టీకి లాభించింది. కాంగ్రెస్ 46మంది లింగాయతులకు టిక్కెట్లు ఇవ్వగా 39మంది విజయం సాధించారు.



పతకమూరు దామోదర్ ప్రసాద్

కర్నాటక జనాభాలో 17శాతం ఉండి 100 శాసనసభా స్థానాలలో గెలుపోటములు నిర్ణయించ గల లింగాయతులలో మోడీ అమిత్ షా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ల నిర్వాకం వల్లనే లింగాయతులలో అసంతృప్తి పెరిగి వారు గణనీయంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గారనే విమర్శలు వెల్లువెత్తాయి. మోడీ - అమిత్ షా ఆదేశాల మేరకే శెట్టర్- సవది వంటి ప్రముఖులకు టికెట్‌లు ఇవ్వలేదని బి.ఎల్. సంతోష్ బహిరంగ ప్రకటన చేయడంతో కమలం పార్టీలో లింగాయతుల ప్రాముఖ్యతను తగ్గించడానికి పతకం ప్రకారం ప్రయత్నాలు జరుగున్నాయనే అనుమానాలు వారిలో బలపడి కాంగ్రెస్ వైపు మళ్ళడం ఆరంభమైనదని అంటున్నారు. అదీ గాక పీష్వా (మరాఠా)బ్రాహ్మణుడైన ప్రహ్లాద్ జోషికి సీఎం పదవి కట్టబెట్టి బి.ఎల్ సంతోష్ ద్వారా కర్నాటకలో పట్టు బిగించి పెత్తనం చేయడం అధిష్టానం ఆంతర్యమని మాజీ సీఎం హెచ్.డి కుమారస్వామి ప్రకటించడం సంచలనం రేపింది. లింగాయతులు గణనీయంగా కాంగ్రెస్ వైపు ఉండటం వల్లనే ఇన్ని సీట్లతో హస్తం పార్టీకి ఘన విజయం సాధ్యమైంది. అదీగాక కమలనాథులు ప్రజల రోజువారీ జీవిత సమస్యలను, పేదరికం, ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, సేద్యపురంగ దుస్థితిని పట్టించుకోకపోవడం వాటిని పరిష్కరించే ప్రయ త్నాలు చేయకపోవడం జనాగ్రహానికి కారణమయ్యాయి. ఉమ్మడి పౌరస్మృతి, పౌర పట్టిక అమలు వంటి వాటిని ఎన్నికల హామీగా ఇస్తూ మతపర భావోద్వేగాలను ప్రేరేపించి జనవిభజన ద్వారా రాజకీయలబ్ధి పొందాలనే ప్రయ త్నాలు జనానికి రుచించలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా భజరంగ్‌దల్‌ను నిషేదిస్తామని తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొ నడం, ఐదు పథకాలకు సంబంధించిన ఇచ్చిన హామీలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. మోడీ ప్రభుత్వం ధనపతులకు, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేదలు, రైతులు, కార్మికులను నిర్లక్ష్యం చేస్తోందని ప్రజలు గ్రహించడమే బీజేపీపై జనాగ్రహానికి ప్రధాన కారణం. ఇది రాబోయే ఎన్నికల్లో దేశానికి ఒక దిక్సూచిగా నిలవాలి.

వెలుగులు లేని విఓఏల జీ(వి)తాలు

'సమైఖ్య రాష్ట్రంలో పాలనెలా ఉందో మనం చూసినం. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నం. ఇగ నాటి పరిస్థితులు మారాలే. అందుకే తగిన చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగానే గ్రామీణాభివృద్ధి పరిపుష్టికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. డ్వాక్రా మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగవ్వాలె. రాష్ట్రంలో మహిళా సంఘాలు బాగా నడుస్తున్నాయి. మంచి పేరొచ్చింది. మహిళా సంఘాలకు వారధులుగా ఉన్న ఐకెపి విఓఏల కష్టాన్ని గుర్తించాం. అన్ని రకాలుగా వారిని ఆదుకుంటాం'. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్ల కింద చెప్పిన మాట. ఆయన చెప్పిన మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయింది. వీఓఏల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో గ్రామ స్థాయిలో సుమారు 18 వేల మంది విఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) పని చేస్తున్నారు. 19 ఏండ్ల నుంచి గ్రామాల్లో మహిళల అభ్యున్నతికి పాటు పడుతున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. లోన్లు ఇప్పించి, తిరిగి సక్రమంగా చెల్లించే విధంగా కృషి చేస్తున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తుంటారు. స్వయం సహాయక గ్రూపుల (ఎస్‌హెచ్‌జి) ప్రత్యక్ష మీటింగ్‌లు పెట్టి, ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను విజయవంతం చేయడంలో వీఓఏల పాత్ర కీలకం.కానీ వీరి కష్టాలను ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయం.



ఎస్.వి. రమ

గౌరవం లేని వేతనం

19 ఏండ్లుగా గ్రామీణ పేదరిక నిర్మూలనా పథకం (సెర్ప్)లో భాగంగా ఐకెపి విఓఏలు శ్రమిస్తున్నారు. అయినా వీరికి గౌరవ వేతనం పేరుతో రూ.3,900 మాత్రమే చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నది. ఇది అన్యాయం. సగటున రోజుకు రూ.130లతో ఆ కుటుంబం ఎలా బతకగలదో ప్రభుత్వం ఆలోచించాలి. చాలీచాలని వేతనంతో సమయానికి తిన్నా తినకపోయినా సామర్థ్యానికి మించిన పనులన్నీ నిరాటంకంగా చేస్తున్నారు. విఓఏలపై పని ఒత్తిడి ఎక్కువ. నిర్దేశించిన పనితో పాటు అనేక రకాల పనులు వీరే చేయాలి. అయినా ఉన్నతాధికారుల సూటిపోటి మాటలతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. 'క్షణం తీరిక లేదు. దమ్మిడి ఆదాయం లేద'న్న చందంగా వీరి బతుకులు తెల్లారుతున్నాయి. గొర్రె తోక బెత్తెడు పారితోషకాలతో కుటుంబ పోషణ భారంగా మారింది. 'తాను, తన బిడ్డ ఓ పూట తింటూ పస్తులుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాప కాలేజీ ఫీజులు కూడా కట్టుకోలేక పోతున్నామంటూ ఓ..విఓఏ కన్నీళ్ళ పర్యంతమైంది. స్వరాష్ట్రంలోనూ మాకీ గతేంటనీ మరో వీఓఏ ఉద్వేగానికి గురైంది. ఇప్పటికైనా జీతాలు పెంచకపోతే మా బతుకులు అగమ్య గోచరమేనని ఆవేదన వ్యక్తం చేసింది. వాళ్ళు చేస్తున్న కష్టాన్ని పై అధికారులు, ప్రభుత్వం గుర్తించిందో లేదో కానీ... స్వయం సహాయక గ్రూపు మహిళలు మాత్రం గుర్తు పెట్టుకుంటున్నారు. చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఉంటామని భరోసా ఇస్తున్నారు.

విసిగిపోయిన విఓఏలు

చాలీచాలని వేతనాలతో... అష్టకష్టాలతో ఐకెపి విఓఏలు విసిగిపోయారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం ముందు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. తొమ్మిదేండ్లుగా సెర్ప్ అధికారులను, ప్రభుత్వానికి తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) విజ్ఞప్తులు చేసింది. వారితో రాయభారాలు జరిపింది. విఓఏల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదు. దీంతో పరిష్కారం కోసం శాంతియుత నిరసనలు చేపట్టారు. మార్చి నెలలో మూడు రోజుల పాటు టోకెన్ సమ్మె నిర్వహించారు. అయినా సర్కార్ పెడచెవిన పెట్టింది. అనివార్యమైన పరిస్థితుల్లోనే సమ్మె నోటీస్ ఇచ్చింది. ఏప్రిల్ 17 నుండి చట్టబద్ధంగా తెలంగాణ సాధన స్ఫూర్తితో ఐకెపి విఓఏలు సమ్మె కొనసాగిస్తున్నారు. ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. ఇవేవీ గొంతెమ్మ కోర్కెలేమీ కావు. కష్టపడే వారు అడిగే కనీస హక్కు. ఇవే డిమాండ్లతో ఐకెపి విఓఏలు 39 రోజులుగా నిరాటంకంగా సమ్మె కొనసాగిస్తున్నారు. తమ చంటి పిల్లలతో పాటు వచ్చి టెంట్‌లో ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉండి నిరసన తెలుపుతున్నారు. 'మా అమ్మకు కనీస వేతనం ఇవ్వండి అంకుల్' అంటూ సీఎం కేసీఆర్‌నుద్దేశించి ఆ చంటి పిల్లలు దీనంగా అడుగుతున్నారు. ఆ దృశ్యాలు మనసున్న వారినెవరినైనా కదిలిస్తుంది.



బెదిరింపులు - అదిరింపులు - నిర్బంధం

రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది కార్మికుల ప్రత్యక్ష ప్రమేయంతో సమ్మె జరుగుతుంది. అయితే కొందరు విచ్ఛిన్నకర శక్తులు సమ్మెపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. ఉద్యోగాలు ఊడిపోతాయని బెదిరిస్తున్నారు. మా మాట వినకపోతే మీ సంగతి చూస్తామంటూ బెదిరిస్తున్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసి విఓఏల జీవితాల్లో మట్టికొట్టాలని ప్రయత్నిస్తున్నారు. వారి సమస్యలు ఇదిగో పరిష్కరిస్తామంటూ, అదిగో చేస్తున్నామంటూ మభ్యపెట్టిన కొన్ని సంఘాల నేతల అసలు రూపం బయటపడటంతో అగ్గి మీద గుగ్గిలమైపోతున్నారు. దీంతో వీరి సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకుంటేనే మంచిదని నలుదిక్కులా మొక్కుకుంటున్నారు. మరోపక్క 22వ తారీఖున శాంతి యుతంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించారు. లాఠీఛార్జీ చేశారు. కేసులు పెట్టారు. విఓఏ నాయకులను బెదిరింపులకు గురి చేశారు. అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మనసు పెట్టి ఆలోచించాలి

మోడీ ప్రభుత్వ విధానాల వల్ల అన్ని నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే చెబుతుంది. నిజమే.. ఆ విధానాల వల్ల సహజంగానే కార్మిక, కర్షక ఇతర అన్ని వర్గాలపై ఆ ప్రభావం పడుతుంది. అంతంత మాత్రం పారితోషికాలాయే... ఆ గౌరవ వేతనంలో సంసారాన్ని నెట్టుకురావడం ఎలా సాధ్యం ? ఎలాగో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి మనసూ లేదూ... ప్రజలు బాధపడుతున్నారన్న మానవత్వం అంతకన్నా లేదు. మోడీ సర్కార్‌కు భిన్నంగా ఉన్నామంటూ నిరూపించుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే కదా! ఆకాశమంత ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని నగర నడిబొడ్డులో పెట్టారు. సచివాలయానికి ఆ సమతామూర్తి పేరును నామకరణం చేశారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచనలపై పలురకాల చర్చ సాగుతోంది. మోడీ ప్రభుత్వ నియంతృత్వ విధానాలు (మనుధర్మ నీతి, నియమాలు) గజ్జె కట్టి నాట్యం చేస్తున్న తరుణంలో, కార్మిక హక్కులనే హరించి వేస్తున్న కాలంలో అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ పరిరక్షణ, ఆ స్ఫూర్తి చర్చలోకి తీసుకురావడం ఆహ్వానించ దగిందే. అయితే ఇప్పటికే నూతనంగా నిర్మితమైన డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి విఆర్ఏ, జెపిఎస్, ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించి తమ మాట నిలబెట్టుకున్నారు. ఇది కూడా హర్షించ తగినదే. వారితో పాటు అత్యంత పేదరికంలో జీవిస్తూ, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించడం కూడా మన సర్కార్ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేరుస్తున్నదని నమ్ముదాం. లేదంటే..ఉద్యమాలే శరణ్యం.

> మోడీ ప్రభుత్వ విధానాల వల్ల అన్ని నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే చెబుతుంది. నిజమే.. ఆ విధానాల వల్ల సహజంగానే కార్మిక, కర్షక ఇతర అన్ని వర్గాలపై ఆ ప్రభావం పడుతుంది. అంతంత మాత్రం పారితోషికాలాయే... ఆ గౌరవ వేతనంలో సంసారాన్ని నెట్టుకురావడం ఎలా సాధ్యం ? ఎలాగో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి మనసూ లేదూ... ప్రజలు బాధపడుతున్నారన్న మానవత్వం అంతకన్నా లేదు. మోడీ సర్కార్‌కు భిన్నంగా ఉన్నామంటూ నిరూపించుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే కదా!

సెల్:9490098899

పోషకాలుండే మునగాకు...

సహజంగా ములక్కాయలను కూరగానో, సాంబారులోనో ఉపయోగిస్తాం. అందరూ వీటిని ఇష్టంగా తింటారు కూడా. వీటి వల్ల అనేక ప్రయోజనాలున్నాయని మనకు తెలుసు. కానీ ములక్కాయలతో పాటు మునగాకులోనూ అనేక ఔషధ గుణాలు ఉన్నాయని చాలా మందికి తెలియదు. మునగాకుతో వంటలు ఎక్కువగా గ్రామాలలో చేస్తుంటారు. వీటి గురించి మన అమ్మమ్మలకు, నాయనమ్మలకు తెలుసు. ఇప్పుడు ఇందులోని ఔషధ గుణాల గురించి మనమూ తెలుసుకుందాం...

- కాల్షియం, ఫైబర్, ఐరన్ మునగాకులో పుష్కలంగా ఉంటాయి. మరే ఇతర ఆకుకూరల్లోనూ మనకు లభించని ఏ, సి విటమిన్లు ఇందులో ఉంటాయి.
- కాల్షియం అధికంగా ఉండడం వల్ల ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఫైబర్ అధికంగా ఉండడం వల్ల బరువు తగ్గడంలో సహాయ పడుతుంది.



- హై బీపీ, లో బీపీలను అదుపు చేయడం లోనూ మునగాకు పాత్ర ప్రధానమైనది.
- కీళ్ళ నొప్పులు ఉన్న వాళ్ళు మునగాకు ఆహారంతో పాటు తీసుకుంటే మంచి ఫలితం వుంటుంది.
- గర్భిణీలను రక్తహీనత నుండి కాపాడుతుంది. పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది.
- రక్తంలో ఎర్ర రక్తకణాలను పెంచడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్ లెవల్‌ని కంట్రోల్ చేస్తుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు కలిగి ఉండి చర్మ సంబంధిత ఇన్‌ఫెక్షన్‌ల నుంచి రక్షిస్తుంది.
- మూత్రంలో ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నవాళ్ళు దీన్ని తీసుకుంటే మంచిది. కిడ్నీ సంబంధ సమస్యలు ఉన్నవారు మునగాకు తీసుకోకూడదు. ఇన్ని ప్రయోజనాలున్న మునగాకును నెలలో కనీసం రెండు సార్లు తప్పక తీసుకోవాలి.

రోజంతా చురుగ్గా ఉండాలంటే...

మహిళలు ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం పడుకునే వరకు పనులు చేస్తూనే ఉంటారు. దీని వల్ల అలసట తీవ్రంగా ఉంటుంది. కొందరు కొంచెం పని చేసే సరికి అలిసిపోతే, మరికొందరు సాయంత్రం అయ్యేసరికి నీరసించి పోతారు. అయితే రోజంతా అలసి పోకుండా చలాకీగా పని చేయాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవేటంటే...



- ఉదయం లేవగానే గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం పిండి అందులో ఒక స్పూన్ తేనె కలిపి తీసుకుంటే రోజంతా చలాకీగా ఉంటుంది.
- ప్రతిరోజూ సాధ్యమైనంత వరకు పండ్లు, పండ్ల రసాలు తాగితే శరీరానికి మంచిది.
- బీట్‌రూట్, క్యారెట్, క్యాబేజీ, కాకర వంటి వాటిలో ఏదో ఒకదాన్ని జ్యూస్‌గా తీసుకుని తాగితే మేని కాంతి పెరుగుతుంది.
- పగలైనా రాత్రయినా ఎప్పుడూ ఓ నిర్ణీత సమయంలో భోజనం చేయడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.
- ఆహార పదార్థాల్లో ఉప్పు తక్కువగా ఉండాలి. స్వీట్లు ఎక్కువ తినకూడదు.
- పడుకునే ముందు గ్లాసు పాలలో తేనె వేసుకుని కానీ, ఏదైనా ఓ పండు కానీ తింటే హాయిగా నిద్రపడుతుందంటున్నారు.

మివీ బ్రాండ్ మిధుల



> అనుకున్నది సాధించే శక్తి సామర్థ్యాలు ఆమె సొంతం. చిన్ననాటి నుంచి చదువులో రాణించారు. గొప్ప క్లాసికల్ డ్యాన్సర్ పేరు తెచ్చుకొని కళలోనూ తానేంటో నిరూపించుకున్నారు. మొత్తానికి ఆమె గెలుపుకి కేరాఫ్ అడ్రస్. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనటానికి చక్కటి ఉదాహరణ. విదేశాల్లో మంచి ఉద్యోగాన్ని విడిచి స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల వ్యాపారం ప్రారంభించారు. అలుపెరుగని కృషి, పట్టుదల, నైపుణ్యం, క్రమశిక్షణతో పారిశ్రామిక రంగంలో విజయాలు సాధిస్తున్నారు. ఎన్నో అవార్డులను అందుకున్నారు. ఆమే ప్రముఖ పారిశ్రామికవేత్త **మిధుల దేవభక్తుని...**

మిధుల ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జన్మించారు. ఆమెకు చెల్లి, సోదరుడు ఉన్నారు. చిన్నతనం నుంచే ప్రతీది నేర్చుకోవాలి, సాధించాలనే పట్టుదల. రెండేండ్ల వయసులోనే క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకునేందుకు పక్కింటికి వెళ్లేవారు. 8వ తరగతి నాటికే భవిష్యత్తుపై ఒక స్పష్టత వచ్చేసింది. ఇదే ఆమెను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్శిటీ నుండి కంప్యూటర్ సైన్స్, ఫ్లోరిడా స్టేట్ యూనివర్శిటీ నుండి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసే వరకు తీసుకువెళ్లింది. డ్యాన్స్‌లో డిప్లొమా కూడా చేసారు.

సవాళ్లను స్వీకరిస్తూ...

ఆమె అసాధారణ ప్రయాణంలో అభిరుచి ప్రధానమైనది. మిధుల ఎప్పుడూ కంప్యూటర్ సైన్స్‌లో కొత్త ఆవిష్కరణలతో నిమగ్నమై ఉంటారు. సవాళ్ళను స్వీకరిస్తూ అభివృద్ధి చెందుతున్నారు. వ్యాపారం ప్రారంభించక ముందు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో మంచి జీతంతో అనేక ఉద్యోగాలు చేశారు. అయితే భారతదేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో ఖాళీని పూరించడానికి రిస్క్ తీసుకున్నారు. 8 నెలల R&D తర్వాత, Mivi ప్రారంభించారు. 'వ్యాపారంపై మక్కువ లేకపోతే మార్కెట్‌లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ఏ పనైనా చేసే ముందు, ఆ పని పట్ల ఇష్టం ఉండాలి' అంటారు మిధుల.

చురుకైన ఆలోచనలతో...

మిధుల ప్రస్తుతం మివీలో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, కో-ఫౌండర్. ఆమే దీన్ని నడిపిస్తున్నారు, నిర్వహిస్తున్నారు. 2008లో ఆంధ్రప్రదేశ్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లోరిడా స్టేట్ యూనివర్శిటీ నుండి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ ని అభ్యసించడానికి యునైటెడ్ స్టేట్స్‌కు వెళ్లారు. ఆ తర్వాత అదే యూనివర్సిటీలో ఎంబీఏ చేశారు. సృజనాత్మక, ఆచరణాత్మకమైన చురుకైన ఆలోచనతో సమస్యలను సులభంగా పరిష్కరించడం ఆమె ప్రత్యేకం.

ప్రజలు మద్దతు ఇచ్చారు

మొదట 2011లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా తన వృత్తిని ప్రారంభించారు. ఉద్యోగాన్ని వదులుకొని 2015లో భారతదేశానికి తిరిగి వచ్చారు. అక్టోబర్ 2015లో భర్త విశ్వనాథ్‌తో కలిసి మివీకి పునాది వేశారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో భారతీయ మార్కెట్‌కు నాణ్యమైన ఉత్పత్తులను పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'సంతోషకరమైన కస్టమర్ కంటే మీ ఉత్పత్తిని ఎవరూ బాగా ప్రచారం చేయలేరు' అంటారు ఆమె. అంతర్జాతీయ బ్రాండ్ కంటే మెరుగ్గా, దృఢంగా ఉండే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు స్థానికంగా నిర్మించగలమని నిరూపించారు. ప్రజలు కూడా తమకు మద్దతు ఇచ్చారని, రాబోయే కొన్నేండ్లలో దేశంలో ఎలక్ట్రానిక్స్ రూపురేఖలు మారబోతున్నాయని ఆమె చెపుతారు.



అభివృద్ధి బాటలో...

బ్లూటూత్, హెడ్‌ఫోన్‌లు, TWS ఇయర్‌బడ్‌లు మొదలైన ఆడియో ఉత్పత్తుల తయారీని ప్రారంభించి, మొదటి భారతీయ కంపెనీలలో హైదరాబాద్ ఆధారిత యాక్సెసరీస్ బ్రాండ్‌లో మివీ ఒకటిగా నిలిచింది. వీటితో పాటు మివీ భారతదేశంలో ధరించగలిగిన వస్తువుల మార్కెట్‌లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తుంది. భారతదేశంలో కూడా స్మార్ట్‌వాచ్‌లను తయారు చేస్తే కొద్దిమందిలో ఒకటిగా ఉంటుంది. "మేము భారతదేశంలో ఉత్పత్తులను తయారు చేయాలని అనుకున్నపుడు అందరూ మమ్మల్ని పిచ్చివాళ్లమనుకున్నారు. నిజానికి విశ్వనాథ్‌కి పిచ్చెక్కించిన మొదటి వ్యక్తి నేనే. కానీ త్వరలోనే గొప్ప స్థాయికి వెళుతుందని తేలింది" అని అంటున్నారు.

మహిళా ఉద్యోగులతో సఖ్యత

> మిధుల తన కార్యాలయంలోని సిబ్బంది యోగక్షేమాలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటారు. ఇక మహిళా ఉద్యోగులను ఎంతో ఆదరిస్తారు. మహిళలను గౌరవిస్తూ, ప్రోత్సాహిస్తారు. 'నేను మా అమ్మను మాత్రమే కాకుండా, అమ్మమ్మ, అత్తమామలు, వివిధ రంగాల్లో ఎంతో కష్టపడి బాధ్యతలను నిర్వహించే స్త్రీ మూర్తులకు, మరెన్నో అద్భుతాలు సృష్టించే గృహిణులకు, వారి కుటుంబాల కోసం తమ జీవితాలను త్యాగం చేస్తున్న వారిని గౌరవిస్తాను. ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నాను' అంటూ మహిళల పట్ల తన విధేయతను చూపిస్తారు.

80 శాతం మహిళలే...

ఐదేండ్ల కిందట రోజుకు 20-30 ఆర్డర్‌లను పొందిన మివీ ఇప్పుడు దేశంలోని ఆడియో విభాగంలో ప్రముఖ ప్లేయర్‌గా మారింది. హైదరాబాద్‌లోని ఎంఐవీఐ ప్లాంట్ (అవిష్కరణ్ ఇండస్ట్రీస్)లో 1500 మంది ఉద్యోగులు ఉన్నారు. అందులో 80శాతం మంది మహిళలే. మివీ భారతదేశం అంతటా టైర్ 1 నుండి టైర్ 2, టైర్ 3 నగరాలకు తన ఉనికిని విస్తరించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. 2015 నుంచి పక్కా ప్రణాళిక, రూపకల్పనతో మా బ్రాండ్ అభివృద్ధి చెందుతూనే ఉంది. దేశంలో అత్యంత తక్కువ ధరలకు అత్యుత్తమ నాణ్యతను అందించడం మా విజయ రహస్యం. 15 ఉత్పాదక మార్గాలు, 1500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులతో మివీ నేడు రోజుకు 40,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను తయారు చేస్తుంది.

వైవిధ్యాన్ని సృష్టించాలని...

'బ్రాండ్ ప్రారంభమైన ఆరేండ్లలో భారతదేశ స్వదేశీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ మివీ దేశంలో TWS పరిశ్రమలో 6.7 శాతం మార్కెట్ వాటాతో దేశంలోని ప్రముఖ TWS (నిజమైన వైర్‌లెస్ స్టీరియో ఇయర్‌బడ్స్) బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది. కంపెనీ ఇటీవలే స్మార్ట్ వేరబుల్స్ కేటగిరీలోకి ప్రవేశించింది. గేమింగ్ కేటగిరీలోకి ప్రవేశించే ప్రణాళిక కూడా ఉంది' అంటారు మిధుల. అలాగే హైదరాబాద్‌లోని దాని తయారీ యూనిట్ నుండి వచ్చే అధిక నాణ్యత 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను పరిచయం చేస్తూ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ల పరిశ్రమలో బ్రాండ్ ఎలా వైవిధ్యాన్ని సృష్టించాలని కోరుకుంటుందో ఆమె చెప్పారు. తమ తయారీ సామర్థ్యాన్ని పది రెట్లు పెంచాలని, 2023 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 3,000 మందికి రెట్టింపు చేయాలని ఆమె యోచిస్తున్నారు. మొదటి ఏడాదిలో మివీ సుమారు 8 కోట్ల వ్యాపారం చేసింది. ప్రస్తుతం విజయాల బాటలో నడుస్తుంది.

- ములుగు లక్ష్మీమైథిలి
9440088482



పార్లమెంట్ లో రాష్ట్రపతి అంతర్భాగం

(మొదటిపేజీ తరువాయి)

ఆహ్వానించకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారని పేర్కొన్నారు. "రాష్ట్రపతి దేశపు ప్రథమ పౌరురాలు. పార్లమెంట్‌కు అధిపతి. దేశానికి సంబంధించిన అన్ని ముఖ్యమైన నిర్ణయాలను భారత రాష్ట్రపతి పేరు మీద తీసుకుంటారు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రపతి, ఉభయ సభలు రాజ్యసభ, లోక్‌సభలతో కూడిన పార్లమెంట్‌కు దేశంలో అత్యున్నత శాసనాధికారం ఉందని, పార్లమెంట్ నిర్వహణకు కాల్, ప్రోరోగ్ చేయడానికి, లోక్‌సభను రద్దు చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 79ని ఉటంకిస్తూ, రాష్ట్రపతి పార్లమెంట్‌లో అంతర్భాగమని, అందువల్ల ప్రారంభోత్సవానికి దూరంగా ఉండకూడదని తెలిపారు. పిటిషనర్ ప్రకారం, ఇది లోక్‌సభ సెక్రెటేరియట్‌లో మాల్‌ప్రాక్టీస్‌ను స్పష్టం చేసిందని, అందువల్ల ప్రకటన, ఆహ్వానాలు సరైన ఆలోచన లేకుండా ఉన్నాయని పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తారు. ప్రధాని సలహాతో ఇతర మంత్రులను రాష్ట్రపతి నియమిస్తారు. గవర్నర్లు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కాగ్, యుపిఎస్సీ చైర్మన్, సిఈసి, ఫైనాన్షియల్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. అలాంటి రాష్ట్రపతిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించకుండా లోక్‌సభ సెక్రెటేరియట్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది' అని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అక్రమం, ఏకపక్షం, అధికార దుర్వినియోగం, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో లోక్‌సభ సెక్రెటేరియట్, కేంద్ర హెూం శాఖతోపాటు న్యాయశాఖను పార్టీలుగా చేర్చారు.

పవార్‌తో కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

సీఎం అరవింద్ కేజ్రీవాల్ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాల మద్దతను కూడగట్టే ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా పలు పార్టీల అధ్యక్షులను, నాయకులను కలుస్తున్న ఆయన రెండ్రోజుల పర్యటనలో భాగంగా ముంబయికి వచ్చారు. పర్యటనలో రెండో రోజు ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్‌ను కలిశారు. దక్షిణ ముంబయిలోని వై.బి చవాన్ సెంటర్‌లో వీరు సమావేశమయ్యారు. కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద ఆర్డినెన్సుపై చర్చించారు. ఈ సమావేశంలో కేజ్రీవాల్ వెంట పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ నాయకులు సంజయ్ సింగ్, ఆ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా, ఆప్ ఇతర నాయకులు ఉన్నారు. సమావేశం అనంతరం కేజ్రీవాల్, శరద్ పవార్‌లు మీడియాతో మాట్లాడారు. బీజేపీయేతర పార్టీలు కలిసి వస్తే రాజ్యసభలో ఈ ఆర్డినెన్సును ఓడించొచ్చని కేజ్రీవాల్ అన్నారు. ఈ ఆర్డినెన్సు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు అని శరద్‌పవార్ అన్నారు.

రెండ్రోజుల పర్యటనలో భాగంగా ముంబయికి వచ్చిన కేజ్రీవాల్ మొదటి రోజు(బుధవారం) మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రేను బాంద్రాలోని ఆయన ఇంటిలో కలిశారు. మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా కేంద్రంపై ఆప్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఉద్ధవ్‌ను కోరారు. తమ పార్టీ ఆప్ పోరాటానికి మద్దతిస్తుందని ఉద్ధవ్ తెలిపారు. అలాగే, ఈనెల 23న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీని కలిసిన కేజ్రీవాల్ ఆమె మద్దతను కూడగట్టారు. ఢిల్లీలో పోలీసు, శాంతి భద్రతలు మినహాయించి సర్వీసులు అక్కడ ఎన్నికైన ప్రభుత్వానికి అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఈనెల 11న తీర్పునిచ్చింది. అంతకుముందు వరకు ఈ అధికారాలు అక్కడి(ఢిల్లీ) లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) చేతిలో ఉండేవి. అయితే, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ.. ఢిల్లీలో గ్రూప్-ఏ అధికారులు, బదిలీలపై కేంద్రం అధికారం చలాయించే విధంగా ఈనెల 19న మోడీ సర్కారు ఒక ఆర్డినెన్సును తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

ఎంసెట్‌లో ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లిన అతను పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. 80 శాతం గాయాలతో ఉన్న విద్యార్థిని చూసిన ఓ వ్యక్తి ఓయూ సెక్యూరిటీ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. చైతన్యను గాంధీ ఆస్పత్రికి తరలించి అతని తండ్రికి సమాచారం అందించారు. పరిస్థితి విషమించి విద్యార్థి మృతిచెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

కేంద్రం దిగిరాకపోతే..నాలుగు రాష్ట్రాల్లోనూ కర్నాటక గతే..

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన గురువారం నాటికి 33 రోజులు పూర్తి చేసుకుంది. ఈనెల 28న కొత్త పార్లమెంట్ ఎదుట దేశ మహిళా క్రీడాకారులు తలపెట్టిన మహాపంచాయత్‌కు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఢిల్లీతో సహా ఇతర రాష్ట్రాల్లో ఆటగాళ్లు వేగంగా ప్రజల మద్దతును కూడగట్టుకుంటున్నారు. మహాపంచాయత్‌కు దేశ ప్రజలు, ముఖ్యంగా మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్, రెజ్లర్లు బజరంగ్ పునియా, వినేశ్ ఫోగట్‌తో సహా అనేక మంది అంతర్జాతీయ రెజ్లర్లు గురువారం హర్యానాలోని జింద్-నర్వానా జాతీయ రహదారి ఖట్కర్ టోల్ ప్లాజా వద్ద కిసాన్ పంచాయతీలో పాల్గొన్నారు. నిందితుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని రెజ్లర్లు పేర్కొన్నారు. మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అహంకారంతో ఉందన్నారు. న్యాయం చేయాలంటూ దేశంలోని ఆడబిడ్డలు వీధుల్లో తిరుగుతుంటే చూడలేకపోవ డానికి ఇదే కారణమని అన్నారు. క్రీడాకారుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించకుంటే రానున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటక తరహాలోనే బీజేపీ పరిస్థితి ఉంటుందని అన్నారు. ఈ పోరులో కచ్చితంగా విజయం సాధిస్తామని రెజ్లర్ బజరంగ్ పునియా అన్నారు. 28న పార్లమెంట్ ఎదుట జరిగే మహాపంచాయతీకి మహిళలు, యువత అత్యధికంగా చేరుకోవాలని భజరంగ్ అన్నారు. పూర్తి శాంతి, క్రమశిక్షణతో పాల్గొనాలని సూచించారు. మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ మాట్లాడుతూ తాను పతకం తెచ్చినప్పుడు ఇక్కడ కూతుళ్లకు ఎంతో గౌరవం ఉందని, కానీ ఇప్పుడు వీధిలో కూర్చునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన బలమైన ప్రజాప్రతినిధి కావడం వల్లే తనకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నారని విమర్శించారు. ఇది త్రివర్ణ పతాక వైభవం కోసం జరుగుతున్న పోరాటమని అన్నారు. కుస్తీ మాత్రమే కాదు, అన్ని క్రీడల్లోనూ బ్రిజ్ భూషణ్ లాంటి వారు ఉన్నారని, వారందరినీ ఏరివేయాలని, ఇందుకోసం బాధితులు ముందుకు రావాలని అన్నారు. 9053903100 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడంతో దేశంలోని ప్రతి మహిళ ఈ పోరాటంలో తమ గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు.

మూడింట ఒక వంతుకే పట్టాలా..!

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెవెన్యూ, అటవీ, కమిటీ సభ్యులతో జిల్లాస్థాయి అటవీహక్కుల (డీఎల్‌సీ) సమావేశం నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేశారు. జిల్లాలోని 332 గ్రామపంచాయతీల పరిధిలోని 726 హ్యాబిటేషన్ల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుదారుల్లో ఎస్టీలు 65,616 మంది, గిరిజనేతరులు 17,725 మంది ఉన్నారు. ఆర్‌ఎఎస్‌ఆర్ చట్టం ఆధారంగా ప్రతి హ్యాబిటేషన్లలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అనంతరం, ఆయా కమిటీల సమావేశాల్లో చర్చించిన పిదప 50,595 మంది లబ్దిదారులకు సంబంధించి 1,51,195 ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు సిద్ధం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 1,01,828 మంది 3,42,482 ఎకరాల హక్కుపత్రాల కోసం దరఖాస్తు చేశారు. మొత్తం దరఖాస్తుదారుల్లో సగం మందికి లోపే లబ్ది చేకూరనుంది. ఖమ్మం జిల్లాలో 94 పంచాయతీల్లో సర్వే చేయగా 18,487 దరఖాస్తులు 43,193 ఎకరాలకు అందగా 5,857 మందికి 9,779 ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇవ్వనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి..

రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా హక్కుపత్రాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా గిరిజనుల్లో మాత్రం ఆందోళన నెలకొంది. ఎందరికి, ఎన్ని ఎకరాలకు పట్టాలు వస్తాయనే విషయంలో సందేహాలు నెలకొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,845 గ్రామపంచాయతీల నుంచి 11,55,849 ఎకరాలకు సంబంధించి 3,94,996 క్లైయిమ్‌లు వచ్చాయి. దీనిలో 7.19 లక్షల ఎకరాలకు 2.23 లక్షల క్లైయిమ్‌లు గిరిజనుల నుంచి వస్తే 4.36 లక్షల ఎకరాలకు 1.71 లక్షల మంది గిరిజనేతరుల నుంచి అందాయి. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో పరిశీలన అనంతరం దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు పైగా 1.55 లక్షల మంది గిరిజనులను గుర్తించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు 55వేలు, ఆదిలాబాద్‌లో 33వేలు, వరంగల్‌లో 32వేలు, నిజామాబాద్‌లో 7,500, మహబూబ్‌నగర్‌లో 3,500, కరీంనగర్‌లో 3,450, నల్లగొండలో 2,800, మెదక్‌లో 2,800 మందికి పట్టాలిచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

అందరికీ ఒకేసారి పట్టాలు ఇవ్వాలి
కారం పుల్లయ్య, భద్రాచలం నియోజకవర్గ సీపీఐ(ఎం) కో కన్వీనర్

విడతల వారీగా కాకుండా దరఖాస్తుదారులు.. ఎన్ని ఎకరాలకు దరఖాస్తు చేస్తే అన్ని ఎకరాలకు ఏకకాలంలో పట్టాలివ్వాలి. గిరిజనుల్లో ఇప్పటికే పట్టాల విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. ఎన్ని ఎకరాలకు పట్టాలిస్తారనే దానిలో స్పష్టత లేదు. కొందరికి ఇచ్చి కొందరికి ఇవ్వకపోతే మరోమారు ఉద్యమాలు తప్పవు.

న్యాయస్థానాల తీర్పులు అమలుకావట్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల దగ్గరకు వెళ్లేలా చూడండి" అని సూచించారు. సీజేఐ తన ప్రసంగాన్ని హిందీలో చేయడాన్ని అభినందించిన రాష్ట్రపతి న్యాయస్థానాల భాష అందరినీ కలుపుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు. "అందుబాటులో ఉండటం అనేదానికి చాలా కోణాలు ఉంటాయి. అందులో ఖర్చు ఒకటి. కోర్టు దావాల్లో ఇది చాలా ఎక్కువగా ఉంటోంది. దీంతో చాలా మంది పౌరులకు న్యాయం చేరడం లేదు. దీనిపై అందరూ ఆలోచించాలి.కొత్త మార్గాలు అన్వేషించాలి. న్యాయస్థానాల భాష కూడా అందరినీ కలుపుకొనే వెళ్లేలా ఉండాలి" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ కోరారు. సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌లో భాగంగా గురువారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు, యువకులు 1500 మంది బలిదానాలు చూసి సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉన్నదన్నారు. ఇప్పుడు తెలంగాణలో ఉంటున్నది ప్రజా క్యాబినెట్ కాదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిమాచల్ ప్రదేశ్ మాదిరిగా పాతపెన్షన్ విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో విభజన రాజకీయాలను తిప్పికొట్టే విధంగా రాజీవ్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజలను చైతన్యపరిచారని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక విధానాలతో కాంగ్రెస్ నేతలను వేధిస్తే కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతమవుతాయని హెచ్చరించారు. దేశ సమైక్యత సమగ్రత కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారని, తద్వారా దేశాన్ని సమైక్యంగా ఉంచారని చెప్పారు. తొమ్మిది సంవత్సరాల టీఆర్‌ఎస్ పాలనలో ఇచ్చిన ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీ మల్లురవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఎర్రశేఖర్, అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఘనకీర్తి చాటిచెబుదాం..

(మొదటిపేజీ తరువాయి)

రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్‌ను, దాని ప్రాధాన్యతను కలెక్టర్లకు విడమరిచి చెప్పారు. జూన్ 2 నుంచి 22 వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ రోజున ఏ కార్యక్రమాన్ని చేపట్టాలో వివరించారు. మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఆ ఉత్సవాలను జిల్లాల వారీగా వీడియో రికార్డు చేసి భద్రపరచాలని ఆదేశించారు. అదే సందర్భంలో నియోజకవర్గాలు, జిల్లాల వారీగా సాధించిన అభివృద్ధిని తెలిపే, పదేండ్ల ప్రగతి నివేదిక పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు. ఇప్పటికే నిర్ణయించిన మేరకు ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధిపై డాక్యుమెంటరీలను రూపొందిస్తున్న దృష్ట్యా వాటిని ఉత్సవాల సందర్భంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

పోటీ పరీక్షల విజేతలకు అభినందనలు..

తెలంగాణ విద్యార్థులు నీట్, ఐఏఎస్‌లాంటి పోటీ పరీక్షల్లో దేశంలోనే ముందు వరసలో ర్యాంకులు సాధిస్తూ రాష్ట్ర కీర్తిని చాటుతుండడం పట్ల సీఎం హర్షం వక్తం చేశారు. ఆయా విద్యార్థులను అభినందించారు. నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు కూతురు ఉమా హారతి సివిల్ సర్వీసెస్‌లో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకును సాధించిన నేపథ్యంలో సమావేశం అభినందనలు తెలిపింది.

రైతులను చైతన్యం చేయండి...

యాసంగి నాట్లు ఆలస్యం కావడం వల్ల రాష్ట్రంలో కోతలు కూడా లేటవుతున్నాయని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. మార్చి 31 లోపే జరగాల్సిన కోతలు మే నెల దాటినా కొనసాగుతున్నాయని తెలిపారు. దాంతో ఎండాకాలంలో వచ్చే అకాల వర్షాలు, వడగండ్ల వానలతో వరి పంటలు నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బాధలు తప్పాలంటే నవంబర్ 15 నుంచి 20 లోపే యాసంగి వరినాట్లు వేసుకోవాలనీ,



అందుకనుగుణంగా వానకాలం వరినాటును కూడా ముందుకు జరుపుకోవాలని సూచించారు. రోహిణీ కార్తె ప్రారంభంలోనే వానాకాలం వరినాట్లు మొదలు పెట్టాలని తెలిపారు. మే 25 నుంచి 25 జూన్ వరకు వానాకాలం వరినాట్ల ప్రక్రియ పూర్తి కావాలనీ, ఈ దిశగా జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ సహకారంతో రాష్ట్ర రైతాంగాన్ని చైతన్యం చేయాలని కోరారు.

సఫాయన్నకు సలాం...

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దశాబ్ది వేడుకల నేపథ్యంలో 'సఫాయన్నా.. నీకు సలామన్నా...' అనే నినాదంతో ప్రభుత్వం వారిని గౌరవిస్తుందని తెలిపారు. ఉత్తమ సఫాయి కార్మికులను గుర్తించి, మహిళా, పురుష విభాగాల్లో అవార్డులను అందజేస్తామని వెల్లడించారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు...

- జూన్ 24 నుంచి 30 వరకు గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ
- బీసీ, ఎంబీసీ కులాల వారికి ఆర్థిక సాయం :నియోజకవర్గానికి మూడు వేల మందికి చొప్పున గృహ లక్ష్మి పథకం అమలు
- ప్రతీ నియోజకవర్గానికి 1,100 మంది లబ్ధిదారులకు దళిత బంధు అమలు
- గొర్రెల పంపిణీని ప్రారంభించి, దశలవారీగా అమలు చేయాలి

ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేస్తే ఊరుకోం..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేశ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పిశంకర్, టీవీవీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటయ్య, పీఎంసీ కన్వీనర్ ఎస్ శివలింగం, డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి నర్సింహల అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి గోపాల్‌రావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం పేదలకు వరంలాంటిదని చెప్పారు. ఎన్నో పోరాటాలు..ఎందరో త్యాగాలు..రాజు, అరుణ్‌రాయ్‌లాంటి అధికారుల శ్రమ, అన్నిటికంటే ముఖ్యంగా యూపీఏ ప్రభుత్వంపై వామపక్షాల ఒత్తిడి ఫలితంగానే ఈ చట్టం పురుడు పోసుకుందని గుర్తుచేశారు. నోరులేని పేదలకోసం ఈ చట్టం రూపొందించబడిందనే కనీస ఇంగితం కూడా లేకుండా ప్రభుత్వాలు దీనికి తూట్లు పొడవటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా దీనిపై బాధ్యత ఉందని నొక్కి చెప్పారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే..రాష్ట్రం చేయాల్సిన పని మరవొద్దని చెప్పారు. ఈ చట్టమే లేకపోతే..ఆకలి చావులు సంభవించేయనీ, వలసలు పెరిగేవని చెప్పారు. అది కేంద్రమైనా..రాష్ట్రమైనా ప్రజల హక్కుల్ని పోరాడి రక్షించుకోవాలన్నారు. ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఈ అంశాన్ని పొందుపర్చేలా ఒత్తిడి తేవాలని సూచించారు.

మోడీకి ఉపాధి కూలీలు గుర్తుకు రారా?

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ మోడీకి అదాని, అంబానీలపై ఉన్న ప్రేమ, ఉపాధి హామీ కూలీలపై లేదన్నారు. ప్రధాని ఆస్ట్రేలియా పర్యటనలో ..దేశాభివృద్ధిపై బాగా ఊదరగొట్టారని గుర్తుచేశారు. అదానీ, అంబానీ, టాటా, బిర్లాలు అభివృద్ధి చెందితే.. దేశం అభివృద్ధి అయినట్లేనా? అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉపాధి కూలీలకు చెందిన సుమారు లక్షా 52 వేల కోట్లకు కోత పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ నిధులను తిరిగి పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే.. సర్కారు అంతు తేలుస్తామంటూ మోడీని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా 20కోట్ల మంది దళితులు, 18కోట్ల మంది గిరిజనులు ఉపాధి హామీ పనివల్ల ఆత్మగౌరవంతో బతుకుతున్నారని చెప్పారు.దీన్ని బీజేపీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందన్నారు. అందుకే క్రమంగా ఈ చట్టానికి పాడె కట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే పనిదినాలను తగ్గిస్తుందనీ, నిధుల కోతను విధిస్తుందని చెప్పారు.దేశంలో కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుకుని 716 జిల్లాలు, 7,168 బ్లాకులు,2,69,453 గ్రామపంచాయతీల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే రూపంలో జరిగే పని ఇదొక్కటేనని గుర్తు చేశారు. ఆరు కోట్ల 77 లక్షల కుటుంబాలకు చెందిన 15కోట్ల 78లక్షల మంది జాబ్ కార్డులు కలిగి ఉన్నారన్నారు. ఈ జాబ్‌కార్డులలో 32కోట్ల మంది కూలీలు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరందరూ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా.. వారికి పని కల్పించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. 50శాతం మంది కూలీలకు కూడా పని కల్పించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని చెప్పారు.

ఏం చేసినా చెల్లుతుందన్న అహం..


సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ మోడీ ఏం చేసినా చెల్లుతుందన్న అహంభావంతో ఉన్నారని విమర్శించారు. ఉపాధి హామీ కూలీల కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కావన్నారు. ఈ పథకాన్ని అటకెక్కించేందుకు ప్రయత్నిస్తే..ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్ల వచ్చిన ఈ చట్టాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసునని చెప్పారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష మాట్లాడుతూ వామపక్షాలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు ఐక్యంగా యూపీఏ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చిన ఫలితంగా ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారంటీ చేస్తూ పార్లమెంట్ ఆమోదించిందని చెప్పారు. చట్టాన్ని నీరు గార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ కూలీలు చేసిన పనికి వారం రోజుల్లో చెల్లించాల్సిన వేతనాలు ఆరు నెలలైనా చెల్లించకుండా శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. సమ్మర్ అలవెన్స్ చెల్లించడం లేదన్నారు. పట్టణాల్లోని గృహ కార్మికులు, చెత్త కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు పని దొరక్క పస్తులుంటున్నారని తెలిపారు. అందుకే పట్టణ పేదలకు కూడా ఉపాధి హామీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. పీఎంసీ జాతీయ కన్వీనర్ బోస్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టమొచ్చి 17ఏండ్లయిందనీ, దీన్ని సక్రమంగా అమలు చేయాలంటూ డిమాండ్ చేయాల్సి రావటం బాధాకరమని అన్నారు. అమృతకాలంలో ప్రవేశించామని ఆర్థిక మంత్రి చెబుతుంటే..ఏదో అనుకున్నామనీ, ఇలా ఉపాధి పనిని నీరు గార్చడమేనన్నది అర్థం కాలేదని ఎద్దేవా చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్.వెంకట్రాములు సదస్సులో తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం వచ్చే నెల 5న కలెక్టరేట్లను ముట్టడించనున్నట్టు తెలిపారు. కొలతలో సంబంధం లేకుండా చట్ట ప్రకారం కూలి రూ. 272 చెల్లించాలన్నారు. రోజు కూలిని రూ.600లకు పెంచాలని డిమాండ్ చేశారు. రెండు సార్లు ఫొటోలను అప్‌లోడ్ చేసే పద్ధతిని రద్దు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలనీ, పనిముట్లు, ఆటో చార్జీలు, సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పని చూపని దగ్గర జాబ్‌కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.2.64లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం మాదిరిగా పట్టణ పేదలకు ఉపాధి పనులు చేపట్టాలని కోరారు. బీకేఎంయూ జాతీయ నాయకులు టి వెంకట్రాములు మాట్లాడుతూ ఎన్‌డిఏ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదన్నారు.

పని అమలవుతున్న గ్రామాలను కొత్తగా నగర పంచాయితీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లలో కలిపి ఆ పేరుతో కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం పని కల్పించటం లేదన్నారు. చేసిన పనికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా అరకొర ఇస్తున్నారని చెప్పారు. పీఎంసీ రాష్ట్ర కన్వీనర్‌ఎస్ శివలింగం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రిప్రసాద్, మహిళా కన్వీనర్ బి పద్మ, బీకేఎంయూ మహిళా కన్వీనర్ కె మహాలక్ష్మి, కె స్వరూప, కృపావేణి, టీవీవీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం వెంకటయ్య, డీబీఎస్‌యూ రాష్ట ప్రధాన కార్యదర్శి జి.నర్సింహ్మ జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక నాయకురాలు మీరా సంఘమిత్ర, బీకేఎంయూ నాయకులు కాంతయ్య, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న పర్యావరణ మార్పులు



ఆసియాపై తీవ్ర ప్రభావం

- రెండో అత్యధిక మరణాలు భారత్‌లోనే
- మొదటి స్థానంలో బంగ్లాదేశ్
- ఆర్థిక నష్టమూ భారీస్థాయిలోనే
- ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు మరణశాసనాలను రాస్తున్నాయి. ఈ అనూహ్య మార్పులు విపత్తులు, మానవ మరణాలకు కారణమవుతున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా 1970-2021 మధ్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మరణాలు చోటు చేసుకున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం ఆసియా ఖండం పైనే అధికంగా చూపింది. ఇక్కడ మొత్తం 9.38 లక్షలకు పైగా మరణాలు సంభవించాయి. ఇందులో 1.38 లక్షలకు పైగా మరణాలతో భారత్ రెండో స్థానంలో ఉన్నది. పొరుగు దేశం బంగ్లాదేశ్ 5.20 లక్షలకు పైగా మరణాలతో మొదటి స్థానంలో ఉన్నది. వాతావరణ మార్పుల ప్రభావం ఆర్థిక వ్యవస్థ పైనా పడి తీవ్ర నష్టాన్ని ఏర్పర్చింది.

'వాతావరణ, నీటి తీవ్రతల కారణంగా మరణాలు మరియు ఆర్థిక నష్టాల స్థితి' పేరుతో ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) విడుదల చేసిన ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఆయా ఖండాలు, ప్రాంతాలలో చోటు చేసుకున్న విపత్తులు, మరణాల గురించి ఈ నివేదిక వెల్లడించింది.

ఆసియాలో అధికం

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. 1970 నుంచి 2021 మధ్య పర్యావరణ మార్పులతో సంభవించిన మరణాలతో ప్రపంచవ్యాప్తంగా ఆసియా ఖండం తీవ్రంగా ప్రభావితమైంది. 3,612 విపత్తులలో 9,84,263 మరణాలు ఇక్కడ చోటు చేసుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంభవించిన వాతావరణ మార్పుల మరణాలలో ఇది 47 శాతం. అలాగే, ఇక్కడ రూ. 1.15 కోట్ల కోట్లు (33 శాతం) ఆర్థిక నష్టం సంభవించింది.

ఆసియా తర్వాత ఆఫ్రికా.. సోమాలియాలో అధికం

ఆసియా తర్వాత ఆఫ్రికా అధికంగా ప్రభావిత మైంది. ఇక్కడ 1839 విపత్తులలో 7,33,585 మరణాలు చోటు చేసుకున్నాయి. ఆర్థిక నష్టం రూ. 3.55 లక్షల కోట్లకు పైగా నమోదైంది. 95 శాతం మర ణాలు కరువుల కారణంగానే చోటు చేసుకున్నాయి. తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థి తుల కారణం గా ఆఫ్రికా దేశం సోమాలియాలో అత్యధికంగా 4 లక్షల మరణాలు చోటు చేసుకున్నాయి.

ఒక్క యూఎస్‌లోనే రూ. 1.40 కోట్ల కోట్లు నష్టం

ఉత్తర అమెరికా, మధ్య అమెరికా, కరీబియన్ లలో 2107 విపత్తులు సంభవించగా.. 77,454 మరణాలు చోటు చేసుకున్నాయి. రెండు ట్రిలి యన్ల ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రపంచవ్యాప్తం ఆర్థిక నష్టం 46 శాతంతో ఈ ప్రాంతాలలోనే చోటు చేసుకోవటం గమనార్హం. ఈ కాలంలో యూఎస్‌ఏ రూ. 1.40 కోట్ల కోట్లు నష్టాన్ని చవి చూసింది. దక్షిణమెరికాలో 58,484 మర ణాలు, రూ. 9.53 లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. నైరుతి పసిఫిక్‌లో 66,951 మరణాలు, రూ.15.37 లక్షల కోట్లు నష్టం ఏర్పడింది. ఇక యూరప్‌లో మొత్తం 1784 విపత్తులలో 1,66,492 మర ణాలు, రూ.46.50 లక్షల కోట్ల ఆర్థిక నష్టం ఏర్పడింది.

భారత్‌లో 1.38 లక్షలకు పైగా మరణాలు

ఇలాంటి మరణాల్లో భారత్ 1,38, 377 మరణాలతో రెండో స్థానంలో ఉన్నది. 5,20,758 మరణాలతో బంగ్లాదేశ్ మొదటి స్థానంలో ఉండటం గమనార్హం. ఆ తర్వాతి స్థానాల్లో మయన్మార్ (1,38,666 మరణాలు), చైనా (88,457)గా ఉన్నాయి. ఇక ఈ ఆసి యా దేశాల్లో విపత్తుల సంఖ్య చైనాలో అత్యధికంగా 740గా ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో భారత్(573),బంగ్లాదేశ్ (281) లు ఉన్నాయి.

ఎంసెట్‌లో అమ్మాయిలదే ఆధిక్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంసెట్ ఫలితాల్లో అమ్మాయిలు ఆధిక్యతను ప్రదర్శిం చారు. అటు ఇంజినీరింగ్, ఇటు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగా ల్లోనూ ఎక్కువ మంది అమ్మాయిలే అర్హత సాధించారు. అయితే టాప్ ర్యాంకర్లలో ఎక్కువ మంది అబ్బాయిలు ఉన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఎనిమిది మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఏడుగురు అబ్బాయిలు న్నారు. టాప్ ర్యాంకర్లలో ఆంధ్ర విద్యార్థులు హవా కొన సాగించారు. ఎంసెట్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి గురువారం హైదరాబాద్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూలో విడుదల చేశారు. ఈనెల 10 నుంచి 14వ తేదీ వరకు ఎంసెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఇంజినీరింగ్ విభాగానికి 2,05,351 మంది దరఖాస్తు చేస్తే, 1,95,275 మంది పరీక్ష రాశారు. వారిలో 1,56,879 (80.34 శాతం) మంది అర్హత సాధించారు. ఇందులో 80,672 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 76,536 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 62,814 (82.07 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 1,24,679 మంది అబ్బాయిలు దరఖాస్తు చేస్తే, 1,18,739 మంది పరీక్ష రాశారు. వారిలో 94,065 (79.22 శాతం) మంది అర్హత పొందారు. అంటే ఇంజినీరింగ్ విభాగంలో అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.85 శాతం అధికంగా ఉత్తీర్ణులు కావడం గమనార్హం. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 1,15,332 మంది దరఖాస్తు చేయగా, 1,06,514 మంది పరీక్ష రాశారు. వారిలో 91,935 (86.31 శాతం) మంది అర్హత సాధించారు. ఇందులో 81,205 మంది అమ్మాయిలు దరఖాస్తు చేస్తే, 74,881 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 65,163 (87.02 శాతం) మంది అర్హత పొందారు. 34,127 మంది అబ్బాయిలు దరఖాస్తు చేయగా, 31,633 మంది పరీక్ష రాశారు. వారిలో 26,772 (84.63 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.39 శాతం అధికంగా అర్హత పొందారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైంది. 2022లో ఇంజినీరింగ్ విభాగంలో 80.42 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, అగ్రికల్చర్, మెడికల్ విభాగంలో 88.34 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అంటే ఇంజినీరింగ్‌లో 0.08 శాతం, అగ్రికల్చర్, ఫార్మసీలో 2.03 శాతం తగ్గడం గమనార్హం.

2,3 రోజుల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల షెడ్యూల్ : సబిత

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశా లకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో షెడ్యూల్‌ను విడుదల చేస్తామని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. ఎంసెట్, సివిల్స్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభి నందనలు ప్రకటించారు. ఉత్తీర్ణులు కాని వారు ఆందోళన చెందొద్దని, మళ్లీ ప్రయత్నించాలని కోరారు. ఎంసెట్‌ను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సహకరించిన ఇతర శాఖల అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సాంకే తిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ ఎ గోవర్ధన్, రిజిస్ట్రార్ ఎం మంజూర్ హుస్సేన్, ఎంసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ టాపర్ల వివరాలు

ఇంజినీరింగ్ విభాగం

ర్యాంకు	పేరు	మార్కులు	జిల్లా
1	సనపాల అనిరుధ్	158.898780	విశాఖపట్నం, ఏపీ
2	వెంకట మనీందర్‌రెడ్డి	158.591169	గుంటూర్, ఏపీ
3	చల్లా ఉమేష్ వరుణ్	156.942768	కృష్ణా, ఏపీ
4	అభినీత్ మజేటి	156.582397	రంగారెడ్డి, తెలంగాణ
5	పొన్నతోట ప్రమోద్‌కుమార్‌రెడ్డి	156.015502	అనంతపూర్, ఏపీ
6	మరదాన ధీరజ్‌కుమార్	156.015502	విశాఖపట్నం, ఏపీ
7	వడ్డే శన్విత‌రెడ్డి	155.951537	నల్లగొండ, తెలంగాణ
8	బోయిన సంజన	155.543256	శ్రీకాకుళం, ఏపీ
9	నంద్యాల ప్రిన్స్ బ్రహ్మంరెడ్డి	155.338544	కర్నూల్, ఏపీ
10	మీసాల ప్రణతి శ్రీజ	155.020583	విజయనగరం, ఏపీ

అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం

ర్యాంకు	పేరు	మార్కులు	జిల్లా
1	బూరుగుపల్లి సత్యరాజ జశ్వంత్	155.008732	తూర్పుగోదావరి, ఏపీ
2	నాసిక వెంకట తేజ	154.601240	ప్రకాశం, ఏపీ
3	సఫల్ లక్ష్మి పసుపులేటి	154.520464	రంగారెడ్డి, తెలంగాణ
4	దూర్గంపూడి కార్తికేయరెడ్డి	153.577578	గుంటూర్, ఏపీ
5	బోర వరుణ్ చక్రవర్తి	152.639567	శ్రీకాకుళం, ఏపీ
6	దేవగుడి గురు శశిధర్‌రెడ్డి	152.445127	రంగారెడ్డి, తెలంగాణ
7	వంగీపురం హర్షిల్ సాయి	151.332512	నెల్లూర్, ఏపీ
8	దద్దనాల సాయి చిద్విలాస్ రెడ్డి	150.967824	గుంటూర్, ఏపీ
9	గంధమనేని గిరి వర్షిత	150.953026	అనంతపూర్, ఏపీ
10	కొల్లబత్తుల ప్రీతం సిద్ధార్థ	150.950350	హైదరాబాద్, తెలంగాణ

ఎంసెట్ ఫలితాల వివరాలు

విభాగం	ఇంజినీరింగ్			అగ్రికల్చర్, ఫార్మసీ		
	అబ్బాయిలు	అమ్మాయిలు	మొత్తం	అబ్బాయిలు	అమ్మాయిలు	మొత్తం
దరఖాస్తు	1,24,679	80,672	2,05,351	34,127	81,205	1,15,332
హాజరు	1,18,739	76,536	1,95,275	31,633	74,881	1,06,514
అర్హత	94,065	62,814	1,56,879	26,772	65,163	91,935
శాతం	79.22	82.07	80.42	84.63	87.02	86.31

కేటగిరీల వారీగా ఎంసెట్ ఫలితాలు

కేటగిరీ	ఇంజినీరింగ్				అగ్రికల్చర్, ఫార్మసీ			
	దరఖాస్తు	హాజరు	అర్హత	శాతం	దరఖాస్తు	హాజరు	అర్హత	శాతం
బీసీ-ఏ	15,837	15,092	11,017	72.99	8,713	8,093	6,183	76.40
బీసీ-బీ	39,552	38,185	28,843	75.53	18,156	16,970	13,368	78.77
బీసీ-సీ	1,085	1,008	760	75.40	900	823	693	84.20
బీసీ-డీ	38,923	37,406	27,794	74.30	20,583	19,174	14,397	75.09
బీసీ-ఈ	10,627	10,278	7,304	71.06	11,944	11,265	9,140	81.14
ఓసీ	66,435	62,532	50,387	80.58	17,363	15,790	13,755	87.11
ఎస్సీ	20,928	19,632	19,632	100	24,562	22,553	22,553	100
ఎస్టీ	11,964	11,142	11,142	100	13,111	11,846	11,846	100
మొత్తం	2,05,351	1,95,275	1,56,879	80.34	1,15,332	1,06,514	91,935	86.31

ఏకమవుతున్న విపక్షం

(మొదటిపేజీ తరువాయి)

పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు దేశ రాజధాని సరిహద్దులలో పెద్ద ఎత్తున జరిపిన ఆందోళన ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసింది. ఆందోళన చేస్తున్న రైతులకు సంఘీభావంగా పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలని 2021 జనవరిలో 17 ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించాయి. దీనిపై ఆయా పార్టీలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. అయితే వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు 2021 నవంబర్‌లో ప్రధాని మోడీ ప్రకటించారు.

2021 మేలో దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న సమయంలో ప్రజలకు ఉచితంగా టీకాలు అందించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్ సహా 13 పార్టీలు ఓ ప్రకటన విడుదల చేశాయి. దేశంలోని అన్ని ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాలకు నిరంతరాయంగా ఆక్సిజన్ సిలిండర్లను సరఫరా చేయాలని కూడా ఆ పార్టీలు కోరాయి. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆ ప్రకటనపై సంతకాలు చేశారు. వాక్సిన్ కొరత కారణంగా 18-44 సంవత్సరాల మధ్య వయస్కులకు పలు రాష్ట్రాలు టీకాల కార్యక్రమాన్ని నిలిపివేసిన సందర్భంలో కూడా 12 పార్టీల నేతలు ప్రధానికి లేఖ రాశారు. వాక్సిన్‌ను కొనుగోలు చేసి, రాష్ట్రాలకు ఉచితంగా అందించాలని కోరారు.

జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఫాదర్ స్టాన్ స్వామి చనిపోవడంపై పది ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆయనపై తప్పుడు కేసులు మోపి, జైలులో నిర్బంధించి, అమానుషంగా ప్రవర్తించిన వారిపై చర్య తీసుకోవాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించాలంటూ ఆ పార్టీలు రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశాయి. భీమా కోరేగావ్ కేసులో నిర్బంధంలో ఉన్న వారందరినీ విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశాయి. అదే విధంగా మతహింస, విద్వేషపూరిత ప్రసంగాలపై ఆందోళన వ్యక్తం చేసిన 13 ప్రతిపక్ష పార్టీలు ఈ విషయాలలో ప్రధాని మౌనాన్ని దుయ్యబడుతూ గత సంవత్సరం ఏప్రిల్‌లో సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

తమ నాయకులపై సీబీఐ, ఈడీ వంటి సంస్థలను ఏకపక్షంగా ప్రయోగించడాన్ని వ్యతిరేకిస్తూ 14 పార్టీలు ఈ సంవత్సరం మార్చిలో సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీనిని తొలుత అనుమతించిన న్యాయస్థానం ఆ తర్వాత తోసిపుచ్చింది. ఈ విధంగా పలు సందర్భాలలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు సంఘటితమై పోరాటం సాగిస్తున్నాయి.

సైన్స్‌కు వక్రభాష్యం

కేంద్ర మంత్రులపై శాస్త్రవేత్తల మండిపాటు

న్యూఢిల్లీ : ఎన్సీఈఆర్టీ పుస్తకాల సమీక్షపై పలువురు శాస్త్రవేత్తలు తమ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు సైన్స్‌కు వక్రభాష్యం చెబుతున్నారని మండిపడ్డారు. పరిశోధన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపును తగ్గించడాన్ని తప్పు పట్టారు. దేశంలో వివిధ రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమయ్యారు. ప్రస్తుతం అమలవుతున్న సైన్స్ విధానం చిన్నారులపై భారం మోపుతోందని ప్రముఖ భాషావేత్త జీఎన్ దేవి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న రాజకీయ విధానాలు ప్రజలను మత్తులో ముంచుతున్నాయని, వారు దేనిపైనా స్పందించలేకపోతున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వం, మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని తెలిసినప్పటికీ వారు నిద్రావస్థలో జోగుతున్నారని వాపోయారు. రాజ్యాంగం నిర్మించిన వ్యవస్థ లన్నీ బలహీనమయ్యాయని చెప్పారు. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను భయపెడుతున్నారని, అవమానిస్తున్నారని తెలిపారు. పరిశోధన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉందని చెప్పారు. ఆదివాసీ గిరిజనుల జాతి స్వచ్ఛతను పరీక్షించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుకు కేంద్ర సాంస్కృతిక శాఖ నిధులిచ్చినప్పుడు 150 మంది శాస్త్రవేత్తలు వ్యతిరేకించారని గుర్తు చేశారు.

నేటినుంచి ఐసెట్ రాతపరీక్షలు

- 75,932 మంది అభ్యర్థుల దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఐసెట్ కన్వీనర్ పి వరలక్ష్మి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 37,112 మంది అబ్బాయిలు, 38,815 మంది అమ్మాయిలు, ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు కలిపి మొత్తం 75,932 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. తెలంగాణలో 16, ఏపీలో నాలుగు కలిపి 20 ప్రాంతీయ కేంద్రాల పరిధిలో 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శుక్ర, శనివారాల్లో రోజుకు రెండు విడతల చొప్పున ఈ పరీక్షలను నిర్వహిస్తామని వివరించారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు https://icet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎంవీఎస్ ప్రసాద్ మృతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాచార శాఖ మాజీ కమిషనర్ ఎంవీఎస్ ప్రసాద్ గురువారం ఉదయం మరణించారు. ఆ శాఖకు ఆయన ప్రశంసనీయ, చిరస్థాయిలో నిలిచిపోయే సేవలందించారు. వివిధ హెూదాల్లో సేవలందించిన ఆయన కమిషనర్‌గా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆయన మరణం పట్ల సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ కె.అశోక్ రెడ్డి, సమాచార శాఖ సంచాలకులు బి.రాజమౌళి సంతాపం తెలిపారు.

లాసెట్‌కు 83 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన రాతపరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్‌కు 43,692 మంది దరఖాస్తు చేస్తే 36,218 (83 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. 7,476 మంది గైర్హాజరయ్యారని వివరించారు. ఈనెల 29న ప్రాథమిక కీని విడుదల చేస్తామని తెలిపారు. ఈనెల 31న సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు.

గ్లోబల్ మార్కెట్ పతనం అనివార్యం

నౌరియల్ రౌబినీ హెచ్చరిక



దోహా: అప్పు పరిమితిపై ఆంక్షలను తొలిగించుకోవటంలో అమెరికా ప్రభుత్వం విఫలమైతే మార్కెట్లు దెబ్బతింటాయనీ, దీర్ఘకాలంలో డాలర్ పైన విశ్వాసం పోతుందనీ ప్రముఖ ఆర్థికవేత్త, న్యూయార్క్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ నౌరియల్ రౌబినీ హెచ్చరించారు.

'చివరి నిమిషం వరకూ అంగీకారం జరగక పోవచ్చు' అని తెలిపారు. దోహాలో జరుగుతున్న కతార్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇంటర్వ్యూ ఇచ్చారు. 'అమెరికా ఒక అంగీకారానికి రాకపోవటానికి కూడా అవకాశం ఉంది. ఒకవేళ ఇదే జరిగితే మార్కెట్ పతనం అనివార్యం' అని ఆయన అన్నారు.

2008-2009 నాటి ఆర్థిక సంక్షోభాన్ని ముందుగానే ఊహించి నందున రౌబినీకి వాల్ స్ట్రీట్ 'డాక్టర్ డూమ్' అనే పేరు వచ్చింది. భౌగోళిక రాజకీయాలు, క్షీణిస్తున్న అమెరికా, చైనాల ఆర్థిక సంబంధాలు ఈ సంవత్సరం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సవాలుగా మారాయి. జూన్ 1వ తేదీ తరువాత అమెరికా చేయవలసిన చెల్లింపులను చేయటం కష్టమని ఆ దేశ ఆర్థిక కార్యదర్శి జానెట్ యెల్లెన్ అనటంతో అమెరికా దివాళా తీస్తుందనే హెచ్చరికలు పెరిగాయి.

ఒకవేళ అమెరికా చేయ గలిగే అప్పు పరిమితిని 31.4 ట్రిల్లియన్ డాలర్లకు పెంచటానికి ఆ దేశ కాంగ్రెస్ అంగీకరించకపోతే.. కొన్ని అప్పులను చెల్లించలేక దివాళాతీసే అవకాశం ఉందని ఆమె చెప్పారు. అమెరికా ప్రభుత్వం తన వ్యయం కోసం చేయగలిగే అప్పు పరిమితిని అమెరికా కాంగ్రెస్సే నిర్ణయిస్తుం దన్న సంగతి అందరికీ తెలిసిందే.

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, రిపబ్లికన్ శాసన సభ్యులు అమెరికాను దివాళా నుంచి గట్టెంకించ టానికి చెమటోడ్చుతున్నారు. ప్రభుత్వ దివాళాకు కేవలం పది రోజుల ముందు అప్పు పరిమితిని పెంచటం సాధ్యపడదని రిపబ్లికన్ పార్టీ నాయకుడు, ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీ ఇటీవల వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ఈ విషయంపైన చర్చను కొనసాగిస్తామన్నారు. అప్పు పరిమితిని తాము పెంచటానికి ఒప్పుకునేముందు ప్రభుత్వ వ్యయంలో కోత విధించాలని రిపబ్లికన్లు పట్టు పడుతున్నారు. అయితే బైడెన్ ఈ రెండు విషయాలను కలపకుండా అప్పు పరిమితిని పెంచాలని కోరుతున్నారు. ఇంతకుముందూ అమెరికా అనేకసార్లు, అన్నిం టికంటే ముఖ్యంగా 2011లో తన అప్పు పరిమితిని దాటే ప్రమాదం అంచుకు చేరుకుంది. అయితే అమెరికా ప్రభుత్వం అప్పుతీసుకునే సామర్థ్యం పడిపోతున్న స్థితిలో కేవలం కొన్ని రోజులకు ముందు అప్పు పరిమితిని ఆ దేశ కాంగ్రెస్ పెంచటం జరిగింది.


హైదరాబాద్‌లో 'రూట్ పాస్'

- కిలోమీటర్ల పరిధిలో రాకపోకలకు వర్తింపు
- ఈ నెల 27 నుంచి అమల్లోకి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం తొలిసారిగా 'జనరల్ రూట్ పాస్'కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) శ్రీకారం చుట్టింది. 8 కిలోమీటర్ల పరిధిలో రాక పోకలకు వర్తించేలా రూట్ పాస్‌ను తీసుకొచ్చింది. దీనికి సంబంధించి నెల రోజులకుగానూ ఆర్డినరీ రూట్ పాస్‌కు రూ.600, మెట్రో రూట్ పాస్‌నకు వెయ్యి రూపాయలుగా, ఐడీ కార్డుకు రూ.50గా నిర్ణయించింది. గురువారం ఈ మేరకు టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్దన్‌రెడ్డి, ఎమ్‌డీ వీసీ సజ్జనార్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ రూట్‌పాస్‌ను ప్రయాణికులు ఆదరించాలని కోరారు. ఈ పాస్ కు సంబంధించిన రూట్ల వివరాల కోసం www.tsrtc.telangana.gov.in, https://online.tsrtcpass.in వెబ్‌సైట్లను సంప్రదిం చాలని సూచించారు. మొదటగా హైదరాబాద్‌లోని 162 రూట్లలో ఈ పాస్‌ను ప్రయాణికులకు ఇవ్వనుంది. ఈ రూట్ పాస్ దారులు 8 కిలోమీటర్ల పరిధిలో అపరిమితంగా ఎన్నిసార్లైనా బస్సుల్లో ప్రయాణించే వెసులుబాటును సంస్థ కల్పించింది. సెలవు దినాలతో పాటు ఆదివారాల్లోనూ ఈ పాస్‌తో ప్రయాణించవచ్చు. హైదరాబాద్‌లో ప్రయాణి కులకు ఇప్పటికే జనరల్ బస్ టికెట్ అందుబాటులో ఉంది. ఆర్డినరీ బస్ పాస్ కు రూ.1150, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ కు రూ.1300గా ధర ఉంది. ఈ పాస్ దారులు సిటీ సబర్బన్ పరిధిలో తిరిగే అన్ని బస్సుల్లోనూ ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చు. సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు మాత్రమే ఈ పాస్‌లను కొనుగోలు చేస్తున్నారని సంస్థ చేసిన సర్వేలో వెల్లడయింది. స్వల్ప దూరం వెళ్లే ఉద్యోగులు, చిరు వ్యాపారులు బస్సుల్లో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని తేలింది.

కొత్త పుస్తకాలు



కొద్దిపాటి ప్రయత్నం చేసినవారికి కూడా తేలికపాటి భాషలో రాజ్యాంగం అర్థమయ్యేలా వివరిస్తుంది ఈ చిన్నపుస్తకం. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను, విలువలను ధ్వంసం చేస్తున్న నేటి పరిస్థితుల్లో - 'రాజ్యాంగం మనకేమిచ్చింది' తెలుసుకోవడం అత్యంత అవసరం. ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.నాగమోహన్‌దాస్ ప్రసిద్ధ రచన.

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్. వెల రూ.90/-



ఆర్‌బి మోరె మొదటి బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమంలోను, ఆ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లోను పనిచేసి, దేశంలోని కులవ్యవస్థను గురించి, వర్గపోరాటం గురించి స్వీయ అనుభవాలతో రాసిన తన జీవిత చరిత్రే 'ఓ దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాలు'. నేడు అందరూ అధ్యయనం చేయదగినది.

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్. వెల రూ.275/-

రైతులూ..బీ అలర్ట్

- మార్కెట్‌లోకి కలర్‌ఫుల్ ప్యాకెట్లలో ఫేక్ సీడ్ ఎంట్రీ
- 'తక్కువ ధర.. ఎక్కువ దిగుబడి' అంటూ బురిడీ కొట్టించేందుకు రెడీ
- నకిలీ విత్తనంపై వ్యవసాయ, పోలీసుశాఖల నజర్
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో తనిఖీలకు ఆదేశాలు
- ఇప్పటికే పలు దుకాణాల్లో సోదాలు, రికార్డుల పరిశీలన
- ఏటా కొత్తదారుల్లో విక్రయాలు
- దుకాణదారులు, డీలర్లకు 50శాతానికిపైగా కమీషన్లు
- జిల్లా కేంద్రాలు, శివారు ప్రాంతాల గోడౌన్లలోనే నిల్వ?



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కరీంనగర్

మరో వారం రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే రైతులు దుక్కులు దున్నే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రతియేడూ లాగానే ఈసారీ నకిలీ విత్తనాలు మార్కెట్లోకి దూరాయి. కలర్‌ఫుల్ కరపత్రాలు, విత్తనాలు నింపిన ప్యాకెట్లను గుట్టుగా కేటుగాళ్లు మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారు. 'తక్కువ ధర.. దిగుబడి ఎక్కువ' అంటూ డీలర్లు, దుకాణదారులతో బురిడీ కొట్టించి సొమ్ము చేసుకునే పనిలో పడ్డారు. మార్కెట్‌లో పేరుమోసిన విత్తన కంపెనీల మాదిరిగానే ప్యాకెట్లపై వివరాలు ముద్రించి, అందులో స్వల్ప మార్పులు చేసి అధిక కమీషన్లకు దుకాణదారులకు ఇచ్చి విక్రయిస్తున్నారు. ఈ విక్రయదారులు వ్యవసాయ, పోలీసు శాఖల కంటపడకుండా వ్యాపార మార్గాన్ని మార్చుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. అలాగే, రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

కోట్ల రూపాయల వ్యాపారం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పదేండ్ల కిందటి వరకూ వరి పంటకు మూడింతలకుపైగానే పత్తి సాగయ్యేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీటి వనరులు పెరగడం, ప్రతియేటా సాధారణానికి మించి వర్షాలు పడటం, ప్రాజెక్టులు, చెరువుల్లో జలకళ సంతరించుకోవడంతో వరి సాగు విస్తీర్ణం అనూహ్యంగా పెరిగింది. పత్తి సాగు కొద్దిపాటి విస్తీర్ణానికే పరిమితమవుతూ వస్తోంది. మూడేండ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి 2లక్షల ఎకరాలకు మించి సాగవడం లేదు. ఈ వానాకాలంలో కూడా సుమారు లక్షా 88వేల ఎకరాల్లో సాగవుతుందని అంచనా. అందులోనూ కరీంనగర్ జిల్లాలో 50వేల ఎకరాలకు మించి సాగవ్వని పరిస్థితి. ఉమ్మడి జిల్లాలో మొక్కజొన్న 80వేల ఎకరాల్లో సాగవ్వనుంది.

ఎకరాకు 800 గ్రాముల నుంచి కిలో పత్తి విత్తనాలు అవసరం పడుతాయి. ఒక్కో ప్యాకెట్ (450 గ్రాములు) రూ.800 వరకు పలుకుతోంది. కొన్ని బ్రాండెడ్ కంపెనీలవి అయితే రూ.వెయ్యి నుంచి రూ.1100 వరకు ఉంది. అయినప్పటికీ ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున వినినియోగించినా లక్షా 80వేల ఎకరాలకు సుమారు రూ.30కోట్ల వ్యాపారం సాగుతుంది. ఇక వరి విషయానికొస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10లక్షల ఎకరాల్లో సాగవుతుందని అంచనా. వరి సహా మొక్కజొన్న, ఇతర పంటలు కలుపుకుని సుమారు రూ.వంద కోట్లకుపైగా విత్తన వ్యాపారం సాగుతుంది. ఈ క్రమంలో ఇందులో సుమారు 30శాతానికిపైగా నకిలీ విత్తన వ్యాపారాలు సొమ్ము చేసుకుంటున్నారని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి.

"రాజకీయుల"ల అండదండలతోనే..

కొంత మంది అధికారులతోపాటు రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉండటంతోనే రాష్ట్రంలో నకిలీ విత్తన విక్రేతల వ్యాపారానికి మార్గం సుగుమం అవుతోంది. ఏటా ఎన్ని తనిఖీబృందాలు ఏర్పాటు చేసినా, ప్రత్యేక నిఘా బృందాన్ని నియమించినా కొత్తమార్గాల్లో రైతులకు చాటుగా విక్రయిస్తూనే ఉన్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కిందిస్థాయి సిబ్బంది 'మామూళ్ల' తనిఖీలూ ఫేక్ సీడ్ విక్రయాలకు కారణమవుతున్నాయి.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పంటల సీజన్ మొదలవ్వడంతో రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎట్టిపరిస్థితుల్లో విడి విత్తనాలను కొనుగోలు చేయవద్దు. ప్యాకెట్లో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన ప్యాకెట్ పంట కాలం పూర్తయ్యేవరకు భద్రపరచాలి. నష్టం వచ్చిందని భావిస్తే విత్తన ప్యాకెట్‌లోని వివరాలతో వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంది. నకిలీ విత్తనాలకు సంబంధించి ఇప్పటికే రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

- వి.శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి

పీడియాక్ట్ నమోదు చేస్తాం..

నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇప్పటికే కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. నకిలీ విత్తనాల విక్రయ సమాచారాన్ని స్థానిక పోలీసులకుగానీ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ (ఫోన్ నంబర్ 87126 70760), ఇన్‌స్పెక్టర్ (ఫోన్ నంబర్ 87126 70708)కుగానీ సమాచారం అందించాలి. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడియాక్ట్‌లు నమోదు చేస్తాం. సమాచారం అందించే వారికి నగదు పారితోషికం అందిస్తాం. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు

విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- వ్యవసాయశాఖ అనుమతులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- సంచులపైనా, ప్యాకెట్లపైనా క్యూర్‌కోడ్, కంపెనీ పేరు, ప్యాకింగ్ తేదీ, లేబుల్, విత్తనాల మొలక శాతంలాంటి వివరాలు సరి చూసుకోవాలి. తప్పనిసరిగా విత్తనాలకు రసీదు తీసుకోవాలి.
- క్యూర్‌కోడ్ ఉన్న ప్యాకెట్లను స్మార్ట్‌ఫోన్లలో గూగుల్‌లెన్స్ ద్వారా స్కాన్ చేసి ఆ విత్తనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ధ్రువీకరించుకోవాలి.

ప్రభుత్వానికి మిల్లర్లు సహకరించాలి

మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వానికి మిల్లర్లు సహకరించాలని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ కోరారు. గురువారం హైదరాబాద్ డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో యాసంగి ధాన్యం సేకరణ, సీఎంఆర్ నూక శాతం ఇతరత్రా సమస్యలపై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూక శాతంపై అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం. సీఎంఆర్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ భారత ఆహార సంస్థ ముడి బియ్యం లక్ష్యంలో యాసంగిలో సగం కూడా రాదని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం దృష్ట్యా యాసంగిలో బాయిల్డ్ కు కేంద్రం అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో తాము భాగస్వాములమే అయినప్పటికీ శత్రువులుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి మాట్లాడుతూ, యాసంగి ధాన్యంలో నూక శాతంపై నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక సమర్పించిన నేపథ్యంలో వరి రకాలు, పరిస్థితులకు ఎలా అన్వయించాలో త్వరలో సీఎం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయించనున్నట్టు తెలిపారు. మిల్లర్లు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా యాసంగిలో ముడిబియ్యాన్ని ఇవ్వాలని కేంద్రం కోరుతుండటంతో రైతులు, మిల్లింగ్ ఇండస్ట్రీ ఇబ్బందులు పాలవుతున్నారని విమర్శించారు. ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్, జీఎం శ్రీనివాసరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంపా నాగేందర్, ప్రధాన కార్యదర్శి ఏ.సుధాకర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. ప్రభాకర్ రావు, ట్రెజరర్ చంద్రపాల్, అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇబ్బందులు కలగకుండా చేప ప్రసాదం పంపిణీ

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

- జూన్ 9న పంపిణీ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులకూ గురికాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. జూన్ 9వ తేదీన నిర్వహించే చేప ప్రసాదం పంపిణీకి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వివిధ శాఖల అధికారులు, చేప ప్రసాదం పంపిణీ చేయనున్న బత్తిన హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బత్తిన హరినాథ్‌గౌడ్ కుటుంబ సభ్యులు వంశ పారంపర్యంగా ఎన్నో సంవత్సరాల నుంచి చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ వస్తున్నదని చెప్పారు. కరోనా కారణంగా మూడు సంవత్సరాల తర్వాత తిరిగి ఈ సంవత్సరం చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. చేప ప్రసాదం కోసం మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాది మంది వస్తుంటారన్నారు. బత్తిన సోదరుల నివాసం నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు పోలీస్ ఎస్కార్ట్‌తో ప్రసాదం తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అవసరమైన చేప పిల్లలను ప్రభుత్వమే మత్స్య శాఖ ఆధ్వర్యంలో సరఫరా చేస్తుందని తెలిపారు. ప్రజలు లైన్‌లో వెళ్లే విధంగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జనరేటర్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను అందుబాటులో ఉంచుతామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్‌లు, అంబులెన్స్‌లను ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. వివిధ రాష్ట్రాల నుంచి ఒకటి, రెండు రోజులు ముందే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు ప్రజలు చేరుకునే అవకాశం ఉందని.. వారికి జైశ్వాల్ సమాజ్, అగర్వాల్ సమాజ్, శ్రీకృష్ణ కమిటీ, బద్రి విశాల్ పిట్టి వంటి పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో అల్పాహారం, భోజనం అందించే ఏర్పాట్లు చేస్తారని, వారికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాజాసింగ్, ఎమ్మెల్సీ రహమతుల్లా బేగ్, కార్పొరేటర్ శంకర్ యాదవ్, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, వాటర్‌వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, సీజీఎంప్రభు, జీఎం షరీఫ్, సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, ఆబిడ్స్ ఏసీపీ పూర్ణచందర్‌రావు, ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్, ఏసీపీ కోటేశ్వర్‌రావు, ట్రాన్స్‌కో సీజీఎం నరసింహ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిషోర్ వ్యాఖ్యలు దుర్మార్గం..

- దళిత అడ్వకేట్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఎంఆర్‌పీఎస్ కొడుకులంటూ పరుష పదజాలాన్ని ప్రయోగించటం దుర్మార్గమంటూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. దళితబంధు అవినీతి పై ప్రశ్నించినందుకు దళిత న్యాయవాది యుగేందర్‌పై ఎమ్మెల్యే అనుచరులు భౌతిక దాడికి పాల్పడటం సమంజసం కాదని తెలిపారు. దళిత బంధులో అవినీతి జరిగిన దానిని స్వయానా సీఎం కేసీఆర్ అంగీకరించారని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని గుర్తు చేశారు. అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదీపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడడం శోచనీయమని తెలిపారు. దళితబంధు రాజకీయలకతీతంగా అర్హులైన దళితులందరికి ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్ ప్రకారం అందరికి ఇవ్వాలని కోరారు. దళిత ఎమ్మెల్యేగా ఉండి దళితులపై పరుష పదజాలం వాడడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న న్యాయవాదికి మెరుగైన వైద్యం అందించాలనీ, దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తుంగతుర్తి నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్యను సష్టించడం సరికాదని పేర్కొన్నారు. ప్రశ్నిస్తున్న నాయకుల మీద, జర్నలిస్టుల మీద, మేధావుల మీద దాడులు శోచనీయమని తెలిపారు.

తాగునీటి కోసం ఇబ్బందులు


ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకులు

- మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం ఏనే కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈదులగూడెం ఏనే ప్రాంతంలో 350 కుటుంబలకుపైగా నివసిస్తున్నాయని, కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. రోడ్లు, డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందని, కనీసం నడవలేని పరిస్థితి ఉందని వాపోయారు. డ్రెయినేజీ లేక మురుగునీరంతా రోడ్డుపై చేరుతుందని, దాని ఫలితంగా దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పారు. కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేసి నల్లాలు బిగించారని, కానీ మంచినీరు ఇప్పటివరకు రాలేదని తెలిపారు. మంచినీరు లేక బోరు నీటితో దాహార్తి తీసుకుంటున్నారని చెప్పారు. ఎంతోమంది నిరుపేదలు అక్కడ నివసిస్తున్నారని వారికి రేషన్ కార్డులు, పింఛను కూడా అందడం లేదన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, మంచి నీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు, పాలకులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరువధిక నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్‌చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రెమిడాల పరుశరాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, కౌన్సిలర్ ఎంఎ గని, కాలనీవాసులు పాల్గొన్నారు.



జంట జలాశయాల రక్షణకు భవిష్యత్ కార్యాచరణ

సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

నవతెలంగాణ-కంటోన్మెంట్

గండిపేట(ఉస్మాన్‌సాగర్), హిమాయత్‌సాగర్ జలాశయాలను రక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు. గురువారం హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని గురుస్వామి హాల్‌లో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఆధ్వర్యంలో '111 జీవో రద్దు పట్నానికి పాడె' అంశంపై సదస్సు నిర్వహించారు. తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షుడు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పర్యావరణవేత్తలు, మేధావులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, విద్యావేత్తలు సుదీర్ఘ చర్చలు చేశారు. భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలు చేశారు.

ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రభుత్వం 111 జీవో రద్దు చేసి పట్నానికి పాడె కడుతున్నదన్నారు. హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలకు తాగు నీరందించే గండిపేట (ఉస్మాన్‌సాగర్), హిమాయత్‌సాగర్ జలాశయాలు మరో హుస్సేన్ సాగర్‌గా మారే ప్రమాదం ఉందన్నారు. జీవో 111 ఎత్తేయడంతో జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇప్పటికే పెరిగిన భారీ నిర్మాణాల వల్ల ఎన్నో విలువైన పక్షి జాతులు అంతరించాయని, భవిష్యత్తులో ఈ ముప్పు ఇంకా ఎక్కువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను ధిక్కరించి ప్రభుత్వం జీవోను ఎత్తివేయడం పట్ల నిరసన తెలుపుతున్నామన్నారు.

ప్రొఫెసర్ దొంతే నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 111 జీఓ రద్దు వల్ల జరిగే నష్టాల గురించి తెరపై వివరాలను చూపిస్తూ గణాంకాలను, వివిధ కమిటీల నివేదికలపై సమగ్ర సమాచారంతో వివరించారు. మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ.. నిస్వార్థులైన మేధావులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, పర్యావరణ సంరక్షకులు 10 మందితో కమిటీ వేసి సర్వే చేయించాలని, లేనియెడల ఈ కమిటీ కోసం సుప్రీంకోర్టును సైతం ఆశ్రయిద్దామని అన్నారు. కొందరు రాజకీయ నేతలంతా దొంగల ముఠాగా తయారయ్యారని విమర్శించారు. వారు దోచుకున్న డబ్బంతా విదేశాలకు తరలించి ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆరోపించారు. అలాగే 84 గ్రామాలలో పర్యటించి నిజమైన రైతుల వివరాలు, భూములు ఎవరెవరి దగ్గర ఉన్నాయన్న విషయంపై కూడా సర్వే చేయాలని తీర్మానించారు. ఈ సదస్సులో ప్రొ.నర్సింహారెడ్డి, ప్రొ.పురుషోత్తం రెడ్డి, ప్రొ.సుబ్బారావు, హైకోర్ట్ సీనియర్ అడ్వకేట్ రచనారెడ్డి, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్ట్ శ్రీనివాస్, శభాజ, విద్యావంతుల వేదిక నాయకులు నాగన్న, మాజీ సైనికుడు డా.ఇంద్రసేన రెడ్డి, రైతు సంఘం నాయకులు రవి, ఇతర నాయకులు సురేందర్, పిట్టల నగేష్ ముదిరాజ్, డా.సురేందర్, హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య, నగర నాయకులు ఎం శ్రీనివాసరావు, నాగేశ్, సంగీత, కె రమేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆవులపల్లి జలాశయం పనులు ఆపాలి

- కేఆర్ఎంబీకి సర్కారు లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఆవులపల్లి జలాశయం పనులు నిలిపి వేయకుండా ఏపీ ప్రభుత్వం కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) చైర్మెన్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర సాగునీటి,పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్ దాదాపు 36 పేజీల లేఖను కేఆర్ఎంబీకి పంపారు. ఈ మేరకు పనులను వెంటనే ఆపడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

పీఆర్ ఇంజినీరింగ్ శాఖ పునర్వ్యవస్థీకరణపై మంత్రులకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖను భారీ స్థాయిలో పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో ఆ శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చారు. శాఖ పునర్వ్యవస్థీకరణ మూలంగా పీఆర్ ఇంజినీరింగ్ శాఖ పనితీరు చాలా మెరుగుపడుతుందనీ, తద్వారా మంచి ఫలితాలు తీసుకురావడానికి అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఆయా స్థాయిల్లో ప్రభుత్వం ఇటీవల 87 పోస్టులను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. మంత్రులను కలిసినవారిలో పీఆర్ ఇంజినీరింగ్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఏజీ సంజీవరావు, సీఈ జీ సీతారాములు, ఎస్ఈ అశోక్, సురేశ్‌చంద్రారెడ్డి, ఈఈ ముజీబ్, డీఈ చంద్రమౌళి తదితర అధికారులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

- 21రకాల ఉత్సవాల్లో వారికి స్థానం లేదా ?: ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో వికలాంగులను విస్మరించిందనీ, వారికి 21 రకాల ఉత్సవాల్లో స్థానం లేదా? అని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె వెంకట్, ఎం అడివయ్య గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉత్సవాలను ఆహ్వానిస్తున్నామనీ, అయితే వీటిలో వికలాంగులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలో 12శాతంగా ఉన్న వికలాంగులకు దశాబ్ది ఉత్సవాల్లో స్థానం దక్కకపోవటం అన్యాయమని తెలిపారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం గత 10ఏండ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్థం అవుతుందని తెలిపారు. 2016 ఆర్‌పీడీ చట్టం ప్రకారం ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న ఉత్సవాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేయాలని గుర్తుచేశారు. సర్కారు రూపొందించిన కరపత్రంలో వీరి ప్రస్తావన లేకపోవడం ప్రభుత్వ ఆలోచనా తీరుకు అద్దం పడుతున్నదని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేయాలనీ, ప్రత్యేకంగా ఒక రోజు వికలాంగుల వేడుకలు జరపాలని డిమాండ్ చేశారు.

ప్రజల్లో చైతన్య స్ఫూర్తి కలిగించిన నటుడు మాదాల రంగారావు

- సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె.నారాయణ
- సామాజిక, రాజకీయ పరిస్థితులపై సినిమాలు తీసి చరిత్ర సృష్టించారు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

నవతెలంగాణ-ముషీరాబాద్

అభ్యుదయ, విప్లవ చిత్రాలతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తి కలిగించిన నటుడు మాదాల రంగారావు అని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ తెలిపారు. ప్రజా కళాకారుడు, విప్లవ సినీ నటుడు, నిర్మాత, దర్శకులు, రెడ్ స్టార్ మాదాల రంగారావు 75వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ఇప్టా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు ప్రముఖ సినీ నటుడు మాదాల రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.నారాయణ మాట్లాడుతూ.. సమాజంలో వేళ్లూనుకున్న అవినీతి, అన్యాయం, దౌర్జన్యాలు, అణచివేత, రాజకీయ దుర్వినియోగాలను మాదాల రంగారావు 1980-90 దశకంలోనే సామాజిక విప్లవ సినిమాలతో తెరపై చూపించి సంచలనం సృష్టించారని చెప్పారు. మారుతున్న పరిస్థితుల్లో కూడా నమ్మిన సిద్ధాంతాలను తుదిశ్వాస వరకు విడవకుండా ఉన్న గొప్ప వ్యక్తి మాదాల రంగారావు అని కొనియాడారు.



సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. సామాజిక, రాజకీయ పరిస్థితులపై సినిమాలు తీసి మాదాల రంగారావు చరిత్ర సృష్టించారని చెప్పారు. అన్యాయాన్ని, అణచివేతను వెండితెరపై వర్ణించేందుకు రంగారావు ఎప్పుడూ ప్రయత్నించేవారని, రాజకీయాలు, సామాజిక అంశాల్లో చీకటి కోణాలను తన సినిమాల్లో చూపించేవారని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి, కమ్యూనిస్టు భావజాలమే ఆయనలోని కళకు సానపెట్టిందని అభిప్రాయపడ్డారు. సినిమాల ద్వారా మాదాల రంగారావు సామాజిక మార్పునకు అలుపెరగని కృషి చేశారని చెప్పారు.

నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ.. మాదాల రంగారావు పేరు చెప్పగానే ఆయన నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన పలు విప్లవ చిత్రాలు గుర్తుకొస్తాయన్నారు. అధ్యక్షత వహించిన మాదాల రంగారావు తనయుడు మాదాల రవి మాట్లాడుతూ.. నాన్న తన కోసం కాకుండా ప్రజల కోసమే సినిమాలు తీశారనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. ఆయన తన తుది శ్వాసవరకు కమ్యూనిస్టులు ఐక్యంగా ఉండాలని కోరుకునేవారని, నేను కూడా నాన్నలాగే కమ్యూనిస్టులు ఐక్యంగా కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, అరుణోదయ విమలక్క, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి జి.రవి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకుటు రాజేష్, ఇప్టా జాతీయ ప్యాట్రన్ సభ్యులు నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి, రచయిత డా.ఎస్వీ సత్యనారాయణ, ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ నిర్మాత పోకూరి బాబురావు, ప్రముఖ గాయకులు, సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ సినీ దర్శకులు మద్దినేని రమేష్, బాబ్జీ, తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం చైర్మెన్ భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్య కుటుంబానికి ఉప్పల ఫౌండేషన్ అండ



నవతెలంగాణ -నాగోల్

నగరంలోని కాప్రాకు చెందిన పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. గురువారం ఓ పేద ఆర్యవైశ్య కుటుంబం ప్రవళిక వివాహానికి సాయం చేయాలని కోరుతూహైదరాబాద్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్తను తన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో...ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా పుస్తె, మెట్టెలు, చీర, గాజులను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు, వాసవీ సేవా కేంద్రం మాజీ అధ్యక్షుడు కాసనగొట్టు రాజశేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రత్యేకంగా పరిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం 22, 28వ డివిజన్లలో కార్పొరేటర్లు లిక్కీ మమత కృష్ణారెడ్డి, సూర్ణగంటి అర్జున్‌లతో కలిసి మేయర్ పర్యటించి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వీరన్నగుట్ట సుందరీకరణ పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్‌లో ఉన్న వీరన్నగుట్ట మీద 13.75కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులను త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం వీరన్నగుట్ట పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. వీరన్నగుట్టలోని శివాలయం చుట్టూ అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ దేవాలయం చుట్టూ ఉన్న 6.5 ఎకరాల స్థలంలో ఒక పెద్ద దివ్యక్షేత్రం, రాక్ గార్డెన్స్ కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. అయితే 6.5 ఎకరాల స్థలం సరిపోకపోవడంతో పక్కనే ఉన్న 3.5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కూడా కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్పందించిన కలెక్టర్ స్థలాన్ని ఇవ్వడానికి ఒప్పుకున్నారని, ప్రతి శివరాత్రికి లక్ష మంది ప్రజలు వచ్చి స్వామి వారిని దర్శించుకునేవిధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

కొండమీదకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం సరిగ్గా లేనందున అధునాతన రోడ్డు, మెట్ల మార్గాన్ని కూడా ఆధునీకీకరణ చేస్తున్నట్లు వివరించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గుడి యొక్క సరిహద్దులు గుర్తించి చుట్టూరా కంపౌండ్ వాల్ నిర్మించామన్నారు. కొండ మీద ఒక కోనేరు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సుందరమైన పార్క్, యోగా కేంద్రం, గోశాల, చిన్న పిల్లలు ఆడుకోవడానికి క్రీడా పరికరాలను కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. శాటిలైట్ సర్వే చేసినట్లు చెప్పారు. ముందుగా ప్రహరీ గోడ పనులు ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ వీరన్న గుట్టను అత్యంత సుందరీకరణగా చేయడమే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎంఆర్ఓ సంధ్యారాణి, హెచ్‌ఎండీఏ ఈఈ ముంతాజ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రభుత్వం చేయూత

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఏఆర్ మొబైల్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ జల్‌పల్లి గ్రామంలో గురువారం ఏఆర్ గ్రూప్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఏఆర్ మొబైల్స్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జల్‌పల్లిలోని రోడ్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, కౌన్సిలర్లు శంషుద్దీన్, లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు షేక్ జహంగీర్, సయిద్ పటేల్, సూరెడ్డి సత్తిరెడ్డి, పోలేమోని నాగేష్ ముదిరాజ్, యంజాల అర్జున్, షేక్ జహీరుద్దీన్, సయిద్ ఇంద్రిస్ మల్లికార్జున్, నవాజ్ భాయ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో స్వేరోస్ విక్టరీ డే సంబరాలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం స్వేరో విక్టరీ సంబరాలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఎర్ర అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహకారంతో గురుకుల పాఠశాల విద్యార్థులు మలావత్ పూర్ణ, సాధన పల్లి ఆనంద్ కుమార్‌లు మే 25, 2014న అతి చిన్న వయసులోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరాన్ని అధిరోహించి ప్రపంచానికి మేము ఎవరికంటే తక్కువ కాదు అని నిరూపించారని తెలిపారు. ఈ సాహస చిన్నారులను ఆదర్శంగా తీసుకుని ఈ రోజు బాలాపూర్ స్వేరో సర్కిల్ విద్యార్థులు బాలాపూర్‌లోని ఎత్తైన దేవతల గుట్టను ఎక్కడం జరిగిందని చెప్పారు. ఆ చిన్నారుల సాహసాన్ని మరొక్క సారి గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఎర్ర అశోక్ కుమార్, ప్రుథ్వీ రాజ్ లు తదితరులు ఉన్నారు.

మంత్రి హయాంలో ఆర్కేపురం మరింత అభివృద్ధి



నవతెలంగాణ - చైతన్యపురి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హయాంలో ఆర్కేపురం డివిజన్ మరింత అభివృద్ధి చెందిందని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మలు అన్నారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. చిత్రలే అవుట్ కాలనీలోని బీటీ రోడ్లకు రూ. 89 లక్షలు, పార్కు అభివృద్ధికి రూ. 8 లక్షల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చిత్ర లేఅవుట్ కాలనీలో డివైడర్ గ్రిల్స్ కోసం రూ. 23 లక్షలు, ఆర్కే పురం పార్కులో రూ. 9 లక్షలతో ఓపెన్ జిమ్, హరిపురి కాలనీలో రూ.9 లక్షలు ఓపెన్ జిమ్ కోసం, సౌభాగ్యపురం కాలనీ పార్కులో రూ. 12 లక్షలతో టైల్స్, కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. జనప్రియ గార్డెన్ నుంచి హరిపురి కాలనీ పార్క్ వరకు రూ. 46 లక్షలతో సీసీ రోడ్డు మరమ్మతులు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్‌నగర్ ఫేస్ టు నుంచి న్యూ హరిపురి కాలనీ వరకు రూ.16 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ. 4లక్షలతో సరోజినీ నగర్ కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనుల, వాస్తు నగర్ కాలనీలో రూ.10లక్షలతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ ఆలయ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ జగిని రమేష్ గుప్తా, ఎంపి సాజిద్, కంచర్ల శేఖర్, దుబ్బాక శేఖర్, ఫరీద్ పాష, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ -నాగోల్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. హైదరాబాద్ నాగోల్‌లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల శిక్షణ సంస్థ 'శైలి' తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాస గుప్తా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులు తమ వృత్తిలో రాణించడానికి డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో మీడియా నిర్వర్తించిన పాత్ర ఎనలేనిదని, తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అన్నివేళలా అండగా నిలుస్తోందన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సర్దార్ పుటం పురుషోత్తం మాట్లాడుతూ డీజేఎఫ్ చేస్తున్న కృషికి అన్ని రకాలుగా మద్దతుగా ఉంటానన్నారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల రామారావు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా డీజేఎఫ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. డీజేఎఫ్ జాతీయ గౌరవాధ్యక్షుడు పోలిశెట్టి విశ్వనాథ్ మాట్లాడుతూ పాత్రికేయులు తమ విధినిర్వహణలో ఎనలేని కీర్తప్రతిష్టలను సంపాదించడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తమ ఉనికిని చాటేలా శైలిలో శిక్షణ పొందే విద్యార్థులకు ఆచరణాత్మక తరగతులను నిర్వహిస్తామన్నారు. తెలంగాణ డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాసం రత్నాకర్ పటేల్, కొంతం యాదిరెడ్డి, డీజేఎఫ్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు జాదవ్‌లు మాట్లాడుతూ పాత్రికేయుల హక్కుల సాధనకు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ జాతీయ పీఆర్వో సిద్దు బట్రాజ్, డీజేఎఫ్ రాష్ట్ర నేతలు కంకణాల శ్రీనివాస్, శంకర్ నాయక్, దారా మధు, గీత, బంద్రు శ్రీనివాస్, విద్యార్థులు, వివిధ జిల్లాల పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో 'ఎస్సార్' అద్భుత ర్యాంకులు



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించినట్లు జోనల్ ఇంచార్జి బంగారు బాబు, రవి, ఏజీఎంలు శ్రీనివాస్ గౌడ్, సురేష్, జేమ్మిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో జి సాత్విక్ 41వ ర్యాంకు, అగ్రికల్చర్ విభాగంలో బాలరాజ్ 63వ ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో మణిదీప్ రెడ్డి 70, నర్మదా 71, దీక్షిత్ రెడ్డి 153, అగ్రికల్చర్ విభాగంలో ఎం సింధు 254, వెయ్యిలోపు 23 మంది ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో దిల్‌సుఖ్‌నగర్ జోన్ విభాగంలో సాధించినట్లు తెలిపారు. అనంతరం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి, వెంకటేశ్వర్ రెడ్డి, మాధవి, సుధీర్, అరుణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తులు



నవతెలంగాణ- ఘట్కేసర్

రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలకు మేడ్చల్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని యువతీ యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్ఎస్‌యూఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల రాహుల్ యాదవ్ సూచించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా జూన్ 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ముందుగా 7661899899 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఒక ఎస్ఎంఎస్‌ను పొందుతారని, ఆ లింకు ద్వారా వారి వివరాలను అందులో జూన్ 17వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రథమ బహుమతి కింద ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతి టాబ్లెట్‌తోపాటు ప్రతి నియోజకవర్గంలో 40 ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులలో 10 స్మార్ట్ వాచ్‌లు, 10 హార్డ్ డ్రైవ్‌లు, 10 ఇయర్ బర్డ్స్, 10 పవర్ బ్యాంకులను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ప్రత్యేక బహుమతుల కింద ఎలక్ట్రిక్ స్కూటర్లను కూడా బహూకరిస్తున్నట్లు చెప్పారు. ఈ బహుమతులను కాంగ్రెస్ జాతీయ చైర్ పర్సన్ సోనియా గాంధీ చేతుల మీదుగా హైదరాబాదులో ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు. ఈ పోటీల్లో 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని..భారతదేశ భౌగోళిక చరిత్ర, సంస్కృతి, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక ఉద్యమాలపై ప్రశ్నలు ఉంటాయని ఆయన వివరించారు. క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే 8142903456, 8142803456 నెంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, శ్రీధర్, సాయి చరణ్ , రామ్ పాల్గొన్నారు.

స్కై వాక్ తో మారుతున్న ఉప్పల్ రూపురేఖలు

- ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ - ఉప్పల్

ఉప్పల్ రింగ్ రోడ్‌లో రూ.25కోట్లతో నిర్మిస్తున్న స్కై వాక్‌తో ఉప్పల్ రూపురేఖల మారుతున్నాయని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ రింగ్ రోడ్ లోని స్కై వాక్ పనులను కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి, హెచ్‌ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి త్వరలో స్కై వాక్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. దీంతో ఉప్పల్ క్రాస్ రోడ్ వద్ద ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. ఉప్పల్ క్రాస్ రోడ్ లోని నాలుగు రోడ్లను కలుపుతూ ఈ స్కై వాక్‌కు 8 లిఫ్టు, నాలుగు ఎస్కలేటర్లు, వాటిని ఆనుకొని ఆరు మెట్ల దారి నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ డీఈ సుభాష్, ఏఈ చందు, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఇంజనీర్ నాగేందర్, ఏఈ వసంత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, మస్క సుధాకర్, అన్న వెంకటేష్, గొరిగే ఐలేష్, భరత్ రెడ్డి, శ్రీకాంత్, వేముల వెంకట్ రెడ్డి, అరటికాయల వంశీ ముదిరాజ్, నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

'సైదాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా'



నవతెలంగాణ - సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలో మేనేజర్ శ్రవణ్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు సుభాష్, కార్యకర్త అనిల్‌తో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ, మంచినీరు, పరిశుభ్రత, పరిరక్షణ, విద్యుత్ తదితర సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'భూ కబ్జాలు, వర్గపోరు సృష్టిస్తూ పబ్బం గడుపుతున్న సుధీర్‌రెడ్డి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అనుచరులతో భూ కబ్జాలు, వర్గ పోరును సృష్టిస్తూ పబ్బం గడుపుకునే వ్యక్తి అని ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ విమర్శించారు. ఎల్బీనగర్ జర్నలిస్టు వర్కింగ్ జేఏసీ మీట్ ది ప్రెస్‌లో గురువారం ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇండ్లు కట్టుకోవడానికి నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నువ్వే నాకు బద్ధ శత్రువు..నీపై విజయాన్ని సాధించేవరకు విశ్రాంతి చెందను అంటూ రామ్మోహన్ గౌడ్ ఓ సవాలు విసిరారు. ఎల్బీనగర్‌లో సబండ వర్గాల ప్రజలకు నువ్వేంటో నేనేంటో బాగా తెలుసు...నా హయంలో అభివృద్ధి ఎంత జరిగిందో, నీ హయాంలో ఇప్పుడు అవినీతి ఎంత జరిగిందో లెక్కలతో సహా పక్కాగా ఉన్నాయని..మన ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి అంబేద్కర్ విగ్రహం ఎదుట చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నాకు పెళ్లి కానప్పటి నుంచే రాజకీయంలో ఉన్నాను, ఎల్బీనగర్లో అనువనువు నాకు తెలుసు, నేను ఎన్ని భూములు, ఆస్తి నష్టం పోగొట్టుకున్నాను, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నేను దేనికైనా సిద్ధం.. మరి నువ్వు సిద్ధమా అంటూ అనేక ప్రశ్నలను సంధించారు.

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అవినీతి బాగోతాన్ని అధిష్ఠానానికి ఏనాడో చేరవేశానని మీడియా ముందు ఘాటుగా స్పందించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. తర్వాత మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ రమణారెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, ముద్ద గోని లక్ష్మీప్రసన్న, మాజీ కౌన్సిలర్లు త్రివేది ప్రేమ్ నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆదేశాల మేరకు నియోజకవర్గ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రయినేజీ, తాగునీటి సరఫరా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని అన్నారు. తర్వాత జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్ పేట్ కార్పొరేటర్ మహమ్మద్ సైఫుద్దీన్ షఫీ, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్‌లో 'నారాయణ' దుందుభి



నవ తెలంగాణ - చైతన్యపురి

ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాలలో దిల్‌సుఖ్‌నగర్ నారాయణ డే స్కాలర్స్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కోర్ డీన్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 147 ర్యాంకుతో పాటు మొదటి స్థానంలో దిల్‌సుఖ్‌నగర్ డివిజన్ నుండి నాగ సాయి నిలిచాడని చెప్పారు. 500 ర్యాంకులోపు 5 మంది విద్యార్థులు, 1000 ర్యాంకు లోపు 18 మంది, 5000 లోపు 115 మంది, పదివేల లోపు 221 మంది విద్యార్థులు ఘనత సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల పట్టుదల, కృషితోనే ఇలాంటి మంచి ఫలితాలు రాబట్టామని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిన్ అమరేందర్, డీజీఎం రాజు, ప్రిన్సిపాల్ జగదీష్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రమేష్, రవీందర్, శేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - ఉప్పల్

ఉప్పల్ డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మాల బస్తీలో రూ.31లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని అన్ని కాలనీలకు కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ఏఈ వసంత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, మస్క సుధాకర్, అన్న వెంకటేష్, గొరిగే ఐలేష్, భరత్ రెడ్డి, శ్రీకాంత్, వేముల వెంకట్ రెడ్డి, అరటికాయల వంశీ ముదిరాజ్, నాగూర్ భాష, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా డివిజన్ అభివృద్ధి

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ- ఉప్పల్

డివిజన్‌లోని అన్ని కాలనీలను దశల వారీగా అభివృద్ధి చేసి, డివిజన్ రూపురేఖలే మారుస్తానని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. సౌత్ ప్రశాంత్ నగర్‌లో చేపట్టిన నూతన సీసీ రోడ్డు పనులను గురువారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని తెలిపారు. రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుళ్ల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, బాణాల నారాయణరెడ్డి, ఎండీ షఫీ, ఎండీ గౌస్, కొల్లూరి శ్యామ్, సౌత్ ప్రశాంత్ నగర్ కార్యవర్గం రాములు, దశరథ, కృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ -నాగోల్

హైదరాబాద్‌లోని ఉప్పల్, రామంతపూర్‌లలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ కొత్తపల్లి రమేష్, కోశాధికారి బోనగిరి శ్రవణ్, బోనగిరి శ్రీనివాస్, ఐవీఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక చైర్మన్ బోనగిరి శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం, హైవే రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు లోకేష్ గుప్తా , జంగయ్య ప్రకాష్, మేడ్చల్ జిల్లా మహిళా విభాగం సభ్యులు సుజాత, లావణ్య, నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా శివ శంకర్



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా బి.శివ శంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నన్ను నమ్మి ఇచ్చిన పదవీని నేను కాపాడుకుంటానని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. తెలంగాణలో మరోసారి కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి పితృవియోగం



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయ కుడు గోపాల్ నాయక్ తండ్రి నైనావత్ శంకర్ నాయక్ బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురువారం బాలాపూర్ చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుండోజి రఘునందన్ చారి, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, సుమంత్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, తుఫాన్ రెడ్డి ఉన్నారు.

బోయిన్‌పల్లి ఎస్ఐ మృతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వీరమల్లు శ్రీనివాస్ (58) అనారోగ్యంతో మృతి చెందినట్టు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఆయనకు భార్య విజయ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ అనారోగ్యంతో ఈనెల 8న చికిత్స నిమిత్తం గ్లోబల్ ఆస్పత్రిలో చేరాడు. అయితే జాండీస్ (కామెర్లు) రావడంతోపాటు లివర్ చెడిపోవడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐలు యుగేందర్, రాజులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

24 జే ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం 24 జే ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. గురువారం రామకష్ణాపురంలో ఈ బస్సు సర్వీస్‌ను సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి, కుషాయిగూడ డీఎం చంద్రకాంత్‌తో కలిసి ప్రార భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ బస్సు సర్వీస్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామని చెప్పారు. రోజుకు అటు, ఇటు 6 ట్రిప్పులు నడుస్తాయన్నారు. ఆర్టీసీ సేవలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు.

బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం..

- కార్మికవర్గ ఐక్యతను కాపాడుకుందాం
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను, మతోన్మాద విద్వేష రాజకీయాలను వ్యతిరేకిస్తూ తమ ఐకత్యను కాపాడుకోవడమే నేడు కార్మిక వర్గం ముందున్న ప్రధాన కర్తవ్యమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సీఐటీయూ సిటీ కార్యాలయంలో 'బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్-మతోన్మాద విధానాలు-కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కె. అజయ్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదనే భయంతో కార్మికవర్గ ఐక్యతను పక్కదారి పట్టించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని, భావోద్వేగాలతో మతాన్ని రాజకీయ స్వార్థం కోసం దుర్వినియోగపరుస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కూరుకుపోయి.. అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ పెరిగి.. పెట్టుబడిదారులు లాభాలు గణనీయంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ- ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు కొన్నేండ్లుగా దేశంలో మైనార్టీల పట్ల విద్వేషం రెచ్చగొడ్తున్నాయని, హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలను, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అవినీతి కుంభకోణాలను, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెంపుదల తదితర సమస్యలపై నిలదీస్తున్న వారిని దేశ ద్రోహులుగా చిత్రిస్తున్నారని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేదల ఇండ్లు కూల్చుతున్నారని, సజీవదహనాలకు పాల్పడుతున్న సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఆర్టికల్ 370, 31ఎ రద్దు, సీఏఏ, ఎన్ఆర్, ఎన్పీఆర్ పేరిట వేధింపులు, ట్రిపుల్ తలాఖ్, హిజాబ్, అజాన్, హలాల్, గొడ్డు మాంసం తరలిస్తున్నారని మైనార్టీలపై మూక దాడులు, గో రక్షణ పేరిట హత్యలు, కామన్ సివిల్ కోడ్ వంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కాశీ, మధుర, అంజనాద్రి (హనుమంతుడు పుట్టిన స్థలం) పేరిట వివాదాలు సృష్టించారని తెలిపారు. దేశవ్యాప్తంగా మైనార్టీల ప్రార్థనా స్థలాలపై దాడులతో పాటు మత సామరస్యానికి నిలయంగా ఉన్న హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి టెంపుల్ పేరిట ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ మనుధర్మ సిద్ధాంతం ప్రకారం మహిళలకు చదువుతో పాటు ఉద్యోగాలు చేసే హక్కును నిరాకరిస్తుందన్నారు. దళిత, గిరిజన, బలహీన తరగతులను శూద్రులుగానే బతకమని ఆదేశిస్తుందని,. సనాతన ధర్మం. పేరుతో ఫ్యూడల్ వ్యవస్థను బలపరుస్తుందన్నారు. ఈ విషయాలన్నింటినీ కార్మిక వర్గం చైతన్యంతో ఆలోచించి తమ ఐక్యతను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని జె. వెంకటేష్ కోరారు.

సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, భిన్న సంస్కృతీ, సాంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశానికి ప్రపంచ దేశాల్లో సమున్నత గౌరవం ఉందని, బీజేపీ- ఆర్ఎస్ఎస్ శక్తుల స్వార్థపూరిత రాజకీయాలతో మత విద్వేషాలు మరింత రగిలితే దేశ ప్రతిష్టకు భంగం కలగడమే కాకుండా ఆర్థిక సార్వభౌమత్వానికి, అభివృద్ధికి తీవ్ర ఆటంకమన్నారు. ప్రజల ఐక్యతకు, కార్మికవర్గ హక్కులకు ప్రతిబంధకం అని విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం కదలాలన్నారు. సదస్సులో సీఐటీయూ నగర కోశాధికారి ఆర్.వాణి వందన సమర్పణ చేశారు. ఈ సదస్సులో సీఐటీయూ నగర నాయకులు, సి. మల్లేష్, వి.కామేష్ బాబు, జి.రాములు, టి.మహేందర్, పి. మల్లేష్, పి.శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ, పి. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళతో పాటు మరో వ్యక్తిపై వీధి కుక్కల దాడి



నవతెలంగాణ-కాప్రా

మహిళతో పాటు మరో వ్యక్తిపై వీధి కుక్కల దాడి చేసిన ఘటన కాప్రాలోని శివ సాయి నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ కు చెందిన అంజమ్మ శివ సాయి నగర్‌కు తన కూతురు ఇంటికి వచ్చింది. గురువారం ఆమె ఇంటిముందు కూర్చుని ఉండగా వీధి కుక్క దాడి చేశాయి. మహిళ కుడి కాలుపై రెండు చోట్ల తీవ్రంగా కరిచాయి. దాంతో ఆమెకు రక్తస్రావం జరగగా చికిత్స నిమిత్తం స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించి ఇంజక్షన్లు వేయించారు. ఇదే కాలనీలో మైసమ్మ గుడి దగ్గర ట్యూషన్ వద్దకు తన కుమారుడిని తీసుకువెళ్లేందుకు దమ్మాయిగూడ ఎల్ఎస్ఆర్ కాలనీకి చెందిన వ్యక్తి రాగా అతనిపై మరో వీధి కుక్క దాడి చేసి గాయపరిచింది. జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్, వన్యప్రాణి విభాగం అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళలు-చట్టాలు అంశంపై ఐద్వా ఆధ్వర్యంలో సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు-చట్టాలు అంశంపై ఐద్వా హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో పోలీసు అకాడెమీలో టీచింగ్ ఫాకల్టీ గా ఉన్న ఆదోని లత పాల్గొని మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతమున్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే తమకు జరిగే అన్యాయాలపై సరైన న్యాయం పొందే అవకాశాలు ఉంటాయని చెప్పారు. మహిళలకు ఉన్న ఆస్తి హక్కు,వారసత్వ హక్కు,సమానత్వ హక్కులతో పాటు వారికున్న అనేక చట్టాల గురించి వివరించారు. గృహహింస నిరోధక చట్టం,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, పోక్సో చట్టం మొదలైన చట్టాల గురించి, అందులోని అనేక క్లాజ్ ల గురించి సవివరంగా తెలియచేసి మహిళల పలు సందేహాలకు సమాధానాలతో వివరించారు. అలాగే ఐలు నాయకులు పార్థసారథి, మాధవరెడ్డి,రామచంద్రారెడ్డి మహిళలు. అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.జ్యోతి,శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పద్మశ్రీ,సౌత్ జోన్ ఐద్వా కమిటీ నాయకులు లక్ష్మమ్మ,సెంట్రల్ సిటీ అధ్యక్షురాలు ఏ పద్మ, పీ.విమల, షాబానా,శారదా,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ అన్నారు. గురువారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే హన్మంతరావు సహకారంతో డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో ఈ కాలనీలో తాను పర్యటించిన సమయంలో కాలనీవాసులు రోడ్డు వేయాల ని కోరగా, తాను వెంటనే స్పందించి సీసీ రోడ్డు వేయి స్తున్నట్టు చెప్పారు. అడిగిన వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు కాలనీ వాసులు, కార్పొరేటర్‌కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈ కార్తీక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నవీన్, కాలనీ వాసులు మల్లేష్ గౌడ్, కృష్ణ, భాస్కర్, జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు లోకేష్ ,కుట్టి, మోసిన్, మవన్, జందార్, లక్షణ్ రావు పాల్గొన్నారు.

భర్త మృతిని తట్టుకోలేక భార్య ఆత్మహత్య



నవతెలంగాణ-అంబర్‌పేట

వివాహమైన ఏడాదిన్నరకు భర్త మృతి చెందడంతో తట్టుకోలేని భార్య తాను కూడా ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్ఐ సాల్వేరు మల్లేశం వివరాల ప్రకారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని డీడీ కాలనీకి చెందిన సాహితి (29) దాదాపు ఏడాదిన్నర క్రితం వనస్థలిపురంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మనోజ్‌తో వివాహం జరిగింది. వారు అమెరికాలోని డల్లాస్‌లో ఉంటున్నారు. సాహితీ ఈ నెల 2వ తేదీన తన తల్లిదండ్రులను చూడటానికి బాగ్ అంబర్ పేట డీడీ కాలనీకి వచ్చింది. అయితే ఈ నెల 20వ తేదీన మనోజ్ డెల్లాస్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని ఈ నెల 23వ తేదీన ఇండియాకు తీసుకు వచ్చారు. 24వ తేదీ బుధవారం వనస్థలిపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. సాయంత్రం సాహితి తన తల్లిదండ్రులతో కలిసి డీడీ కాలనీలోని తన ఇంటికి వచ్చింది. రాత్రి తన సోదరి సంజనతో కలిసి గదిలో నిద్రించింది. గురువారం ఉదయం 9 గంటల సమయంలో సంజన వాష్ రూమ్‌కు వెళ్లి పది నిమిషాల్లో తిరిగి వచ్చింది. తలుపులు నెట్టగా లోన గడియ వేసి కనిపించింది. ఎంతకీ సాహితి తలుపులు తెరవకపోవడంతో తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ఆమె ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అంబర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'సీపీఐ ప్రజా గర్జన' పోస్టర్ విడుదల



నవతెలంగాణ-కాప్రా

పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సీపీఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయని ఉద్ఘాటిస్తూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలోని ప్రకాశం స్టేడియంలో జూన్ 4వ తేదీన లక్షలాది మందితో 'సిపిఐ ప్రజా గర్జన' పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ తెలిపారు. బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు జూన్ 14 నుంచి మే 14 వరకు 'బిజెపి కో హఠావో- దేశ్ కో బచావో' కార్యక్రమం జరిగిందన్నారు. కేంద్రంలోని బీజేపీ అవలంభిస్తున్న మతోన్మాద విభజన విధానాలను , రాజ్యాంగాన్ని బలహీనవరుస్తూ తీసుకుంటున్న చర్యలు, ప్రయివేటీకరణ వంటి అంశాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. 2వేల నోట్ల రద్దు ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రధాని మోడీ అసమర్థ కోణం మరో సారి అర్థమైనదని వారు విమర్శించారు. తాజాగా వాటిని రద్దు చేయడం ద్వారా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను నిర్వీర్యం చేయడం, పార్లమెంటు ఎన్నికలు, ముందు వచ్చే తెలంగాణ , తదితర రాష్ట్రాల ఎన్నికల్లో పార్టీలకు ఆర్థికంగా చక్రబంధం వేసే బిజెపి పన్నాగంగా కనపడుతోందన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్,సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి జీ. లక్ష్మీ నారాయణ, నేతలు ఏం. నర్సింహా, బాబు రావు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంసెట్ ఫలితాల్లో శ్రీచైతన్య డిడి కాలనీ బ్రాంచీలో చదువుతున్న విద్యార్థి అర్హత సాధించకపోవడంతో మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని చనిపోవడం బాధాకరమని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు మార్కులు, ర్యాంకులు సాధించకపోతే జీవితం వృథా అనే భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్పొరేట్ విద్యాసం స్థలను రద్దు చేయకుంటే విద్యావ్యవస్థ మరింత సంక్షోభంలోకి వెళ్తుందని, తెలంగా ణలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు మార్కులు, ర్యాంకులే జీవితం కాదు..ఎవరు అధైర్య పడకుండా జీవితాన్ని మధ్యలో నష్టపోకుండా ఉండాలని ఎస్ఎఫ్ఐ తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

కల్వర్ట్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ గాంధీ నగర్ లో నూతన కల్వర్ట్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ స్వరూప, వాటర్ వర్క్స్ ఏఈ రోహిత్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం, రాము చారీ, రవి, కృష్ణ గౌడ్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీకి చెందిన యాదగిరికి రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్ళి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యాచరణపై రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేసేందుకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సమావేశంలో హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

- కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాల్టీ 15వ వార్డు ఈస్ట్ గాంధీనగర్ సాయిబాబా గుడి వద్ద ధరణి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను కౌన్సిలర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్, హాస్పిటల్ నిర్వాహకులు శ్రీనివాస్ బృందం పాల్గొంది.

ఎమ్మెల్యే గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కమిటి



నవతెలంగాణ-కాప్రా

ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఎమ్మార్పీఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దళితబంధు అవినీతి పై ప్రశ్నించినందుకు దళిత న్యాయవాది యుగేందర్‌పై ఎమ్మెల్యే అనుచరులు భౌతిక దాడికి పాల్పడడాన్ని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం కేవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఎం కృపా సాగర్, నాగనిగళల బాలపీరు ఒక ప్రకటన విడుదల చేశారు. దళితబంధులో అవినీతి జరిగిన దానిని స్వయాన ముఖ్యమంత్రి అంగీకరిం చారని, అవినీతికి పాల్ప డిన ఎమ్మెల్యేల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదిపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడడం శోచనీయం అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి దళితులపై పరుష పదజాలం వాడడం సమర్థనీయం కాదన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న న్యాయవాదికి మెరుగైన వైద్యం అందించాలని, దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తుంగతుర్తి నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించడం సరికాదన్నారు ప్రశ్నిస్తున్న నాయకుల మీద, జర్నలిస్టుల మీద, మేధావుల మీద దాడులు శోచనీయమన్నారు. ఇలాంటి ఘటనలు, వ్యాఖ్యలు పునరావృతం కాకుడదని పేర్కొన్నారు.



బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఇటీవల కొత్తగా బాధ్యతలు తీసుకున్న సీఐ రవికుమార్ ను గురువారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్, కర్రే జంగయ్య, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, యూత్ నాయకులు చందు యాదవ్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-కంటోన్మెంట్

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని 133 మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని జీఎంఆర్ గార్డెన్లో వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఆయన జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో డివిజన్ లోని అన్ని కాలనీలలో ప్రజల అవసరాలక నుణంగా కనీస సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. తాగునీరు, వాడుక నీరు సమస్యలను గుర్తించి పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుం టున్నామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మంద రమేష్, మంద ఆనంద్ ,ఆర్ఎస్ ప్రసాద్, రాజేందర్ ,డివిజన్ నాయకులు శ్రావణ్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, దేవేందర్ ,సరిత రమేష్, సులోచన పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ నుంచి ఐస్ ఫ్యాక్టరీ వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డుకు సంబంధించిన పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, డీఈ మహేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమా ణాలు పాటించి , సాధ్యమైనం త త్వరగా ఈ రోడ్డు పనుల ను పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, మంద రమేష్, శ్రావణ్ ముదిరాజ్, ఢిల్లీ పరమేష్ శోభన్, సరిత రమేష్, సులోచన, కాలనీవాసులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది



నవతెంగాణ-సిటీబ్యూరో

గనులతోపాటు పర్యావరణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆ రంగ నిపుణులు తెలిపారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ) నేతృత్వంలో 'గనుల తవ్వకాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యం, భౌగోలిక అంశాలు, పర్యావరణ పరిరక్షణ'పై ఈనెల 25, 26న రెండురోజులపాటు జాతీయ సదస్సును ఏర్పాటు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలోని చాణక్య సెమినార్ హాల్లో మొదటిరోజు సెమినార్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గీతం యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.రామ శాస్త్రి, ది సింగరేణి కాలిరీస్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్.వీ.కే.శ్రీనివాస్, ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు, మైనింగ్ డివిజన్ అడ్వైజర్ డాక్టర్. ఎం.ఎస్.వెంకట్ రామయ్య, కే.జే.అమర్నాథ్, ఇఎస్‌సీఐతోపాటు తదితర సంస్థల నుంచి దాదాపు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. 25 టెక్నికల్ అంశాలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్‌రావు మాట్లాడారు. గనులను, పర్యావరణను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మైనింగ్ తవ్వకాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గనుల తవ్వకాల్లో భద్రతను పాటించాలని, పర్యావరణను రక్షించడంతోపాటు భౌగోళిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ సదస్సుకు ది సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, ఎన్ఎండీసీ. సింగరేణీ కాలిరీస్‌తోపాటు తదితర సంస్థలు సహాయసహకారాలు అందించాయని రామేశ్వర్‌రావు తెలిపారు.

మాజీ మేయర్, కార్పొరేటర్‌ను కలిసిన టీచర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

మాజీ మేయర్ డాక్టర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను టీచర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గురువారం కలిసి టీచర్స్ కాలనీ సమస్యలను వివరించారు. కాలనీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ జె నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు బురుగు నరసింహ, మావూరి తిరుమల, కోశాధికారి చల్లా మోహన్ గాంధీ, సలహాదారులు నాయిని శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ చిట్ల దర్శనం, ఆర్గనైజర్ సెక్రెటరీ నరసింహ ముదిరాజ్, బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు, టీచర్స్ కాలనీ సలహాదారులు ఆలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారుతి కొత్త వేరియంట్ జిమ్నీ విడుదల

నవతెలంగాణ-మెహిదీపట్నం



ప్రసిద్ధ కార్ల కంపెనీ మారుతి తన కొత్త వేరియంట్ జిమ్నీని అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 96 వద్ద ఉన్న ఆదర్శ నెక్సా షోరూమ్‌లో విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మహియుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతి కొత్త వేరియంట్ జిమ్నీని తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ గౌడ్ మాట్లాడుతూ తమ ఈ కొత్త మోడల్ శక్తివంతమైన 1462 సీసీ ఇంజన్‌ను కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కారు కస్టమర్లకు అద్వితీయమైన మర్చిపోలేని అనుభవాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ నసిరుద్దీన్, షోరూం మేనేజర్ మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టీం డీ ఎల్ ఆర్ కంపెనీ ప్రారంభం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



బంగారానికి మరింత వన్నెలద్దె టీం డీ ఎల్ఆ ర్ కంపెనీ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, త్రిదండి శ్రీమన్నారాయణ, రామానుజ చిన్న జీయర్ స్వామి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ కార్యదర్శి కె.భూపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, సంఘం ప్రముఖులు తూడి ప్రవీణ్, ఆర్వీ మహేందర్, ఈసంపల్లి వెంకన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్స్ డాక్టర్ అభిమన్య, కే.వేణు, డాక్టర్ నాగేంద్రకుమార్ శాలువాతో సత్కరించారు. ఎంపీ వద్దిరాజు డైరెక్టర్స్‌కు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మెరుగైన పాలన కోసమే వార్డు వ్యవస్థ

- 50వేల జనాభాకు ఒక వార్డు ఏర్పాటు
- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- వార్డు ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు జీహెచ్ఎంసీ వార్డు వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్, జలమండలి ఎండీ దానకిషోర్ వార్డు అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 50 వేల జనాభాకు ఒక వార్డును ఏర్పాటు చేస్తున్నామనీ, వార్డు కార్యాలయాల్లో పది మంది వివిధ విభాగాలకు చెందిన అధికారుల బృందంతోపాటు వార్డు పరిపాలన వ్యవస్థను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని తిరిగి ఫిర్యాదుదారుడికి సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ వార్డు వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. వార్డు స్థాయిలో వచ్చే తాగునీటి సమస్యలు, సివరేజ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ తదితర సమస్యలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సిటీజన్ చార్ట్ ఆధారంగా నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. అధికారులు ప్రజలతో జవాబుదారీ తనంతో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని తెలిపారు. వార్డు లెవెల్ అధికారులు కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ వార్డు పరిపాలన సంబంధించిన నియమావళి పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సత్వరమే ప్రజా సమస్యల పరిష్కారం : కమిషనర్

వార్డు వ్యవస్థను నెలకొల్పడం ద్వారా నగర నలుమూలల నుంచి వస్తున్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి వీలు పడుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ తెలిపారు. వార్డు కార్యాలయాల్లో జీహెచ్ఎంసీ విభాగాలైన బయోడైవర్సిటీ, హెల్త్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, వార్డ్ ఇంజినీర్, ఎంటమాలజీ, వాటర్‌వర్క్స్, విద్యుత్, కమ్యూనిటీ పని చేస్తాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు హెడ్ ఆఫీస్, సర్కిల్ జోనల్ కార్యాలయాలకు వెళ్లకుండా తమ సమస్యలను దగ్గరలోని వార్డు కార్యాలయాల్లో ఫిర్యాదు చేస్తే అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. వార్డు ఆఫీస్‌కు వచ్చే వారి పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎక్కువగా శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలపైనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వార్డు లెవెల్ సిబ్బంది ముందుగా ఉదయం పూట తమ పరిధిలో వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు తప్పని సరిగా అందరూ వార్డు కార్యాలయంలో ఉండాలన్నారు. బాధితుల నుంచి తీసుకున్న విన్నపాలు, ఫిర్యాదులను డేటా ఎం ట్రీ చేసి సంబంధిత అధికారికి ఫార్వర్డ్ చేసి, సమస్య పరిష్కారమైన తర్వాత ఫిర్యాదుదారుడికి విషయాన్ని తెలియజే యాలని ఆదేశించారు. వార్డు వ్యవస్థపై టౌన్ ప్లానింగ్, ఎంటమాలజీ, శానిటేష న్, వాటర్ వర్క్స్ తదితర విభాగాలపై సమగ్ర శిక్షణను నగర వ్యాప్తంగా సంబంధిత జోన్‌లలో హెచ్.ఓ.డీలతో నిర్వహిస్తున్నామని తెలిపారు.

కలిసికట్టుగా పని చేయాలి : జలమండలి ఎండీ దానకిషోర్

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజా సమస్యలను విస్తతంగా పరిష్కరించడానికి వార్డు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామని జలమండలి ఎండీ దానకిషోర్ తెలిపారు. ప్రతిరోజూ సోషల్ మీడియా, వాట్సప్, హెల్ప్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలోనే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. వాటర్ వర్క్స్ నగరానికి వందేండ్లకు సరిపడా తాగునీటి వసతి, వంద శాతం సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వార్డు అధికారులు ప్రజలతో సామరస్యంగా ఉండి కలిసికట్టుగా పని చేయాలని జలమండలి అధికారులకు, సిబ్బందికి దానకిషోర్ ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రియాంక అలా, ఈఎన్‌సీ జియా ఉద్దీన్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, సీసీపీ దేవేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్‌లు వి.కృష్ణ, జయరాజ్ కెన్నెడీ సరోజ, జోనల్ కమిషనర్లు మమత, రవి కిరణ్, పంకజ, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ సామ్రాట్, ఆస్కీ ప్రొఫెసర్ స్నేహలత, ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌజన్య, డిప్యూటీ కమిషనర్లు, వార్డు పరిపాలన అధికారులు, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో అంబర్‌పేట

- రూ.20 కోట్లతో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహకారంతో పార్కుల ఆధునీకరణ
- రూ.150 కోట్లతో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ పనులు
- రూ.వందకోట్లతో పాఠశాలల పునర్నిర్మాణం
- అగ్రగ్రామి నియోజకవర్గంగా అంబర్‌పేటను తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్





నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధిలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రుల సహకారంతో అంబర్‌పేట నియోజకవర్గాన్ని బహుముఖ వ్యూహాలను అమలు చేస్తూ మౌళిక సదుపాయాల కల్పనతోపాటు నియోజకవర్గ ఇమేజ్‌ను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి మళ్లీ మళ్లీ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆధునిక డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు స్థానిక ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు అందమైన పార్కులను ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. పార్కుల్లో వృద్ధులు పిల్లలు ఉదయం సాయంత్రం, సరదాగా గడిపేందుకు పచ్చని పార్కులు ఎంతగానో ఉపయోగపడుతాయి. చిన్నారుల కేరింతలు, పెద్దల ముచ్చట్లతో పార్కుల్లో సాయంత్రం వేళ ఎంతో ఆహ్లాదకర వాతావరణం అనుకూలంగా మలుచుకుని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో కాచిగూడలో అంజయ్య పార్కు మున్నూరు కాపు భవన్ వెనుక భాగం, నల్లకుంట డివిజన్ పరిధిలోని లింగాల గడ్డ పార్కు, నరేంద్రర పార్క్, ఫీవర్ హాస్పిటల్ పక్కన వర్టికల్ గార్డెన్, మోతె నాగేశ్వర్ పార్కు, పార్క్, బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని సోమ సుందర్ పార్క్, రామకృష్ణ పార్క్, ఎస్బీఐ కాలనీ పార్క్, వైభవ్ నగర్ పార్క్, రత్నానగర్, సత్యా నగర్ రిటర్నింగ్ వాల్, అంబర్ పేట డివిజన్ పరిధిలోని ముస్లింల గ్రేవ్ యార్డ్ దాదాపు పూర్తిగా పనులు ముగింపు దశలో ఉంది, అంబర్ పేట దిల్‌సుఖ్‌నగర్, పోలీస్ లైన్‌లో అత్యుత్తమ లైటింగ్ సిస్టం, సెంట్రల్ మెరీడియన్స్, బాక్స్ డ్రయినేజీ పనులు, ఫుట్ పాత్ లా డివైడర్ ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి. 30, 40 ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ పనులు, లో ప్రెషర్ వాటర్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు పేదలకి మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు నిత్యం సేవా కార్యక్రమాలను పేదలకు తన వంతు సొంత నిధులతో రేకుల షెడ్డులు, కొంతమంది ఇల్లు నిర్మాణాలు, సొంత ఖర్చులతో దాహన సంస్కారాలకి, పేద పూజారులకు నెల నెల జీతాలు ఇస్తూ అర్చకులకు నిత్యం సాయం చేస్తూ, సొంత నిధులతో ప్రతి కాలనీకి ఉచిత పవర్ బోరు సౌకర్యంతోపాటు నీటి కొరత లేకుండా చూస్తున్నారు. అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజల మన్ననాలు పొందుతున్న ఏకైక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అని నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు చెబుతున్నారు.

అంబర్‌పేట అభివృద్ధిని గత పాలకులు విస్మరించారు



అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి గత పాలకుల వల్ల కుంటు పడింది. నేడు నాలుగున్నరేండ్లుగా అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని రూ.వందల కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాను. మరో రూ. వంద కోట్ల నిధులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయి. అంబర్‌పేటను అందంగా, సుందరీకరణగా తీర్చిదిద్దుతున్నా.ం భవిష్యత్తులో కూడా దాదాపు వివిధ డిపార్ట్మెంట్ల మంత్రుల అధికారుల సహాయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నగరంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేటను తీర్చిదిద్దుతానని తెలిపారు. **ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

ఆపదలో ఉన్న వారికి అన్న.. కాలేరు వెంకటేశ్



ఆపదలో ఉన్న వారు అన్నా అంటే నేనున్నాను అని నిరంతరం ప్రజలకు సహాయం చేస్తూ నిత్యం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ ఉంటారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తూ, కొత్త పనులను ప్రారంభిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు.

రాగుల ప్రవీణ్ పటేల్, బీఆర్ఎస్ టీడర్

గొల్ల కురుమల వృత్తిని కించపరిస్తే సహించేది లేదు



- రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- యాదవ కురుమ జేఏసీ నాయకుల డిమాండ్
- ఇందిరా పార్క్ వద్ద ధర్నా
- గాంధీభవన్ ముట్టడికి బయల్దేరిన నాయకుల అడ్డగింపు, అరెస్టు
- పోలీస్ స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-అడిక్‌మెట్

గొల్ల కురుమల వృత్తిని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బేశరత్తుగా గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పాలి అని తెలంగాణ యాదవ కురుమ జేఏసీ నాయకుడు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ కురుమ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో దున్నపోతులు, సాంప్రదాయ డోలు చప్పులతో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యాదవ కురుమ నాయకులు ఇందిరాపార్క్ నుంచి గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరగా పోలీసులు వారిని అడ్డుకోవడంతో పోలీసులకు గొల్ల కురుమ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరిగింది. దీంతో కాసేపు ధర్నాచౌక్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీభవన్ ముట్టడికి ర్యాలీగా బయలుదేరిన జేఏసీ నాయకులను పోలీసులు ఎక్కడికి అక్కడ అదుపులోకి తీసుకుని నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.అంతకుముందు జరిగిన ధర్నాలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, యాదవ కురుమ సంఘాల జేఏసీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి, జేఏసీ కన్వీనర్ కడారి అంజయ్య యాదవ్, కో-కన్వీనర్ గోసులు శ్రీనివాస్ యాదవ్, ఓయూ జేఏసీ రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, మేకల రాములు యాదవ్, శ్రీహరి యాదవ్, ఎక్కాల కన్నా కురుమ, బైకాని శ్రీనివాస్ యాదవ్, క్యామ మల్లేష్ కురుమ, పుష్పనగిన కురుమ, ఆశోరాడవ్, సంపత్కురుము, లాలు యాదవ్, రాంచందరరప్ ఆరుగురుమ, సాగర కుర, ఓయూ శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్ మాట్లాడారు. వెనుకబడిన వర్గాలకు చెందిన గొల్ల కురుమల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అగ్రకుల అహంకారానికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్‌కు చెందిన నాయకులు ఖండించాలనీ, లేదంటే కాంగ్రెస్ పార్టీ మొత్తం ఈ వ్యాఖ్యలు చేసినట్టు భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. యాదవ కులానికి చెందిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డిని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ తిరిగినా అడ్డుకుంటామని హెచ్చరించారు. క్షమాపణలు చెప్పే వరకు వదిలే ప్రసక్తే లేదనీ, ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశామనీ, రాస్తారో నిర్వహిస్తామని చెప్పారు. పశువులను తమ తోబుట్టువులుగా చూసుకునే మన తెలంగాణ సాంప్రదాయంలో ప్రతి ఇంట్లో ఆవులు, గేదెలు ఉంటాయన్నారు. ప్రతి రైతు తమ వ్యవసాయానికి ఆవులు గేదెలను ఉపయోగిస్తారనీ, అలాంటి వాటిని అవమానకర రీతిలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కేవలం యాదవ సమాజానికే కాకుండా యావత్ అన్ని కులాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలనీ, లేదంటే తీవ్రస్థాయిలో యాదవుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



జీవో 111 ఎత్తివేతతో అభివృద్ధి కాదు విధ్వంసం

నవతెలంగాణ-అంబర్‌పేట



గండిపేట్-హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం అప్పటి ప్రభుత్వం తెచ్చిన జీవో 111 ఎత్తివేతతో అభివృద్ధి కాదు విధ్వంసం జరుగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ అన్నారు. అనంతగిరి కొండల నుంచి రెండు సరస్సులకు నీరు వచ్చే సహజ వ్యవస్థను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడం తప్ప మరొకటికాదన్నారు. కాచిగూడలోని ఓ హెూటల్‌లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో కోట నీలిమ మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి వనరులైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ సరస్సులు, వాటి పరివాహక ప్రాంతాలను జీఓ 111 రక్షిస్తుందనీ, ఈ జీఓ రద్దు వర్షాలు కురిసే సమయంలో భారీ నీరు పొంగిపొర్లుతుందనీ, హైదరాబాద్ నగరానికి భారీ వరదల ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. భారీ వరద ముప్పుల నుంచి తప్పించుకోవడానికి, తాగునీటి అవసరాలకు నాటి నిజాం పాలకులు కట్టించిన ఈ జంట జలాశయాల పరివాహక ప్రాంతాలను కాపాడుకోవడానికి 84 గ్రామాల్లో ఉన్న దాదాపు 32 లక్షల ఎకరాల భూమి ఈ జీఓ పరిధిలో ఉందనీ, జీవ వైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుతున్న 111 జీవోను సమర్థిస్తూ 2000లో సుప్రీంకోర్టు సూపర్ ఆర్డర్ ఇచ్చిందనీ, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఎలా దిక్కరిస్తుందని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో తీవ్రమైన పారిశ్రామికీకరణ, ప్రధాన హెూటళ్లు, భారీ నిర్మాణ కార్యకలాపాలకు అనుమతిస్తే పరివాహక ప్రాంతం పూర్తిగా దెబ్బతిని ఈ జంట జలాశయాల్లోని నీరు కలుషితమై, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికే మూసి నది కాపాడలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆమె తెలిపారు. 111 జీవోను ఎత్తేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇది వరకు ఇచ్చిన హామీతో, అధికార పార్టీ నేతల అండతో భూఆక్రమణదారులు రెచ్చిపోయి పేదల నుంచి బలవంతంగా ఈ పరిధిలోని భూములను లాక్కొని సొంతం చేసుకుంటున్నారనీ, చాలా మంది బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సహా బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ఈ భూములను కొని ఫార్మ్ హౌస్ లు కట్టారని తెలిపారు. అనధికార వెంచర్ కూడా వేస్తున్నారని చెప్పారు. ఈ జంట జలాశయాల పరివాహక ప్రాంతంలో అనేక రకాల పక్షులు, వన్యప్రాణులు మనుగడ కొనసాగిస్తున్నాయనీ, ముఖ్యమంత్రి స్వార్థపూరిత దృక్పథం ఫలితంగా ఈ ప్రాంతంలోని సహజ వనరులు, జీవన వైవిధ్యం ధ్వంసం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 111 జీవో రద్దును తక్షణమే ఉపసంవరించుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్రయత్నాలు చేస్తే ఉరుకునేదిలేదనీ, పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించి భావితరాల కోసం జంట జలాశయాలను కాపాడుకుంటామన్నారు. కోర్టులో కూడా 111 జీవో రక్షణ కోసం న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

సంచార జాతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



- రాజస్థాన్ మంత్రి శ్రీ రామ్ సింగ్ రావు

నవతెలంగాణ-ముషీరాబాద్

సంచార జాతులకు కేంద్రంతోపాటు ప్రతి రాష్ట్రంలోనూ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాజస్థాన్ రాష్ట్ర మంత్రి జన్నోలజీ అకాడమీ చైర్మన్ శ్రీరాంసింగ్ రావు పేర్కొన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంతార జాతుల జాతీయ సమ్మేళనం 2023 రెండో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సంచార జాతుల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించి, యువతీ యువకుల కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నేషనల్ డీఎన్టి కమిషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ దేశ జనాభాలో 12 శాతం ఉన్న సంచార జాతులకు జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో సంచార జాతులకు అన్ని రాజకీయ పార్టీలు 10 శాతం టికెట్లు కేటాయించి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. సంచార జాతుల పిల్లల చదువుల కోసం డి ఎన్ టి స్కూల్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంచార జాతుల ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ వినుకొండ తిరుమల మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన 75 ఏండ్ల కాలంలో కూడా సంచార జాతులు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కుల ధ్రువీకరణ పత్రాలు రేషన్ కార్డులు కూడా అందడం లేదన్నారు. ప్రభుత్వాలు ప్రత్యేకత రోజుకి సంచార జాతులకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి శ్రీనివాస్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యువరాజ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చెన్నకేశవ, అధ్యయన కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి వెన్నెల నాగరాజు, రాష్ట్ర సమన్వయకర్త పల్లపు సమ్మయ్య, నాయకులు పన్నీరు నాగేశ్వరరావు, శ్రీనివాస్, సునీల్, వంశీ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

బసవతారకం హాస్పిటల్‌కు జాతీయ అవార్డు

నవతెలంగాణ-బంజారాహిల్స్



హైదరాబాద్ కేంద్రంగా వేలాది క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే రెండో అత్యుత్తమ అంకాలజీ హాస్పిటల్‌గా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌ను అవుట్ లుక్ ఇండియా మ్యాగజైన్ అవార్డుకు ఎంపిక చేసిందని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ, యాజమాన్యం, సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. తక్కువ ఖర్చుతో ప్రపంచస్థాయి క్యాన్సర్ చికిత్సను సమగ్ర రీతిలో అందించేందుకు ఈ హాస్పిటల్ బృందం బృహత్ ప్రయత్నం చేస్తోందంటూ చంద్రబాబు కొనియాడారు. వృత్తిపరమైన నిబద్ధతతో, రోగుల పట్ల దయతో వ్యవహరిస్తూ, వారి పట్ల అత్యంత శ్రద్ధ తీసుకుంటూ, అత్యాధునిక క్యాన్సర్ చికిత్స విధానాలు, చికిత్స వ్యవస్థలను పేదలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారని వివరించారు.

కాంగ్రెస్‌లో రెడ్ల అహంకారాన్ని అణిచివేస్తాం

- తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు
- ఓయూ అండ్ టీఎస్ జేఏసీ నేతలు

నవతెలంగాణ-ఓయూ



కాంగ్రెస్‌లోని రెడ్ల అహంకారం అణిచివేస్తాం అనీ, ఈ నెల 9వ తేదీన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని అవమానిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్ పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని ఉన్న రైతలు, వ్యవసాయదారులను అవమానించే విధంగా ఉన్నాయనీ, తక్షణమే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఓయూ అండ్ టీఎస్ జేఏసీ నేతలు, నాయకులు డిమాండ్ చేశారు. గతంలో కూడా రేవంత్‌రెడ్డి తన నోటి దురుసుతనంతో కర్ణాటకలో రెడ్డిగర్జన సభకు హాజరై రెడ్లు మాత్రమే అధికారంలో ఉండాలని వ్యాఖ్యలు చేసినట్టు గుర్తు చేశారు. ఆ తర్వాత ఓయూ విద్యార్థులను కించపరుస్తూ బీరుకు బిర్యానీకి పని చేస్తారని మాట్లాడినట్టు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి లాగకాళ్లు మొక్కి ఏదో ఓ పార్టీలో చేరి తన కులాన్ని అడ్డుపెట్టుకుని అధికార మదంతో అందలం ఎక్కడానికి తెలంగాణ విద్యార్థులు పని చేయలేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ కాంక్షలు రగిలించిన వాళ్ళుగా అధ్యయనం చేస్తూ పరిశోధనలు చేస్తున్న విద్యార్థులను అవమానించిన రేవంత్ రెడ్డి వైఖరి మార్చుకునీ, తన మాటలను వెనక్కి తీసుకోకపోతే దీన్ని కాంగ్రెస్ వైఖరిగా భావించి తెలంగాణలో కాంగ్రెస్‌ను బొంద పెట్టాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. గతంలో తెలంగాణ ప్రాంతంలోని దళిత బీసీల నాయకులను అవమానించిన రేవంత్‌రెడ్డి నోటికి పని చెబితే తాము తమ చేతులు, చెప్పులకు పని చెప్పాల్సి ఉంటుందన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పి, వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని యెడల తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా మీ పార్టీ వైఖరి బహుజనుల పట్ల ఈ విధంగానే ఉంటుందని చెప్పి తాము భావాంచాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకులు మన అశోక్ యాదవ్, తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, తెలంగాణ యాదవ సంఘాల జేఏసీ విద్యార్థి నాయకులు రెమడాల శ్రీకాంత్ యాదవ్, శరత్ యాదవ్, శ్రావణ్ యాదవ్, శివ యాదవ్, గణేష్ యాదవ్, నాగరాజు, ప్రకాష్, మల్లేష్, వీరేష్, నాగారం ప్రశాంత్, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వృక్షశాస్త్ర స్తుతి వర్క్‌షాప్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టి) సౌజన్యంతో ఓయూ వృక్ష శాస్త్ర విభాగం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న "సినర్జిటిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ యుటిలైజింగ్ ది సైంటిఫిక్ అండ్ టెక్నాలజీకల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (స్తుతి)-2023" వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఓయూ సైన్స్ కళాశాలలోని ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్ హాల్లో జరిగిన ఈ సదస్సుకు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి. వీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా ఓయూ యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, నీట్ వరంగల్ ప్రిన్సిపాల్ సైంటిఫిక్ ఆఫీసర్ డా.టి.కె.సాయి, సదస్సు కన్వీనర్, వక్ష శాస్త్ర హెడ్ ప్రొ.బి.రమాదేవి, సదస్సు కో-ఆర్డినేటర్, పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి ప్రొ.కె.శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ "ఓయూలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేయడానికి అవసరమైన అత్యంత ఆధునాతన పరికరాలు ఉన్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేస్తూ ఓయూ దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల సరసన నిలబడింది. లైఫ్ సైన్సెస్ రంగంలో పరిశోధకులు అధునాతన పరికరాలను ఉపయోగించి పరిశోధనలు చేయడానికి స్తుతి లాంటి వర్క్‌షాప్‌లు మంచి అవకాశం. విద్యార్థులు, పరిశోధకులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి. జ్ఞానాన్ని సంపాదించడంతో పాటు దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు చేయాలని అప్పుడే దేశం పురోగతి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొ.సబిత, డా.కిరణ్, డా.సయేద అజీమా, డా. సుమన్, డా.రఘు, పరిశోధకులు నీత, కవిత, డా.రవి చంద్ర, డా.గాజుల ప్రభాకర్, రమేష్ నాయక్, బోధనేతర సిబ్బంది వివేక్ కుమార్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

'జన చైతన్యానికి పాటు పడిన ఇప్టా'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



జన చైతన్యానికి పాటు పడిన చరిత్ర గల సాంస్కృతిక సంస్థ ఇప్టా అని ఆ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు కందిమల్ల ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం హిమాయత్‌నగర్, ఎన్. సత్యనారాయణరెడ్డి భవన్‌లోని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యాలయం వద్ద ఇండియన్ ప్యూపిల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 80వ ఆవిర్భావ దినోత్సవ సభ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు కందిమల్ల ప్రతాపరెడ్డి 'ఇప్టా' జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1943 మే 25న ఉన్నతమైన లక్ష్యాలతో ఇప్టా ప్రారంభించబడిందనీ, దేశం కోసం యుద్ధానికి వ్యతిరేకంగా అటు స్వాతంత్ర పోరాటంలో ఇటు తెలంగాణలో కళారూపాలు తయారు చేసి జన చైతన్యానికి పాటు పడిన చరిత్ర గల సాంస్కృతిక సంస్థ ఇప్టా అని ఉద్బోధించారన్నారు. దానికి అనుబంధంగా ప్రజానాట్య మండలి తెలుగు రాష్ట్రాల్లో పురుడు పోసుకుందని గుర్తు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నంసింహ మాట్లాడుతూ కళ ప్రజల కోసం అని చాటి చెప్పిన సంస్థ ఇప్టా అనీ, ప్రజానాట్య మండలి అని ఉద్యమాలకు ఊతమిచ్చేది కళాకారులేనని కొనియాడారు. విప్లవ సినీ నటులు, నిర్మాత రెడ్ స్టార్ మాదాల రంగారావు 75వ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సినీ రంగంలో ఆయన పోషించిన విప్లవాత్మక పాత్రను నెమరు వేసుకుని జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర నాయకులు ఛాయాదేవి, ముత్యాల యాదిరెడ్డి, స్టాలిన్, ఇప్టా జాతీయ కార్యదర్శి పల్లె నరసింహ, జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాస్, కె.స్వామి, కన్నం లక్ష్మీనారాయణ, వి.కొండల్ రావు, కె.ఉప్పలయ్య, పి.నళిని, ఎ.రవి, వేణుగోపాలచారి, గణేష్, సైదులు, సుధాకర్, రామస్వామి, అర్జున్, మానస, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వండి



నవతెలంగాణ-హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని టీడీపీ శ్రేణులు ఖైరతాబాద్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు బంజారాహిల్స్‌లోని ప్రధాన కార్యాలయం వద్ద మౌన దీక్ష చేపట్టారు. అనగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అనీ, అలాంటి మహెూన్నతమైన వ్యక్తికి భారతరత్న ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ బాధితులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ గ్రామంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన ఏడుగురు బాధిత కుటుంబాలకు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రభుత్వం ద్వారా నష్టపరిహారాన్ని మంజూరు చేయించి చింతల్‌లోని తన కార్యాలయం వద్ద రూ.53,40,316 విలువ చేసే చెక్కులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఇండ్లు కోల్పోయిన 48 బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న బాధిత కుటుంబాలకు కూడా త్వరలోనే అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ప్రభావతి, టీపీఎస్ వికాస్ , న్యాక్ ఇంజనీర్ జయశ్రీ పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి వాట్సాప్ గ్రూప్ సభ్యుల సాయం

నవతెలంగాణ-నేరేడ్ మెట్



ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న మున్ని అనే మహిళకు నలుగురు కుమార్తెలు. మున్ని భర్త చనిపోగా నలుగురు కూతుర్లను అద్దె ఇంట్లో ఉంటూ పెంచి పెద్ద చేసింది. మున్ని తన నాలుగో కూతురు పెండ్లి కోసం ఇబ్బంది పడుతూ సహాయాన్ని కోరుతూ మల్కాజిగిరికి చెందిన మానవసేవే మాధవసేవ గ్రూపు సభ్యుడు గణేష్‌ని సంప్రదించారు. సదరు విషయాన్ని గణేష్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకు తెలియజేయడంతో అతను గ్రూప్ సభ్యులతో మాట్లాడి వారి సహకారంతో గురువారం రేష్మ పెండ్లి కోసం తల్లి మున్నీకి 10000 రూపాయల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. అందుకు గ్రూప్ సభ్యులకు మున్ని ధన్యవాదాలు తెలియజేశారు. గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ - కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామనిప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ ,పాపరాయుడు నగర్ కాలనీలలో రూ. నాలుగు కోట్ల ఆరు లక్షల ముప్పై వేల నిధుల అంచనావ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో, మంత్రి సహకారం



తో శేరిలింగంపల్లి నియోకజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా కూకట్‌పల్లి డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అన్నారు. రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కూకట్‌పల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్మిక సంఘాలే కొంపముంచాయి



- వేతన సవరణలో గుర్తింపు సంఘాల కార్మికులకు అన్యాయం చేశారు
- ఒకే సంస్థలో నాలుగు కార్మిక సంఘాలకు ఎలా గుర్తింపునిచ్చారు
- విద్యుత్ సంస్థలో వెంటనే కార్మిక సంఘాలకు ఎన్నికలు జరపాలి
- టీఎస్‌యూఈఈయూ రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వర రావు

నవతెలంగాణ-బాలానగర్

సీఐటీయూ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ సికింద్రాబాద్ సర్కిల్ సమావేశం గురువారం యూనియన్ రీజినల్ అధ్యక్షులు వై. విక్రమ్ రెడ్డి అధ్యక్షతన అల్వాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణా విద్యుత్ సంస్థలో 7 శాతం వేతన సవరణకు అంగీకరించి నాలుగు ప్రధాన కార్మిక సంఘాలు కార్మికులకు అన్యాయం చేశాయని దీనిమూలంగా సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు, ఉద్యోగులకు నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా సంస్థలో గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు జరపకుండా నాలుగు కార్మిక సంఘాలకు ఎలా గుర్తింపు ఇచ్చారని ప్రశ్నించారు. సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కూడా ఓటు హక్కు ఇచ్చి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని అంతే కాకుండా పీసురేటు, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ డివిజన్ పరిధిలోని 327, హెచ్-82 యూనియన్ల నుండి డి. ఆనంద్ ఎల్.రాంబాబు జి. వెంకటయ్య జి. మధు ఎం.శ్రీను నాయక్ జి. జీవన్ కుమార్, ఎల్. నరసింహ, షీలా, జె. భద్రి, జి. వీరేందర్, ఎండి. ఖాద్రి ప్రవీణ్, పి. సాగర్, టి. కిరణ్ కె. గోవింద్, ఇ. మల్లేష్, టి. వెంకటేష్ సాగర్ తదితర ఆర్టిజన్ కార్మికులు రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో సీఐటీయూ చేరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ జె.ప్రసాద్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు మురళి నాయకులు వేంకటేశ్వర్లు ప్రభాకర్ బిక్షపతి మోహన్ పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజల సహాయ సహకారాలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీలో రూ.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బస్తీ, కాలనీలో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులకు కొరత లేకుండా కాలనీలు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్, కాలనీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, నాగేందర్, సత్యనారాయణ మూర్తి, జింకల వెంకటేష్ ముదిరాజ్, కరుణాకర్ రెడ్డి, పరమేశ్, హుస్సేన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులు

- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులుగా ఉండాలని కార్పొరేటర్ కొలుకుల జగన్ సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్య నగర్



సంక్షేమ సంఘం కమిటీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా సభ్యులు గురువారం కార్పొరేటర్‌ను మగ్దుమ్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కార్పొరేటర్ శాలువాలతో సన్మానించారు. అధ్యక్షులు నేతి శంకర్ గుప్తా , ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి ఎస్. ఎల్. ప్రసాద్ లు నియమితులయ్యారు. ముఖ్య సలహాదారులు పళ్ళ వెంకట్ రెడ్డి , చైర్మెన్ బిక్షపతి చారి ,అరుణ్ ,గంజి స్వామి,జయకృష్ణ, నరేందర్ రెడ్డి. గోపాల్ పాల్గొన్నారు.

నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.



ప్రజలు ఇబ్బందులు పడకుండా నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ రావుల శేషగిరి కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గాజులరామారం డివిజన్ ప్రిస్టోన్ ప్యాలెస్ పరిధిలో జరుగుతున్న నాలా విస్తరణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్, మురళీకష్ణ, మహేందర్ రెడ్డి, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ - కూకట్ పల్లి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 వాటర్ ట్యాంకర్ ఎదురుగా రూ. 20 లక్షల అంచనా వ్యయంతో, అలాగే పాపమ్మబస్తీ నుంచి చంద్రమ్మ కాలనీ వరకు రూ. 12.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు.



కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, బి.వెంకటేష్ గౌడ్, జనార్దన్, పోశెట్టిగౌడ్, వెంకటేష్, అధికారులు ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో రూ.1.98 కోట్లతో నూతనంగా చేపడుతున్న హిందూ స్మశానవాటిక ప్రహరి గోడ నిర్మాణ పనులను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు ఈ ప్రాంతాలను పట్టించుకోలేదని తెలిపారున. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే నిధులకు కొరత లేకుండా ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సంజీవ రావు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, కమలాకర్, ఆబిద్, మసూద్, ఇబ్రహీం, తెలంగాణ సాయి, సాయి బాబా, పీట్ల మల్లేష్, సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవనం ఏర్పాటు చేయాలని శంభీపూర్ క్రిష్ణకు వినతి



నవతెలంగాణ-దుండిగల్

అంబేడ్కర్ భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం బౌరంపెట్ ఇందిరమ్మ కాలనీ నివాసులు దుండిగల్ మున్సిపాల్టీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కపిల్, జనరల్ సెక్రటరీ సంపత్, సభ్యులు బాబు, వెంకట్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యార్థులు హవా



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

రాష్ట్ర ఎంసెట్ ఫలితాలలో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారు. పటిష్టమైన అకాడమిక్‌ప్రణాళిక , విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎస్సార్ శ్రీ గాయత్రీ విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు. ఎంసెట్ ఫలితాలు అద్భుతమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు. జి.సాత్విక్ 41 ఇంజనీరింగ్, జి బాలరాజ్ 63 అగ్రికల్చర్, ఏ మణిదీప్ రెడ్డి 70 ఇంజనీరింగ్, పీ నర్మదా 71 ఇంజనీరింగ్, వీ దీక్షిత్ రెడ్డి ఇంజనీరింగ్, ఆ పైన ఎంతోమంది విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించారు. ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళిక వలన ఈ ఫలితాలు సాధించినట్టు చెప్పారు. ఈ ఫలితాలు కేవలం కొంతమంది విద్యార్థులకు పరిమితం కాలేదని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డీజీఎం డి భగవాన్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కే శ్రీనివాస్, జోనల్ ఇన్‌చార్జి సిహెచ్ నరేష్ , బావాజీ ప్రిన్సిపాల్ తులసిరామ్, సీహెచ్ వాసు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ నూతన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని భౌరంపేట్ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి (భౌరమ్మ గుడి) ఆలయ నూతన కమిటీని భౌరంపేట్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధ్యక్షుడు సరుగారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శంకరప్ప, బింగి నాగరాజు, ప్రధానకార్యదర్శి మన్నె శేఖర్ ముదిరాజ్, కోశాధికారి వంపుగూడెం ప్రశాంత్ రెడ్డి, సంస్కృతిక ప్రముఖ్ ఆకుల నర్సింగరావు, సలహదారులు మునిగాల రంగం, ఎన్.రాంచంద్రా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE IX Addl. CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
O.S. No. 187 of 2023

Between:-
1. Pavan Deep Singh Arora, S/o. Late. Satvinder Singh Arora
2. Ravinder Kaur Arora, W/o. Late. Satvinder Singh Arora
..... Plaintiffs

AND

1. Sumeetha Kaur, W/o. Manjit Singh,
2. Whosoever concern, ... Defendants

NOTICE / SUMMONS

Whereas, the plaintiffs Pavan Deep Singh Arora & Ravinder Kaur Arora, have filed O.S. No. 187 of 2023 (Suit) for declaration of legal heirs of late Sri. Satvinder Singh Arora, in respect of Suit Schedule Property more specifically mentioned below.
That the **Hon'ble Court was pleased to order for** Paper Publication to all concern and interested parties in the suit. Therefore, all such concerned and interested parties are hereby informed to appear before the **Hon'ble X Additional Chief Judge,** City Civil Court, Hyderabad in person or through counsel on 07.06.2023 at 10.30 am and file their objections/claims, if any against the relief sought by the plaintiffs in the suit and to produce the relevant documents in their support, otherwise, the above suit will be heard and determined on merits in your absence.

SUIT SCHEDULE PROPERTY

SCHEDULE-I (Shop)

A Shop bearing No.4-1-443, having constructed plinth area of 277 Sq. Feet in Ground Floor along with undivided share of land admeasuring 15 Sq. Yards out of total land area of 30 Sq. Yards, situated at Troop Bazar, Bank Street, Koti Road, Hyderabad and bounded by: **BOUNDARIES: NORTH :** Main Road, **SOUTH :** Hotel Sidhartha, **EAST :** H. No. 4-1-444, **WEST :** Passage.

SCHEDULE-II (Godown)

All that property bearing Municipal H. No. 4-1-306/5, admeasuring 200 Sq. Yards along with constructed plinth area of 6074.32 Sq. Feet in Ground, First, Second & Third Floors, situated at Troop Bazar, Bank Street, Koti Road, Hyderabad and **bounded by: BOUNDARIES: NORTH:** House of J & J Dechane, **SOUTH:** Road, **EAST:** Portion of H. No. 4-1-306/5, **WEST :** Property belonging to Dilip Singh (Inder Residency).

SCHEDULE-III

A Flat bearing No. 102, in First Floor, of Block No. I, in residential complex called as "ALPINE HEIGHTS", with super built up area of 2550 Sq. Feet, and along with 104 Sq. Yards of undivided share of land located at Rajbhavan Road, Near Villa Mane College, Somajiguda, Hyderabad – 500 082 and **bounded by: BOUNDARIES FOR FLAT: NORTH:** Block No. II, **SOUTH:** Upper Stilt, **EAST:** Open to Sky, **WEST:** Open to Sky **BOUNDARIES FOR APARTMENT COMPLEX (LAND): NORTH:** Block No. II (Alpine Heights) **SOUTH:** Gulmohar Avenue **EAST:** House belongs to Sri. C.Narsi Reddy **WEST:** House belongs to Sri. V. Rajaiah, I.A.S

SCHEDULE-IV

A Duplex House bearing No.13, admeasuring of 280 Sq. Yards or 234.08 Sq. Meters along with built-up area of 1650 Sq. Feet at "Prajay Water Front City", in Sy. Nos. 41/1, 41/3, 42, 43, 57, 58 & 59, situated at Muraharapally Village, Shamirpet Mandal, Medchal Malkajgiri District and bounded by: **BOUNDARIES: NORTH:** Plot No.12, **SOUTH:** Road, **EAST:** Plot No. 14A, **WEST :** Road.

SCHEDULE-V

An open Plot bearing Plot No. K-49, in Phase-X, of North End Valley Layout, admeasuring 490 Sq. Yards or 409.64 Sq. Meters, in Sy. Nos. 793/1, 793/*B/1, 788, situated at Lalgadimalakpet Village & Grampanchayat, Shameerpet Mandal, Medchal Malkajgiri District and bounded by: **BOUNDARIES: NORTH:** Plot No. K-50, **SOUTH:** Neighbours land, **EAST:** 60' Wide Road, **WEST :** Neighbours land.

Place: Hyderabad
Date: 15.05.2023
(By the Order of the Hon'ble Court)
Bommineni Vivekananda, Advocate
H.No.2-2-25/P/4/A, Durgabai, Deshmukh Colony, Bagh Amberpet, Hyderabad-13. Ph: +91 9505504131 mail id: vivenda27@gmail.com

శంభీపూర్ క్రిష్ణను కలిసిన ఆలయ నూతన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-దుండిగల్

శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు గురువారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రిష్ణ వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి కోసం పాటు పడాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శంభీపూర్ రము, నూతన ఆలయ చైర్మెన్ సర్గారీ సురేందర్ రెడ్డి, ఆలయ సభ్యులు ప్రశాంత్, రాంచందర్, కైలాష్, మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సీసాల బస్తీలో నవదుర్గ జై దుర్గ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కార్పొరేటర్ కొలుకుల జగన్, జగద్గిరిగుట్ట (డీఐ)సీఐ గణేష్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, శేషారెడ్డి, సత్యరాజు, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, శ్యామ్, గణేష్, విగ్నేష్, శ్రీధర్ గౌడ్, చారి, రాజు, సునీల్, కొండల్ పాల్గొన్నారు.



సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-జవహర్‌నగర్



సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలను సహించబోమని, కబ్జాదారులపై కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథం హెచ్చరించారు. కార్పొరేషన్‌లోని సర్వే నెం. 722లో అక్రమంగా నిర్మించిన ఇంటిని గురువారం తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది సహయంతో జేసీబీతో కూల్చివే శారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు అప్పనంగా అమ్ముతూ కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదలబోమని అన్నారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అక్రమ నిర్మాణం జరిగినా కటకటాల్లోకి వెళతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగుడ సురం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం.తుక్కుగుడ మున్సిపల్ పరిధిలో ఉన్న సురం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమై నట్లు పహడి షరీఫ్ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి శవం ప్లాస్టిక్ డ్రములులో వేసి చెరువులో పడేసినట్లు స్థానికుల సమాచారంతో మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా టీడీపీ నాయకుల మౌనదీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి దివంగత ఎన్‌టీఆర్‌కు 'భారత రత్న పురస్కారం' ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నగర టీడీపీ నాయకులు గురువారం 'మౌనదీక్ష' చేశారు. సికింద్రా బాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా ఆధ్వర్యంలో దోమల్‌గూడాలోని టీడీపీ పార్టీ కార్యాలయం ఎదురుగా 'మౌనదీక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముఖ్య నాయకుల బృందం గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌కు వినతి పత్రం సమర్పించడానికి రాజ్ భవన్ వెళ్లారు. అయితే గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో రాజ్ భవన్ అధికారికి వినతి పత్రం సమర్పించారు.వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల్ల కిషోర్, వర్కింగ్ ప్రసిడెంట్, ప్రధాన కార్యదర్శులు పి.బాలరాజ్ గౌడ్, కె.కొమురన్న, పి.రవీంద్రా చారి, ఇన్‌చార్జులు జీవీజీ నాయుడు, వల్లారపు శ్రీనివాస్, అధ్యక్షులు ఎం.కే.బోసు, మహిళ రాష్ట్ర అధ్యక్షులు షకీలారెడ్డి, నగర అధ్యక్షులు సీ.హెచ్ విజయశ్రీతోపాటు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJENDRANAGAR, R.R. DISTRICT
I.A. NO. 33 of 2022
In
O.S. NO.411 of 2008

Between:
Kammadanam Narsimha
... Petitioner/Plaintiff
AND
Karnmadanam Jangaiah and others
....Respondents/Defendants/Proposed Defendants
1. Lalolla Yadaiah @ L. Pedda Yadaiah S/o. Late. Narsimha, Aged 70 years Occ: Agriculture, R/o. Mamidipally, Saroornagar Mandal, R.R. District,
2. Talla Umavathi W/o. T. Narsimha, Aged 40 years Occ: House Wife, R/o. Mamidipally, Saroornagar Mandal, R.R. District,
3. Lalolla Mamatha D/o. Lalolla Yadaiah, Aged 25 years Occ: Nil, R/o. Mamidipally, Saroornagar Mandal, R.R. District,

Take Notice that the Petitioner/Plaintiff has filed a petition U/S 5 of Limitation Act, to condone the delay in filing legal heir petition, the same is posted to 7-6-2023 for your appearance. Hence you 1 to 3 herein being respondents Nos. 12, 13 and 18 therein are hereby informed to appear before this Hon'ble Court on **7-6-2023 at 10-30 AM** by personally or through pleader failing which the matter will be decided on merits.

// By Order of the Court //
M/s. R. Pawan Kumar
Advocate
Counsel for Petitioner/Plaintiff

IN THE COURT OF THE HON'BLE V ADDL., JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : RAJENDER NAGAR.
O.S. No. 70 of 7023

Between :
Smt. Thotla Surekha & others
.....Plainlifts
AND
Thasildhar, Rajendranagar &
All concerned
....Defendants
To
All concerned

NOTICE

Please take notice that the above named Plaintiffs filed the above suit against the Defendants for declare the plaintiff are the Legal Heirs of Late Kuppe @ Kuppa @ K.Venkataiah Goud and late K.Saraswathi who are the absolute owners and possessors of the suit schedule properties, Schecule A H.Nos.8-1-115, Admeasuring 130 Square Yards or equivalent to 108.6 square meters out of 207 Square Yards., plinth area of 400 squre feet, with RCC situated at Mailerdevpally village, Rajender nagar Mandal and Municipality and Scheclule B H.No.6-8-107/B, covered into survey no,42, admeasuring 100 square yards or 83.6 meters with a built area 250 sq.feets with RCC, situated at Katedan village, Rajendernagar GHMC and Mandal, RR District. bounded A by

North : 3' lane and house of Shankaraiah, South : 12 feet wide road, East : Part of House belongs to Krishna goud, West : 12 Feet wide Road, and Schedule B bounded by North : Road, South : Neighbours Property, East : H.No.6-8-100, West : H.No.6-8-107/C of Chandrakala.

The above matter is Posted on **14-06-2023** for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble Addl. Junior Civil Judge, R.R.District at Rajender Nagar, If any of you have any objections, claim, tale or interest over the suit schedule property you may appear before the above mentioned court on 14-06-2323 at 10:30 am, either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

//By Order of the Court//
B. NARENDER GOUD
Advocate
O/o, H.No. 8-37, Balaji Homes, Gurram guda, Balapur Mendel, R R Dist.
Cell: 9848025896

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Shobhan Babu Raichur, S/o Dhanajeya Raichur, Aged about 39 Years, Occ: Pvt. Employee, R/o H-No:-49-128/16/E, Road No. 15, Kalpana Society, Near Rainbow School and College, Ganesh Nagar, Chintal, Quthbullapur, Medchal-Malkajgiri District,** Telangana State, has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (3) days from today, failing which the loan amount will be sanctioned to **Sri. Shobhan Babu Raichur, S/o Dhanajeya Raichur,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot bearing No. 144, admeasuring 124.00 Sq.Yds or its equivalent to 103.66 Sq.Mtrs, in Sy.No. 368/A & 380, in the venture named a "Oorjita Hill Creek" situated at Pudoor Village, and Gram Panchayat, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State, and Bounded as follows:
NORTH : Neighbour's Land **SOUTH :** Plot No. 145, **EAST :** 40'0 Wide Road **WEST :** Plot No. 159

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad - 29.
Mob:- 9849091266

IN THE COURT OF THE HON&BLE VIII ADDL DISTRICT JUDGE R.R.DISTRICT COURT AT: L.B.NAGAR
E P NO. 1621 OF 2019
IN
ARB. NO. 221 OF 2018

Between:
M/S SHRIRAM CITY UNION FINANCE LTD. (KUSHAIGUDA)
...DECREE HOLDER
AND
J.SRINIVAS & OTHERS.
...JUDGMENT DEBTORS
To
J. Srinivas, S/o J.Venkaiah, R/o H.No. 8-6-869, Plot No. 234, Christian Colony, Vanastalipuram, Hayathnagar(M), R.R.District- 500 070. ...JDR NO. 01

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned EP, the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs. 88,31,320/- Auction is going to be held on 16/06/2023 AT COURT PREMISES AT 10.30 A.M. Therefore whoever is interested in purchasing the property can attend and participate in the bid which is opened to everyone.

SCHEDULING PROPERTY OF JDR No. 01 J.SRINIVAS

Details of the Property Notice & sale against jdr.No.1 mentioned below.
All that the House. No.8-6-869,Plot No. 234, Sy.No. 57/G, admeasuring 150 Sq.Yards situated at Christian Colony, Karmanghat, Saroornagar, R.R.Dist S.R.O, L.B.Nagar, and bounded By :-
NORTH: 20 feet Wide Road
SOUTH : Plot No. 259
EAST: Plot No. 235
WEST: Plot No. 233
The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said court.

(BY ORDER OF THE COURT)
A.S.N. SURESH
Advocate
(Counsel for the Decree Holder)
Hyderabad.
Cell.No: 9110707277, 9848453022

నవతెలంగాణ

నవచిత్రం

దీపావళి కానుకగా జపాన్

కోలీవుడ్ అగ్ర హీరో కార్తీ తాజాగా నటిస్తున్న పక్కా అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్'. 'జోకర్' ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇది కార్తీ నటిస్తున్న 25వ చిత్రం కావడం విశేషం.



కార్తీ

కార్తీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సినిమాలోని ఆయన పాత్ర ఇంట్రో గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'జపాన్'గా పరిచయమైన కార్తీ ఇందులో ఓ పెక్యులర్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన గురించి వేర్వేరు వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలను ఉంటాయి. ముగ్గురు డిఫరెంట్ వ్యక్తులకు ఆయన హీరో, కమెడియన్, విలన్. ఈ గ్లింప్స్‌లో కార్తీ గిరజాల జుట్టుతో డిఫరెంట్ లుక్‌లో హిలేరియస్‌గా కనిపించారు. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. కార్తీ సరసన తొలిసారి అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది. సునీల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ కూడా ఫస్ట్ టైమ్ నటిస్తున్నారు. రాజుమురుగన్ – కార్తీ – డ్రీమ్ వారియర్ పిక్చర్స్ త్రయం ఇప్పటికే అంచనాలను పెంచడంతో ప్రేక్షకులలో తగినంత బజ్ క్రియేట్ చేసింది. గ్లింప్స్ కూడా అందరిలోనూ క్యురియాసిటీని పెంచింది.

విలక్షణ సినిమాలకు కేరాఫ్
వి మెగా పిక్చర్స్

ఆస్కార్ విన్నింగ్ మూవీ 'ఆర్ఆర్ఆర్'తో వరల్డ్ వైడ్ పాపులారిటీ దక్కించుకున్నారు కథానాయకుడు రామ్ చరణ్. ఆయన యువీ క్రియేషన్స్‌లోని తన స్నేహితుడు విక్రమ్ రెడ్డితో కలిసి సినిమాలు నిర్మించబోతున్నారు. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను ప్రారంభించారు. పాన్ ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈ సంస్థ రూపొందించనుంది. అలాగే యువ ప్రతిభను ఎంకరేజ్ చేసేందుకు ఈ బ్యానర్ వేదికగా మారనుంది.



రామ్ చరణ్

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, "మా 'వి మెగా పిక్చర్స్' బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్త, వైవిధ్యమైన వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నాం. సృజనాత్మకతతో సినిమా సరిహద్దులను చెరిపేస్తాం. ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో అభివృద్ధి చెందుతోన్న టాలెంట్‌ని ఇండస్ట్రీకి పరిచయం చేసి ఓ సరికొత్త ప్రభావాన్ని చూపించటమే లక్ష్యంగా పెట్టుకున్నాం' అని అన్నారు.

యువీ క్రియేషన్స్ విక్రమ్ మాట్లాడుతూ, 'ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కలిగిస్తోంది. ఎంతో ప్రతిభ ఉన్న నటీనటులు, రచయితలు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి "వి మెగా పిక్చర్స్" పని చేయనుంది. వెండితెరపై చూపించబోయే స్టోరీ టెల్లింగ్‌లో ఓ కొత్త ఒరవడిని తీసుకు రావాలనుకుంటున్నాం. దీని వల్ల సినీ ఇండస్ట్రీ హద్దులు చెరిపేయటమే మా లక్ష్యం' అని చెప్పారు.

నటుడిగా, నిర్మాతగా మళ్ళీ పెళ్లి.. పెద్ద ప్రయోగం

నరేష్ వి.కె నటించిన చిత్రం 'మళ్ళీ పెళ్లి'. యూనిక్ కథతో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ కథానాయికగా నటించారు.

ఎం ఎస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయ కృష్ణ మూవీస్ బ్యానర్ పై నరేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

నేడు (శుక్రవారం) ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరో నరేష్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.



నరేష్

'9వ యేట 'పండంటి కాపురం'తో నటుడిగా నా ప్రయాణం మొదలైంది. 18వ యేట 'నాలుగు స్తంభాలాట'తో హీరోగా మారాను. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా నా ప్రయాణం చాలా బాగా కొనసాగింది. నా సినీ జీవితంలో 50వ యేట, అలాగే విజయ్ కృష్ణ మూవీస్ స్థాపించి 50 ఏళ్ళు.. ఇవన్నీ కలసి వచ్చి.. మళ్ళీ హీరోగా 'మళ్ళీ పెళ్లి' సినిమా చేయడం నా అదృష్టం. విజయ్ కృష్ణ మూవీస్‌ని 1972లో స్థాపించారు. అమ్మ (విజయ నిర్మల) చాలా మంచి చదువరి. ఆమె ఆలోచనలను సినిమాల్లో చూపించాలని కృష్ణగారితో కలసి ఈ సంస్థకు శ్రీకారం చుట్టి, 'మీనా, కవిత..' ఇలా ఎన్నో విప్లవాత్మక చిత్రాలు తీశారు. ఈ బ్యానర్‌ని మళ్ళీ మొదలు పెడితే మరో సంచలనాత్మక, విప్లవాత్మక చిత్రంతో రావాలని అనుకున్నాం. దర్శకుడు ఎం.ఎస్. రాజు చెప్పిన 'మళ్ళీ పెళ్లి' కథ అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. అలాగే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు షాకింగ్‌గా ఉంటుంది.

పెళ్లి అనేది చాలా పవిత్రమైనది. దాన్ని గౌరవించాలానే కోణంలో ఈ సినిమా చేశాం. దీన్ని తెలుగుతో పాటు కన్నడలో కూడా చేశాం. ఈ సినిమాపై యూత్‌లో చాలా బజ్ వచ్చింది. అన్ని ఏజ్ గ్రూపుల వారికి కనెక్ట్ అయ్యే కంటెంట్ ఇందులో ఉంది. డీసెంట్ ఓపెనింగ్స్‌తో విజయ్ కృష్ణ మూవీస్‌లో పెద్ద హిట్ కొడతామనే నమ్మకం ఉంది. అంతేకాదు ఈ సినిమా ఆటమ్ బాంబ్‌లా పేలుతుంది.

'డర్టీ హరి' చూసినప్పుడే దర్శకుడు రాజు గారితో కనెక్ట్ అయ్యాను. వేరే సబ్జెక్ట్‌ని చేయాలని అనుకున్నాం. అదే సమయం కొన్ని సంఘటనలు జరిగాయి. వాటిని ఆయన పరిశీలించి, ఒక రోజు, 'నేను ఒక కథ చెబుతాను .. అది మీకు, ప్రపంచానికి కనెక్ట్ అవుతుంది' అన్నారు. అలా ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ అయ్యింది. అయితే ఇది బయోపిక్ కాదు. ఇది ఏమిటనేది 26న తెలుస్తుంది. ఈ సినిమా ఇప్పటి సొసైటీని ఫోకస్ చేస్తుంది. అలాగే కృష్ణ పాత్ర కూడా చూపిస్తారనే ప్రచారం జరుగుతుంది. అయితే ఒక సెలబ్రిటీ జీవితాన్ని తీసుకున్నాం. మదర్, ఫాదర్ పాత్రలు కూడా ఉంటే బావుంటుందని అనుకున్నాం. అయితే ఆ పాత్రల గురించి ఇప్పుడే రివీల్ చేయకూడదు. సినిమా చూసిన తర్వాత సర్‌ప్రైజ్ అవుతారు. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. నటుడిగా, నిర్మాతగా ఈ సినిమా ఒక పెద్ద ప్రయోగం. ఓ హిట్ సినిమా తీశానని నిర్మాతగా నమ్మకంగా ఉన్నాను' అని చెప్పారు.

ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే గ్రే

అరవింద్ కృష్ణ, అలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రే'. ద స్పై హూ లవ్డ్ మి అనేది ట్యాగ్‌లైన్. రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు.

పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చిత్ర దర్శకుడు రాజ్ మదిరాజు మాట్లాడుతూ, 'కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12మంది న్యూక్లియర్ సైంటిస్టులు కనపడకుండా పోయారు. ఇలా గతంలో కూడా చాలా సార్లు జరిగింది.



ఊర్వశీరాయ్, అరవింద్ కృష్ణ

వీటన్నింటికి కారణం ఏంటంటే..ఫారెన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీస్ వారు చాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్. అందులో నుండి పుట్టిన ఐడియానే గ్రే మూవీ. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్న చిత్రమిది. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేశాం. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడా అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయి. అదే ఈ స్పై డ్రామా. ఈ చిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ వారు రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది' అని తెలిపారు.

'దర్శకుడు రాజ్ చాలా రీసెర్చ్ చేసి ఈ సినిమా రూపొందించారు. ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులు ఇలాంటి సినిమాల కోసమే ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా మీ అందరి అంచనాలను అందుకోవాలని కోరుకుంటున్నాను' అని హీరో అరవింద్ కృష్ణ చెప్పారు.

నిర్మాత మాట్లాడుతూ, 'ఇదొక పర్‌ఫెక్ట్ స్పై మూవీ. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే సినిమా ఇది' అని తెలిపారు.

ఆటలు

ఆసియా కప్ దారెటు?

- ఆదివారం తేలనున్న భవితవ్యం
- బంగ్లా, శ్రీలంక, అఫ్గాన్ బోర్డులతో 28న షా భేటీ



న్యూఢిల్లీ : 2023 ఆసియా కప్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఆసియా కప్ నిర్వహణపై పట్టుదలగా కనిపిస్తుండగా.. మరోవైపు ఆసియా కప్‌లో పోటీపడే ఇతర జట్లు భిన్న స్వరం వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్ భవితవ్యం ఆదివారం తేలనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫైనల్ మే 28న జరుగనుంది. ఐపీఎల్ టైటిల్ పోరుకు బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్, శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షులను బీసీసీఐ ఆహ్వానించింది. అదే రోజు అహ్మదాబాద్‌లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మెన్, బీసీసీఐ కార్యదర్శి జై షాతో మూడు దేశాల బోర్డుల ప్రతినిధులు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఆసియా కప్‌పై ముందుకెళ్లే విధానంపై ఓ నిర్ణయానికి రానున్నట్టు సమాచారం. 'బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్, శ్రీలంక క్రికెట్ బోర్డుల ప్రతినిధులు ఐపీఎల్ 2023 ఫైనల్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ఆసియా కప్ 2023పై చర్చించనున్నారు' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించటంతో పాక్‌లో పర్యటించేందుకు భారత్ నిరాకరిస్తున్న సంగతి తెలిసిందే.

ఆసియా కప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కలిగి ఉంది. నిర్వహణపై పిసిబి రెండు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందులో ఒకటి, భారత్ ఆడే మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించటం. రెండోది, గ్రూప్ దశలో కనీసం నాలుగు మ్యాచులు పాకిస్థాన్‌లో నిర్వహించటం, భారత్ ఆడే మ్యాచులు సహా ఫైనల్‌కు దుబాయ్ ఆతిథ్యం!. ఇందులో తొలి ప్రతిపాదన ఇప్పటికే తిరస్కారానికి గురైంది. రెండో ప్రతిపాదనపై అహ్మదాబాద్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు శ్రీలంక సిద్ధంగా ఉన్నప్పటికీ.. పిసిబి అంగీకరించటం లేదు. ఆసియా కప్ ఆదాయంలో 80 శాతం భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నుంచే వస్తుంది. అయితే, టికెట్ సొమ్మును సైతం వదులుకునేందుకు పిసిబి సుముఖంగా లేదు. పిసిబి చైర్మెన్ నజం సేథి, జై షాలు ఈ ఏడాదిలో ఇప్పటికే మూడు సార్లు సమావేశమయ్యారు. అయినా, ఆసియా కప్‌పై స్పష్టత రాలేదు.

ఫైనల్లో అడుగు పెట్టేదెవరు?

చెన్నై సూపర్‌కింగ్స్ పిలుస్తోంది!. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టు సూపర్‌కింగ్స్ ఇప్పటికే ఫైనల్స్‌కు చేరుకోగా.. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, ఐదుసార్లు విజేత ముంబయి ఇండియన్స్ మరో బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. తొలిసారి గుజరాత్ టైటాన్స్ ఒత్తిడి ఎదుర్కొంటుండగా, సరైన సమయంలో సమిష్టిగా దంచికొడుతున్న ముంబయి ఇండియన్స్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్ 2 పోరు నేడు. టైటాన్స్, ఇండియన్స్ మ్యాచ్‌లో విజేత టైటిల్ కోసం ఫైనల్లో సూపర్‌కింగ్స్‌తో పోటీపడనుంది.



- టైటాన్స్, ఇండియన్స్ క్వాలిఫయర్ 2 నేడు
- అమీతుమీకి సిద్ధమైన హార్దిక్, రోహిత్

రాత్రి 7.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-అహ్మదాబాద్

గుజరాత్ టైటాన్స్ తొలిసారి ఓటమి భయం పట్టగా, ముంబయి ఇండియన్స్ సహజశైలిలో ప్లే ఆఫ్స్‌లో అదరగొడుతుంది. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ గత సీజన్లో, తాజా సీజన్లో ఎప్పుడూ తప్పక నెగ్గాల్సిన పరిస్థితిని ఎదుర్కొలేదు. లీగ్ దశలో మెరిసినా.. క్వాలిఫయర్ 1లో చతికిల పడింది. సూపర్‌కింగ్స్ చేతిలో ఓటమి టైటాన్స్‌ను ఆత్మరక్షణలోకి నెట్టింది!. లీగ్ దశ చివర్లో పుంజుకున్న ముంబయి ఇండియన్స్ కలిసికట్టుగా చెలరేగుతుంది. బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా రాణిస్తున్నారు. ఆరుసార్లు ఐపీఎల్ ఫైనల్స్ ఆడిన ముంబయి ఇండియన్స్.. ప్రియ ప్రత్యర్థి చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఎదుర్కొనేందుకు ఎదురు చూస్తుంది. గుజరాత్ టైటాన్స్ సైతం సొంత మైదానంలో చెన్నై సూపర్‌కింగ్స్‌తో టైటిల్ పోరుకు సిద్ధం కావాలని తపిస్తోంది. అటు టైటాన్స్, ఇటు ఇండియన్స్ తొలుత ముఖాముఖి పోరులో తేల్చుకోవాల్సి ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ నేడు క్వాలిఫయర్ 2లో చావోరేవో తేల్చుకోనున్నాయి.

జోరుమీదున్న ముంబయి :

ఐదుసార్లు చాంపియన్ ముంబయి ఇండియన్స్ ఈ సీజన్లో కీలక ఆటగాళ్ల సేవలు కోల్పోయింది. బుమ్రా గాయంతో దూరం కావటం, ఆర్చర్ సేవలు పూర్తిగా అందుబాటులో లేకపోవటంతో డెత్ ఓవర్లలో ప్రధాన సమస్య ఎదుర్కొంది. నయా సంచలనం ఆకాశ్ మధ్వాల్ ముంబయి డెత్ బౌలింగ్ కష్టాలకు చెక్ పెట్టాడు. ఎలిమినేటర్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. అటు బౌలర్లు, ఇటు బ్యాటర్లు ఫామ్‌లోకి రావటంతో ముంబయి ఇండియన్స్ నేడు ఫేవరేట్‌గా కనిపిస్తుంది. కామెరూన్ గ్రీన్, సూర్యకుమార్ యాదవ్‌లు ధనాధన్ ఊపు మీద ఉన్నారు. ఈ ఇద్దరిని అడ్డుకోవటం టైటాన్స్‌కు అంత సులువు కాదు. యువ బ్యాటర్లు తిలక్ వర్మ, నేహల్ వదేరా, టిమ్ డెవిడ్‌లు జోరందుకున్నారు. ఇక బౌలింగ్ విభాగంలో జేసన్ బెహన్‌డార్ఫ్, ఆకాశ్ మధ్వాల్, పియూశ్ చావ్లాలు వికెట్ల వేటలో కదం తొక్కుతున్నారు. లీగ్ దశ తొలి పది మ్యాచుల్లో పవర్‌ప్లేలో 9.2 ఎకానమీ, 54.9 సగటు నమోదు చేసిన ముంబయి బౌలర్లు.. చివరి ఐదు మ్యాచుల్లో 8.2 ఎకానమీ, 27.3 సగటుతో రాణించారు. ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ సైతం పరుగుల వరద పారిస్తే ముంబయి ఇండియన్స్‌కు ఎదురుండదు.

ఒత్తిడిలో టైటాన్స్

ఐపీఎల్‌లో ఆడుతున్నది రెండో సీజనే అయినా.. గుజరాత్ టైటాన్స్‌కు ఒత్తిడి తెలియదు!. రెండు సీజన్లలోనూ లీగ్ దశలో దుమ్మురేపిన టైటాన్స్ ప్రత్యర్థులను ఒత్తిడికి గురి చేసింది కానీ ఎన్నడూ ఆత్మరక్షణలో పడలేదు. క్వాలిఫయర్ 1 ఓటమితో గుజరాత్ టైటాన్స్‌కు ఒత్తిడిని పరిచయం చేసింది సూపర్‌కింగ్స్. దీంతో తుది జట్టు కూర్పుపైనా టైటాన్స్ ఇప్పుడు తికమక పడుతుంది. ఛేదనలో తిరుగులేని టైటాన్స్ చెన్నైలో లక్ష్యాన్ని చేరుకోలేక చతికిల పడింది. శుభ్‌మన్ గిల్ వరుస శతకాల ఫామ్ సైతం టైటాన్స్‌ను కాపాడలేదు. డెవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియ వైఫల్యం టైటాన్స్‌ను కలవరానికి గురి చేస్తోంది. కెప్టెన్ హార్దిక్ పాండ్య నం.3 స్థానంలో పరుగులు సాధిస్తున్నాడు, కానీ నం.4 స్థానంలో ఇబ్బంది పడుతున్నాడు. వృద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్‌లు సైతం రాణించాల్సిన అవసరం ఏర్పడింది. విజయ్ శంకర్ ఫామ్‌లో ఉండటం టైటాన్స్‌ను సానుకూలత. రషీద్ ఖాన్, మహ్మద్ షమిలతో కూడిన బౌలింగ్ దళం టైటాన్స్‌కు గొప్ప బలం. మోహిత్ శర్మ, నూర్ అహ్మద్, జోశ్ లిటిల్‌లు ఆ ఇద్దరికి చక్కగా సహకారం అందిస్తున్నారు. సొంతగడ్డపై ఆడుతున్న సానుకూలతతో గుజరాత్ టైటాన్స్ నేడు ముంబయి ఇండియన్స్‌పై విజయం సాధించాలని భావిస్తోంది. శుభ్‌మన్ గిల్, డెవిడ్ మిల్లర్, రషీద్ ఖాన్, మహ్మద్ షమి టైటాన్స్‌కు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం

అహ్మదాబాద్‌లో ఎండలు మండుతున్నాయి. గురువారం ఉష్ణోగ్రత 43 డిగ్రీలు తాకింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడకుండా పూర్తిగా కవర్లు కప్పి ఉంచారు. లీగ్ దశలో ఎక్కువగా వాడని పిచ్‌ను నేడు క్వాలిఫయర్‌కు వినియోగిస్తున్నారు. క్యూరేటర్ పిచ్‌పై బాగా నీళ్లు చల్లారు. దీంతో ఆరంభంలో పేసర్లకు సైతం అనుకూలత ఉండనుంది. మంచు ప్రభావం ఈ వేదికపై పెద్దగా ఉండబోదు. పరుగుల పండుగ కోసం తయారు చేసిన పిచ్‌పై సైతం మంచి బౌన్స్, పేస్ లభిస్తాయని క్యూరేటర్ తెలిపారు. టాస్ నెగ్గిన తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది.

తుది జట్లు (12 అంచనా) :

గుజరాత్ టైటాన్స్ : శుభ్‌మన్ గిల్, వృద్ధిమాన్ సాహా (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (కెప్టెన్), విజయ్ శంకర్, డెవిడ్ మిల్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియ, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, జోశ్ లిటిల్, మోహిత్ శర్మ, మహ్మద్ షమి.

ముంబయి ఇండియన్స్ : ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రోహిత్ శర్మ (కెప్టెన్), కామెరూన్ గ్రీన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, టిమ్ డెవిడ్, నేహల్ వదేరా, క్రిస్ జోర్డాన్, పియూశ్ చావ్లా, జేసన్ బెహన్‌డార్ఫ్, ఆకాశ్ మధ్వాల్, కుమార్ కార్తికేయ.

రాష్ట్ర స్థాయి పోటీలకు పది వేల అథ్లెట్లు!

- జిల్లా స్థాయిలో పోటీలు విజయవంతం
- సిఎం కప్‌పై శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్ : సిఎం కప్ 2023 రెండో అంచె పోటీలు విజయవంతమయ్యాయి. 33 జిల్లాల్లో పండుగ వాతావరణంలో మూడు రోజుల పాటు సాగిన క్రీడా పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటారు. సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు సుమారు 10000 మంది అథ్లెట్లు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గురువారం వెల్లడించారు. సిఎం కప్ టోర్నీలో మండల, జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా ముగిశాయి. మండల స్థాయిలో 2 లక్షల మంది, జిల్లా స్థాయిలో 90000 మంది అథ్లెట్లు పోటీపడ్డారు. అందరి సహకారంతో సిఎం కప్ పోటీలు పండుగ వాతావరణంలో జరిగాయి. పోటీలను విజయవంతం చేసిన నిర్వహణ కమిటీకి కృతజ్ఞతలు. ఈ నెల 29న రాష్ట్ర స్థాయి పోటీలు ఆరంభం కానున్నాయి. హైదరాబాద్‌లో పలు స్టేడియాల్లో 18 క్రీడాంశాల్లో పోటీలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీలను సక్సెస్ చేసేందుకు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని' ఆంజనేయ గౌడ్ తెలిపారు.

క్వార్టర్స్‌లో సింధు

- శ్రీకాంత్, ప్రణయ్ సైతం
- లక్ష్యసేన్ పరాజయం

మలేషియా మాస్టర్స్

కౌలాలంపూర్ : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మలేషియా మాస్టర్స్ టోర్నీ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల సింగిల్స్‌లో సింధు మెరువగా.. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్, కిదాంబి శ్రీకాంత్ సైతం క్వార్టర్స్‌లో కాలుమోపారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్ పోరులో జపాన్ షట్లర్ అయా ఒహోరిపై వరుస గేముల్లో సింధు గెలుపొందింది. 21-16, 21-11తో ఎదురులేని విజయం నమోదు చేసింది. హెచ్.ఎస్ ప్రణయ్ మూడు గేముల మ్యాచ్‌లో పైచేయి సాధించింది. చైనా షట్లర్ లి షి ఫెంగ్‌పై 13-21, 21-16, 21-11తో మెరుపు విజయం నమోదు చేశాడు. తొలి గేమ్ కోల్పోయిన ప్రణయ్.. చివరి రెండు గేముల్లో రెచ్చిపోయాడు. థాయ్‌లాండ్ షట్లర్ కున్లావిట్‌పై కిదాంబి శ్రీకాంత్ మెరిశాడు. ఎనిమిదో సీడ్ ఆటగాడిపై 21-19, 21-19తో వరుస గేముల్లోనే విజయం సాధించాడు. ఇక యువ షట్లర్ లక్ష్యసేన్ నిరాశపరిచాడు. హాంగ్‌కాంగ్ షట్లర్ కా లాంగ్ ఆంగాస్ చేతిలో 15-21, 19-21తో వరుస గేముల్లో ఓటమి పాలయ్యాడు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

జర్మనీలో ఆర్థిక సంక్షోభం

జీడీపీ 0.3 శాతానికి పతనం



బెర్లిన్ : ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ జర్మనీ మాంద్యంలోకి జారుకుంది. ద్రవ్యోల్బణం కట్టడిలో విఫలం కావడంతో సంక్షోభ పరిస్థితులు చోటు చేసుకున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో ఆ దేశ జీడీపీ ఏకంగా 0.3 శాతానికి పతనమయ్యింది. 2022 నాలుగో త్రైమాసికంలోనూ 0.5శాతం క్షీణించింది. ముఖ్యంగా ఉక్రెయిన్, రష్యా యుద్ధ పరిణామాల తర్వాత జర్మనీలో గ్యాస్ సరఫరాలు మందగించాయి. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా ప్రభావం చూపింది. గడిచిన రెండు త్రైమాసికాల్లోనూ జర్మనీ ప్రజల కొనుగోలు శక్తి 1.2 శాతం తగ్గిపోయింది. ప్రభుత్వం చేసే వ్యయంలోనూ 4.9 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఆర్థిక వ్యవస్థ బలహీనంగా చోటు చేసుకోవడంతో స్టాక్ మార్కెట్లు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాది జర్మనీలో ద్రవ్యోల్బణం 7.2 శాతంగా చోటు చేసుకుంది. ఇది యురోపియన్ దేశాల సగటు కన్నా ఎక్కువ కావడంతో ఆందోళనలు పెరిగాయి. హెచ్చు ద్రవ్యోల్బణంతో ఆహారం, దుస్తులు, ఫర్నీచర్లు కొనడం కోసం ప్రజలు ఎక్కువ వ్యయం చేయాల్సి వస్తోంది. అధిక ఇంధన ధరల వల్ల పరిశ్రమల ఉత్పత్తులకు ఆర్డర్లు తగ్గడంతో ఆర్థిక వ్యవస్థ మరింత మందగిస్తోంది. 2023 ఏడాది ఆరంభం నుంచి ధరలు అధికంగా ఉండడం వల్ల జర్మనీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడిందని డీస్టాటిస్ ఏజెన్సీ విశ్లేషించింది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, పారిశ్రామిక ప్రగతి మందగించడం, కఠినమైన ద్రవ్యపరపతి విధానంతో పాటు అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఒడుదొడుకులు వంటివి బలహీన ఆర్థిక వ్యవస్థకు కారణమని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెండు వారాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ ట్రయల్ రన్


మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ : వచ్చే రెండు వారాల్లోనే బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ సేవలను ట్రయల్ రన్‌గా ప్రారంభించనున్నామని టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వచ్చే ఒక్కటి, రెండేండ్లలో 10 కోట్ల మంది 4జీ వినియోగదారులను చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం దేశంలో 110 కోట్ల మంది వినియోగదారులుండగా.. అందులో 76.9 కోట్ల 4జీ ఖాతాదారులు ఉన్నారని తెలిపారు. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ సంస్థలకు మొత్తంగా 10.5 కోట్ల టెలికం సబ్‌స్రయిబర్లు ఉన్నారు. మొత్తం మార్కెట్‌లో 9.1 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఈ ఏడాది ముగింపు నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలను ప్రారంభించే యోచనలో ఉన్నామని మంత్రి వైష్ణవ్ తెలిపారు.

రూ.25 లక్షల వరకు పన్ను మినహాయింపు

పదవీ విరమణ చేసే వారికి అవకాశం



న్యూఢిల్లీ : ఉద్యోగస్తుల పదవీ విరమణ సమయంలో వచ్చే మొత్తంపై కేంద్రం పన్ను మినహాయింపు పరిమితిని పెంచింది. పదవీ విరమణ సమయంలో ఉద్యోగులు పొందే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ప్రయోజనాల కోసం పన్ను మినహాయింపు పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా గురువారం వెల్లడించారు. ఇంతక్రితం ఈ పరిమితి రూ.3 లక్షల వరకు మాత్రమే ఉంది. పన్ను మినహాయింపు పెంపు పరిమితి నిర్ణయం 2023 ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చిందని రెవెన్యూ శాఖ తెలిపింది. రిటైర్‌మెంట్ సమయంలో వేతన జీవులు పొందే మొత్తంలో రూ.25 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇస్తామని 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చేశారు. తాజా నిర్ణయంతో 33 ఏళ్ల పాటు పని చేసే ఉద్యోగులకు ప్రతీ ఏడాది సగటున రూ.20వేలు చొప్పున పన్ను ఆదా కానుందని మల్హోత్రా పేర్కొన్నారు.

వండర్‌లా హాలిడేస్‌కు రూ.35 కోట్ల లాభాలు

బెంగళూరు : వినోద పార్కుల నిర్వహణ సంస్థ వండర్‌లా హాలిడేస్ 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.35.05 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.38.9 కోట్ల లాభాలు ఆర్జించింది. దీంతో పోల్చితే గడిచిన త్రైమాసికంలో 10 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. క్రితం మార్చి త్రైమాసికంలో రూ.112.63 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఇది రూ.117.75 కోట్లుగా ఉంది. ఈ సంస్థ హైదరాబాద్, కొచ్చి, బెంగళూరులో వండర్‌లా పార్కులను కలిగి ఉంది.

రాణించిన అబాన్స్ హోల్డింగ్స్

ముంబయి : ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అబాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ గతేడాది మెరుగైన ప్రగతిని కనబర్చినట్టు తెలిపింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 14 శాతం వృద్ధితో రూ.70.3 కోట్ల నికర లాభాలు సాధించినట్టు వెల్లడించింది. ఇంతక్రితం ఏడాదిలో రూ.61.8 కోట్ల లాభాలు నమోదు చేసినట్టు పేర్కొంది. ఇదే సమయంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.638.62 కోట్లతో పోలిస్తే 2023 ఆర్థిక సంవత్సరంలో 80.2శాతం వృద్ధితో రూ.1,150.97 కోట్లుగా చోటు చేసుకుంది.

హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్ ఏయూఎంలో భారీ వృద్ధి

ముంబయి : హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో 2023 మే 15 నాటికి రూ.50,000 కోట్ల అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) నిధుల మార్క్‌ను చేరినట్టు ప్రకటించింది. 2020లో రూ.10వేల కోట్ల ఆస్తులు ఉండగా.. 33 నెలల్లోనే 400 శాతం వృద్ధిని సాధించినట్టు పేర్కొంది. "ఇది మాకు చాలా గర్వకారణమైన సమయం. రూ.50,000 కోట్లు ఎయుఎం మైలురాయిని దాటినందుకు సంతోషిస్తున్నాము. ఈ ఏడాది పదేళ్ల వ్యాపారాన్ని పూర్తి చేసుకునే సమయంలో ఈ విజయం మరింత ముఖ్యమైంది." అని హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్ సంస్థ సీఈఓ శ్రీరామ్ అయ్యర్ తెలిపారు.

ఆధునిక బానిసత్వంలో అభాగ్యులు

'వాక్ ఫ్రీ' నివేదిక వెల్లడి

లండన్ : ఇటీవలి సంవత్సరాలలో ఆధునిక బానిసత్వంలో మగ్గుతున్న ప్రజల సంఖ్య పెరుగుతోందని ఓ అధ్యయన నివేదిక తెలిపింది. మానవ హక్కుల సంస్థ 'వాక్ ఫ్రీ' బుధవారం నాడు లండన్‌లో 'ప్రపంచ బానిసత్వ సూచిక'ను విడుదల చేసింది. దీని ప్రకారం 2021లో ప్రపంచంలోని ఐదు కోట్ల మంది అభాగ్యులు ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బందీలయ్యారు. ఐదేండ్ల కిందట నాటి అంచనాలతో పోలిస్తే ఈ సంఖ్య కోటికి పైగా పెరిగింది. సాయుధ ఘర్షణలు, పర్యావరణ అసమతుల్యత, కోవిడ్ ప్రభావాలతో పాటు పలు అంశాలు ఈ పెరుగుదలకు కారణాలయ్యాయి.

బలవంతంగా పనిలో దింపడం, అప్పులు తీర్చడానికి విధిలేని పరిస్థితుల్లో పనికి పోవడం, నిర్బంధ వివాహాలు, మానవ అక్రమ రవాణా...ఇవన్నీ ఆధునిక బానిసత్వానికి ఉదాహరణలేనని నివేదిక తెలిపింది. ఈ తరహా బానిసత్వం మనకు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనూ కన్పిస్తుంది. ప్రతి రోజూ ప్రజలను ఏదో ఒక రూపంలో బానిసలుగా మారుస్తున్నారు. ఈ బతుకు నుంచి వారు బయటపడలేకపోతున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను మనం కొనుగోలు చేస్తున్నాం. లేదా వారి సేవలు పొందుతున్నాం. అయితే దాని వెనుక ఉన్న మానవ శ్రమను మనం గుర్తించలేకపోతున్నాం. ఈ నివేదిక ప్రకారం బలవంతంగా పనిలో చేరుతున్న వారి సంఖ్య 2.76 కోట్లు కాగా బలవంతపు వివాహాలతో బానిస బతుకులు బతుకుతున్న వారు 2.2 కోట్ల మంది. ప్రపంచంలోని ప్రతి 150 మందిలోనూ ఒకరు బానిసత్వంలో మగ్గిపోతున్నారు. ఆధునిక బానిసత్వ బాధితుల సంఖ్య ఎరిట్రియా, మారిటేనియా దేశాలలో ఎక్కువగా ఉంది. మొదటి పది స్థానాలలో సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ, కువైట్ కూడా ఉన్నాయి. ఈ దేశాల మధ్య కొన్ని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరమైన సామీప్యతలు ఉన్నాయి. అక్కడ పౌర స్వేచ్ఛ, మానవ హక్కులకు రక్షణ తక్కువగా ఉంటుంది. ఆధునిక బానిసత్వ ప్రభావం ఎక్కువగా ఉన్న దేశాలలో ఘర్షణలు, రాజకీయ అస్థిరత, నియంతృత్వ పోకడలు కన్పిస్తాయి. శరణార్థులు, వలస కార్మికుల సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. వీరికి ఆయా దేశాల పౌరులకు ఉండే న్యాయపరమైన రక్షణ ఉండదు. కాబట్టి వీరు దోపిడీకి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అనేక దేశాలలో ప్రభుత్వాలే తమ పౌరులను వివిధ రంగాలలో బలవంతంగా పనిలో దింపుతుంటాయి. జీ-20 దేశాలలో కూడా అనేకమంది ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. ఈ నివేదిక ప్రకారం భారత్‌లో 1.1 కోట్ల మంది కట్టు బానిసలుగా మారి బతుకు బండిని లాగిస్తున్నారు.

36 మంది పిల్లలను రక్షించిన ఏహెచ్‌టీ పోలీసులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

అక్రమంగా పిల్లలను తరలిస్తున్న ఒక ముఠాను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ (ఏహెచ్‌టీ), రాష్ట్ర మహిళా భద్రతా విభాగం, రైల్వే పోలీసులు రక్షించారు. హ్యూమన్ ట్రాఫికర్స్ ఈస్ట్ కోస్ట్ ట్రైన్‌లో పిల్లలను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వింగ్ పోలీసులతో పాటు రైల్వే పోలీసులతో కూడిన ప్రత్యేక టీంలు కాపు కాశాయి. విజయవాడ నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు గురువారం ఉదయం రైలు రాగానే ఒక బోగీలో ఉన్న 36 మంది పిల్లలను ఈ ప్రత్యేక టీం పోలీసులు కాపాడారు. అబ్దుల్ హసన్‌తో పాటు 8 సభ్యులతో కూడిన హ్యూమన్ ట్రాఫికర్స్ ముఠా ఈ పిల్లలను పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తీసుకొచ్చినట్టు పోలీసుల విచారణలో తేలింది. వీరిని ప్రయివేటు కార్ఖానాలు, ఇటుక బట్టీలతో పాటు హోటళ్లలో పని చేయించటానికి ట్రాఫికర్లు తీసుకొచ్చినట్టు విచారణలో బయటపడింది. వీరిని రక్షించిన ప్రత్యేక బృందాలు వీరి సంరక్షణ కోసం సంతోశ్‌నగర్‌లోని బాలల రక్షక కేంద్రానికి తరలించారు.

అరెస్టు చేసిన 8 మంది ట్రాఫికర్స్‌ను కోర్టులో హాజరుపర్చి జైలుకు తరలించినట్టు రాష్ట్ర యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం అదనపు డీజీ షికా గోయెల్ తెలిపారు. పిల్లలను అక్రమంగా తరలించి చట్ట విరుద్ధంగా పనులు చేయిస్తున్నవారి సమాచారాన్ని తమకు అందజేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలపై రైతుల ఆగ్రహం

- క్వింటాకు 8 కిలోల తరుగును వ్యతిరేకిస్తూ రాస్తారోకో
- రైతులకు నచ్చజెప్పి విరమింపచేసిన ఎమ్మెల్యే పెద్ది
- ఎక్కువ తరుగు తీయొద్దని హెచ్చరిక



నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నెక్కొండ రోడ్డులోని ముగ్దుంపురం గ్రామంలోని ధాన్యం కొనుగోళ్లలో క్వింటాకు 8 కిలోల తరుగు కింద కోతలు విధిస్తుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాస్తారోకో చేపట్టారు. రైస్ మిల్లర్లు కొర్రీలు పెట్టి దిగుమతి చేయడం లేదని కొనుగోలు కేంద్రం ఏజెన్సీల బాధ్యులు చెప్పారు. దాంతో రైతులు ప్రధాన రహదారిపై గంట పాటు రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. రైతుల నిరసన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.. సంఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచే సెల్‌ఫోన్‌లో అధికారులు, రైస్‌మిల్లర్లతో మాట్లాడారు. క్వింటాకు 8 కిలోలు కోత విధించమేమిటని ప్రశ్నించారు. నిబంధనల మేరకు మాత్రమే తరగు తీయాలని ఆదేశించారు. రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. అక్కడే ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ల వెనువెంటనే చేపట్టి రైతులకు టోకెన్లు, గన్నీ బ్యాగులు వెంటనే ఇవ్వాలని కొనుగోలు కేంద్ర బాధ్యులను ఆదేశించారు. వాహనాల కొరత ఉన్నందున రైతులు వాహనాలను ఏర్పాటు చేసుకొని రైస్‌మిల్లులకు తరలించినట్లయితే నేరుగా రవాణ ఛార్జీలు చెల్లించడానికి అవకాశం ఉందన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం చేసినా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.

గ్రూపు1 ప్రిలిమ్స్ వాయిదా వేయం : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) జూన్ 11న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదాకు హైకోర్టు నో చెప్పింది. ప్రిలిమ్స్‌వాయిదాకు ఏవిధమైన మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబోమని ప్రకటించింది. ప్రిలిమ్స్ వాయిదా వేయాలంటూ రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌కు చెందిన బి.వెంకటేశ్ సహా పలు జిల్లాలకు చెందిన మరో 35 మంది దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ పి. కార్తీక్ విచారణ జరిపారు. పరీక్షల మధ్య 2 నెలల గడువు ఉండాలన్న పిటిషనర్ల వాదనను టీఎస్‌పీఎస్‌సీ తరఫున ఏజీ బీఎస్ ప్రసాద్ వ్యతిరేకించారు. సుమారు 3 నెలల గడువు ఉందనీ, పరీక్షల తేదీకి, ప్రిలిమ్స్‌కు మధ్య గడువు ఉందని చెప్పారు. దీంతో మధ్యంతర స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సిట్, టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, విచారణను జూన్ 20కి వాయిదా వేసింది.

ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠపై స్టే

ఖమ్మం పట్టణం లకారం చెరువులో కృష్ణుడి రూపంలోని ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు హైకోర్టు నిరాకరిస్తూ స్టే విధించింది. గతంలోని స్టే ఉత్తర్వులను పొడిగించిందది. విగ్రహంలో పిల్లనగ్రోవి, ఫించం వంటివి తొలగించామనీ, ఏర్పాటుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేసింది. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ జూన్ 6కు వాయిదా వేసింది.

ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకుని లకారం చెరువులో 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సహకారంతో విగ్రహ ఏర్పాటుకు ఏర్పాట్లు జరిగాయి. కృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ ఏర్పాటు చేయడాన్ని భారత యాదవ సమితి, ఆదిభట్ల శ్రీకళా పీఠం, బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ పిటిషన్లను గురువారం జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు.

హిందువుల మనోభావాల్ని దెబ్బతియడమే కాకుండా చెరువులో విగ్రహ ఏర్పాటు మున్సిపల్, వాల్టా చట్టాలకు కూడా విరుద్ధమని పిటిషనర్ల వాదన. రాజకీయ నేత విగ్రహాన్ని దేవుడి రూపంలో పెట్టడం తప్పన్నారు. పిల్లనగ్రోవి, నెమిలి పింఛం తొలగింపు జరిగిందని, విగ్రహఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని అదనపు ఏజీ రామచందర్‌రావు వాదించారు. వాదనల తర్వాత హైకోర్టు, విగ్రహ ఏర్పాటుకు అనుమతి నిరాకరిస్తూ ఆదేశాలిచ్చారు.

శాంతికి విఘాతం కలిగిస్తే ఆర్ఎస్ఎస్‌నైనా నిషేధిస్తాం

కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే

బెంగళూరు : కర్నాటక శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే ఏ సంస్థనైనా నిషేధిస్తామని ఆ రాష్ట్ర మంత్రి ప్రియాంక్ ఖర్గే అన్నారు. పాపులర్ ఫ్రంట్, భజరంగ్ దళ్‌పై నిషేధం విధిస్తున్నట్టు మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా కర్నాటకలో ఆర్ఎస్ఎస్‌ను నిషేధిస్తారా? అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, మత విద్వేషాలను వ్యాప్తి చేసే, కర్నాటకకు చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నించే మతపరమైన లేదా రాజకీయ సంస్థలతో వ్యవహరించడానికి లేదా నిషేధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడదు. 'ఆర్ఎస్ఎస్ లేదా మరేదైనా సంస్థ కావచ్చు, అవి శాంతిభద్రతలకు ముప్పు కలిగిస్తే, వాటిని నిషేధించడానికి మేం వెనుకాడం' అని మంత్రి ఒక జాతీయ వార్తా సంస్థతో అన్నారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్‌లో కూడా పంచుకున్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్, పాపులర్ ఫ్రంట్‌లను నిషేధిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిన విషయం తెలిసిందే.

అవినాష్ బెయిల్‌పై నేడు విచారణ

హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను తెలంగాణ హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. వాదనలకు ఎంత సమయం పడుతుందని వెకేషన్ బెంచ్ న్యాయమూర్తి అడగ్గా.. గంట సమయం పడుతుందని న్యాయవాదులు తెలపడంతో శుక్రవారం ఉదయం 10.30కు వాదనలు వింటామని న్యాయమూర్తి తెలిపారు. అవినాష్‌రెడ్డి ఏప్రిల్‌లో దాఖలుచేసిన పిటిషన్‌పై విచారించిన సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తూ.. రోజూ విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. రాతపూర్వకంగా ప్రశ్నావళి ఇవ్వాలని సీబీఐని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సునీతారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేస్తూ తాజాగా విచారణ చేపట్టాలంటూ ఏప్రిల్ 24న ఉత్తర్వులిచ్చింది. ఏప్రిల్ 27, 28 తేదీల్లో విచారణ చేపట్టినా వాదనలు పూర్తికాకపోవడంతో జూన్ ఐదునాటికి వాయిదా వేశారు. అయితే ఇందులో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి, జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ జారీచేయడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో విచారణకు హాజరుకావాలంటూ సిబిఐ నోటీసులు జారీ చేయడంతో అవినాష్‌రెడ్డి మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇందులో తాము జోక్యం చేసుకోలేమని, తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ ఈ నెల 25న విచారణ చేపట్టి అవసరమైన ఉత్తర్వులు జారీచేయాలని ఆదేశించింది.

కర్నూలులో వీడని ఉత్కంఠ

హైకోర్టు విచారణ నేపథ్యంలో కర్నూలులో ఉత్కంఠ నెలకొంది. తీర్పు వెలువడిన వెంటనే అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తారనే ప్రచారం కొనసాగడంతో విశ్వభారతి ఆస్పత్రి వద్ద వైసిపి శ్రేణులు నానా హంగామా సృష్టించారు. ఆస్పత్రి, పరిసర ప్రాంతాలకు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పోలీసులు వారికి పహారా కాశారు. మరో వైపు అవినాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు గురువారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. లక్ష్మమ్మ ఆరోగ్యం మెరుగుపడిందని, వాంతులు కూడా తగ్గాయని అందులో పేర్కొన్నారు.

జమ్మూకాశ్మీర్‌లో జీ20 సమావేశాన్ని నిర్వహించడం తప్పు

- అమెరికన్ విద్యావేత్త నోమ్ చోమ్స్కీ

న్యూఢిల్లీ : కాశ్మీర్‌లో జీ20 సమావేశం నిర్వహణపై అమెరికన్ విద్యావేత్త నోమ్ చోమ్స్కీ స్పందించారు. 'ఆక్రమిత' కాశ్మీర్‌లో ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం తప్పు అని ఆయన అన్నారు. జీ20 ప్రతినిధులు తమ మూడ్రోజుల శ్రీనగర్ పర్యటనను బుధవారం నగరంలోని కొన్ని సుందరమైన ప్రదేశాలను సందర్శించి ముగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇక్కడ జీ20 సమావేశాన్ని నిర్వహించటంపై ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. జీ20లో మూడు సభ్య దేశాలైన చైనా, సౌదీ అరేబియా, టర్కీ, అతిథి దేశం ఈజిప్ట్ ఈ కార్యక్రమాన్ని బహిష్కరించిన అనంతరం జీ20 సమావేశం సోమవారం ప్రారంభమైంది. మోడీ సర్కారు 2019లో జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370 రద్దు అనంతరం కాశ్మీర్‌లో జరిగిన మొదటి అతిపెద్ద అంతర్జాతీయ కార్యక్రమం ఇదే కావటం గమనార్హం. కాశ్మీర్‌లో జీ20 సమావేశాన్ని నిర్వహించడం అనాలోచితమని చోమ్స్కీ వివరించారు. "1947లో జమ్మూకాశ్మీర్.. భారత్‌లో చేరిన చట్టపరమైన ఒప్పం దాన్ని భారతదేశం పూర్తిగా ఉల్లంఘించటంతో చాలా మంది బాధితులలో (విభజన వారసత్వం) కాశ్మీర్ ఒకటిగా ఉన్నది. దాని కష్టాలు తర్వాతి సంవత్స రాలలో, ప్రత్యేకించి 2019లో మరింత కఠినమైన రూపాలను తీసుకున్నాయి" అని ఆయన అన్నారు. బహుశా భూమిపై అత్యంత సైనికీకరించబడిన ఈ ప్రాంతం, జనాభా ఖైదు, హింస, అదృశ్యం, అత్యంత ప్రాథమిక హక్కులను కూడా కోల్పోయిం దని చోమ్స్కీ చెప్పారు. న్యూయార్క్‌కు చెందిన కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్ (సీపీజే) కాశ్మీర్‌లో భారత్ సాధారణ స్థితిని ప్రదర్శించడానికి ప్రయత్ని స్తున్నప్పటికీ పత్రికా స్వేచ్ఛపై దాడి జరుగుతున్నదని పేర్కొనటం గమనార్హం.

ఇమ్రాన్ ఖాన్‌కు షాక్

పిటిఐ ప్రధాన కార్యదర్శి రాజీనామా

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు మరో షాక్ తగిలింది. ఇమ్రాన్ ఖాన్ పార్టీ అయిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) ప్రధాన కార్యదర్శి అసాద్ ఉమర్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇమ్రాన్‌ఖాన్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా అసాద్ ఉమర్‌కు పేరు ఉంది. ఇమ్రాన్ ఖాన్ మంత్రి వర్గంలో సమాచార మంత్రిగానూ పని చేశారు. అదైలా జైలు నుంచి విడుదలైన అనంతరం అసాద్ ఉమర్ ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ ఈ నెల 9న మిలటరీ ప్రధానకార్యాలయంపై దాడి జరగడం అత్యంత భయంకరమైన ఘటనగా విమర్శించారు. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుకు నిరసనగా మిలటరీ ప్రధానకార్యాలయంపై పిటిఐ కార్యకర్తలు, ఇమ్రాన్ ఖాన్ అభిమానులు దాడికి దిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి కేసులో ఉమర్‌తో సహా ఫవాద్ చౌదరీ, షైరీన్ మజరీస్ వంటి అనేక మంది పిటిఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

పాక్‌లో 'అప్రకటిత మార్షల్ లా' : సుప్రీంలో ఇమ్రాన్ ఖాన్ పిటీషన్

ప్రస్తుతం పాకిస్థాన్‌లో 'అప్రకటిత మార్షల్ లా' అమల్లో ఉందని ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఈ మేరకు పాకిస్థాన్ సుప్రీంకోర్టులో ఇమ్రాన్‌ఖాన్ పిటీషన్ వేశారు. అనేక రాష్ట్రాల్లో ప్రజా పరిపాలనకు సహాయం చేయడానికి సైన్యాన్ని మోహరించడాన్ని ఈ పిటీషన్‌లో సవాల్ చేశారు. పంజాబ్, ఖైబర్ పక్తుంఖ్వా, బులూచిస్తాన్, ఇస్లామాబాద్‌తో సహా పలు రాష్ట్రాల్లో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఆర్టికల్ 245ను అమలు చేయడాన్ని ఇమ్రాన్‌ఖాన్ ప్రశ్నించారు. పాకిస్థాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం దేశాన్ని రక్షించడానికి ప్రజా పరిపాలనకు సహాయం చేయడానికి సైన్యాన్ని పిలవవచ్చు. అయితే ఆర్టికల్ 245 అమలు చేసే విధంగా దేశంలో పరిస్థితులు లేవని ఇమ్రాన్‌ఖాన్ తన పిటీషన్‌లో తెలిపారు. ఈ పిటీషన్‌లో ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పిఎంఎల్-ఎన్ నాయకులు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, షరీఫ్ కుమార్తె నవాజ్, మాజీ అధ్యక్షులు ఆసిఫ్ అలీ జర్దారీ, విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ ఇతరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు.

అందరూ హాజరయ్యారు

ఆస్ట్రేలియా పర్యటనపై మోడీ

న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాలో భారత సమాజం నిర్వహించిన వేడుకలో అక్కడి అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ పాల్గొన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఆరు రోజుల పాటు జరిగిన మూడు దేశాల పర్యటన ముగించుకుని గురువారం న్యూఢిల్లీలోని పాలం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బిజెపి కార్యకర్తలు, మద్దతుదారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ సిడ్నీలో భారత సమాజం నిర్వహించిన కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని అంటోనీ అల్బానెస్‌తో పాటు అధికార పార్టీ సభ్యులు, మాజీ ప్రధాని, ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా పాల్గొన్నారని తెలిపారు. భారత ప్రతినిధిగా అందరూ తనని గౌరవించారని చెప్పారు. అది మోడీ గొప్పతనం కాదని, భారతదేశం యొక్క బలమని అన్నారు. ఈ నెల 28న రాష్ట్రపతిని ఆహ్వానించకుండా పార్లమెంట్ నూతన భవనాలను మోడీ ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి హాజరుకాబోమని 19 ప్రతిపక్ష పార్టీలు ప్రకటించిన నేపథ్యంలో మోడీ ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం విశేషం. ఆరు రోజుల పర్యటనలో తొలుత జి-7 సదస్సు కోసం జపాన్ వెళ్లిన మోడీ తరువాత పపువా న్యూగినియా, ఆస్ట్రేలియాల్లోనూ పర్యటించారు.

రోహిణి కార్తె..రోళ్లు పగిలేలా ఎండ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రోహిణి కార్తెలో ఎండలు రోళ్ల పగిలేలా కొడుతున్నాయి. ఉదయం పది గంటలకే ఎండ భగభగ మండిపోతున్నది. దీనికి ఉబ్బరం తోడైంది. దీంతో ఇండ్లల్లో బండల వేడిమికి ఉండలేని పరిస్థితి ఉంటున్నది. ఉపశమనం కోసం ఉన్నోల్లు కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. లేనోళ్లు తమ ఇండ్ల ముందట ఉన్న వేప, ఇతర చెట్ల కింద సేదతీరుతున్నారు. లీటర్ల కొద్ది నీళ్లు తాగినా దాహం తీరడం లేదు. పెద్దపల్లి జిల్లా ముత్తారంలో అత్యధికంగా 43.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. వచ్చే మూడు రోజులు పాటు ఎండల తీవ్రత నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీచేసింది. ఆ జాబితాలో ఆదిలాబాద్, నిర్మల్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలున్నాయి. అదే సమయంలో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన వర్షం అక్కడక్కడా పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో గురువారం రాత్రి పది గంటల వరకు 17 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో అత్యధికంగా 2.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

రాష్ట్రానికి నిధుల మంజూరులో కేంద్రం వివక్ష : కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి నిధుల మంజూరులో వివక్ష చూపిస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్ కర్నాటకలో చూసిన చేదు ఫలితాలనే తెలంగాణలోనూ చూస్తుందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని హామీ ప్రకారం ఏపీకి రూ.10,461 కోట్లు మంజూరు చేసి తెలంగాణపై వివక్ష ప్రదర్శించిందని విమర్శించారు. విభజన చట్టంలోని 94 సెక్షన్ ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. మూడేండ్లుగా రూ.1,350 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, నయాపైసా ఇవ్వలేదని విమర్శించారు. వివక్షను ఎదుర్కొని సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని తెచ్చిన సీఎం కేసీఆర్ ఆవిష్కరించిన పథకాలకు అంతర్జాతీయ ఖ్యాతి రావడాన్ని బీజేపీ అగ్ర నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వివక్షను విడనాడి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ రాజ్యాధికార లక్ష్యంతో ఉద్యమాలు : దాసు సురేష్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ రాజ్యాధికార లక్ష్యంతో బీసీ రాజ్యాధికార సమితి పనిచేస్తున్నదని ఆ సంస్థ అధ్యక్షులు దాసు సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రాజ్యాధికార సమితి క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై యువత విరివిగా చేరుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వరంగల్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు యుగేందర్ యాదవ్ నేతృత్వంలో బత్తుల శంకర్, కందాల సాయినాథ్ గౌడ్, కోడారి రాజయ్య యాదవ్‌లను ఆహ్వానించి వారికి బాధ్యతలను అప్పగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

తమ బిడ్డను ప్రేమిస్తున్నాడని యువకుడి హత్య

నవతెలంగాణ-నల్లగొండ

యువతిని ప్రేమించిన యువకుడు.. ఆమె పిలుపుమేరకు ఇంటికెళ్లితే కొట్టి చంపారు కుటుంబీకులు. ఈ ఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో జరిగింది. కొండమల్లేపల్లి సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూరు మండలం దుగినేపల్లికి చెందిన బొడ్డు సంతోష్(18)కు నల్లగొండలో తనతో పాటు ఇంటర్ చదువుకున్న కొప్పోలుకు చెందిన యువతితో గతంలో ప్రేమ వ్యవహారం సాగింది. ఈ వివాదంలో ఇరువురి తల్లిదండ్రులు గతంలో పంచాయితీ నిర్వహించి ఒకరి జోలికి మరొకరు రావొద్దంటూ తీర్మానించుకున్నారు. అనంతరం యువకుడు తల్లిదండ్రులతోపాటు సూరత్‌కు గీతవృత్తి నిమిత్తం వెళ్లాడు. గురువారం చండూరు మండలంలో తన బంధువుల ఇంటికి పండుగకు వచ్చిన సంతోష్ యువతితో ఫోన్లో మాట్లాడాడు. ఆమె పిలుపు మేరకు కొప్పోలులోని యువతి ఇంటికి వెళ్లాడు. ఇది గమనించిన యువతి నాయనమ్మ ఇంటికి గడియ వేసి కుటుంబసభ్యులకు చెప్పింది. తల్లి ఆవుల రాములమ్మ కొడుకు మల్లయ్య కలిసి సంతోష్‌ను కర్రలతో కొట్టారు. దెబ్బలకు తాళలేక అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు దర్యాప్తు చేసుకున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా బందోబస్తు చేపట్టారు.